LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,254 | పేజీలు -12 | బుధవారం -15 - జూలై - 2026 | వెల రూ.2/-


## ప్రశాంత్ కిశోర్ సంపద ఎంత తెలుసా? భార్య ఆయనకంటే ధనవంతురాలు!

### ప్రశాంత్ కిశోర్ ఆస్తుల విలువ రూ.96 కోట్లు




ఢిల్లీ,: బీహార్‌లోని బంకిపూర్ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.96 కోట్లకు పైగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో రూ.22.19 కోట్ల విలువైన చరాస్తులు, రూ.73.87 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయని తెలిపారు.

## ‘ మోదీ జీ.. నా తనయుడి కేసును కాగితంగానే మిగిలిపోనివ్వకండి’




పూణే: మహారాష్ట్రలోని పూణేలో రియల్టర్ కేతన్ అగర్వాల్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తాజాగా బాధితుడి తల్లి రాఖీ అగర్వాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఓ భావోద్వేగ లేఖ రాశారు. తన కుమారుడి హత్యకు కారణమైన వారికి కఠిన శిక్ష పడేలా చూసి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె ప్రధానిని వేడుకున్నారు.

## సింగరేణికి పట్టిన శని ఆ రెండు పార్టీలే.. దోచుకుతిన్నారు




కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సింగరేణిని దోచుకుతిన్నాయన్న కిషన్ రెడ్డి

సింగరేణిని అప్పుల ఊబిలోకి నెట్టేశారని ఆరోపణ

సింగరేణిని కాపాడుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి




## కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు కనపడట్లేదా?: బండి సంజయ్

- ★ ఒవైసీ కాలేజీ చెరువులో లేదని నమ్మించే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందన్న బండి సంజయ్
- ★ ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధిని మారుస్తోందని విమర్శ
- ★ నచ్చని వారిని టార్గెట్ చేసుకుని దాడులు చేయడం సరికాదని హితవు

## ఆ పాటతో ఒకరు సీఎం అయ్యారు.. అందుకే నాకు కోపం: కవిత ఆసక్తికర వ్యాఖ్యలు

- ‘వెంకట్రామయ్య గారి తాలూకా’ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొన్న కవిత
- చిన్న సినిమాలకు, నిర్మాతలకు అండగా ఉంటామని కల్వకుంట్ల కవిత హామీ
- భవిష్యత్తులో అధికారంలోకి వస్తే కొత్త సినీ పాలసీ తెస్తామని ప్రకటన
- ‘మూడు రంగుల జెండా’ పాటతో ఒకరు సీఎం అయ్యారంటూ ఆసక్తికర వ్యాఖ్య
- రాష్ట్రాలు విడిపోయినా తెలుగు ప్రజలమంతా ఒక్కటేనని పిలుపు




హైదరాబాద్, : చిన్న సినిమా నిర్మాతలకు తమ పార్టీ అండగా నిలుస్తుందని, భవిష్యత్తులో తమకు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం లభిస్తే వారికి మేలు చేసేలా కొత్త సినీ విధానాన్ని తీసుకొస్తామని కల్వకుంట్ల కవిత అన్నారు. అదే సమయంలో ఇటీవలి ఎన్నికల్లో ఓ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసినంతగా ప్రజాదరణ పొందిన పాటకు సంగీతం సమకూర్చిన

# అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు: రేవంత్ రెడ్డి

- ➤ వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని వినతి
- ➤ 2028 జూన్ 2 నాటికి వరంగల్ విమానాశ్రయం సిద్ధం చేయాలని కోరిన ముఖ్యమంత్రి
- ➤ కాకతీయ సంస్కృతి ఉట్టిపడేలా వరంగల్ ఎయిర్‌పోర్ట్ డిజైన్ ఉండాలని సూచన
- ➤ వేగంగా భూసేకరణ పూర్తి చేయడంపై తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందించిన కేంద్రం



హైదరాబాద్, : అభివృద్ధిని రాజకీయాలతో ముడిపెట్టకూడదని, రాజకీయాలు కేవలం ఎన్నికల సమయానికే పరిమితం కావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటుచేయనున్న వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు వరంగల్ కేంద్రంగా ఉంటుందని, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌తో పాటు ఇతర పరిశ్రమల రాకతో నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నందున విమానాశ్రయం ఎంతో కీలకమని ముఖ్యమంత్రి... కేంద్రమంత్రికి వివరించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే టెండర్లు పిలిచి,

## అవమానించారు.. క్షమాపణ చెప్పాల్సిందే రాహుల్ గాంధీకి మెల్‌బోర్న్ నిర్వాహకుల ఘాటు లేఖ

- ‘మెల్‌బోర్న్ మీట్స్ మోదీ’ సభపై కాంగ్రెస్ ఆరోపణలను ఖండించిన నిర్వాహకులు
- సభకు వచ్చినవారు కిరాయి జనం కాదని, స్వచ్ఛందంగా పాల్గొన్నారని స్పష్టీకరణ
- ‘పెయిడ్ క్రౌడ్’ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని రాహుల్, ఖర్గేలకు డిమాండ్
- ప్రధానిపై విమర్శలు చేయొచ్చు కానీ, ప్రవాస భారతీయులను అవమానించడం సరికాదన్న నిర్వాహకులు
- రాజకీయాల్లోకి ప్రవాస భారతీయులను లాగొద్దని బహిరంగ లేఖలో విజ్ఞప్తి




ఢిల్లీ,: ఆస్ట్రేలియాలో జరిగిన ‘మెల్‌బోర్న్ మీట్స్ మోదీ’ కార్యక్రమానికి హాజరైన వేలాది మంది ప్రవాస భారతీయులను ‘కిరాయి జనం’ (పెయిడ్ క్రౌడ్) అని కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ కార్యక్రమ నిర్వాహకులు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకుని, ఆస్ట్రేలియాలోని భారత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జులై 9న మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం కోసం 30,000 మందికి పైగా ప్రవాస భారతీయులు తరలివచ్చారు. ఆస్ట్రేలియాలో ఒక విదేశీ నేతకు లభించిన అతిపెద్ద స్వాగతాల్లో ఇది ఒకటిగా నిలిచింది. అయితే, ఈ కార్యక్రమానికి హాజరైన వారిని బీజేపీ లేదా భారత ప్రభుత్వం డబ్బులిచ్చి సమీకరించిందని కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియాలో ఆరోపణలు చేశారు.




## ఊరూరా తిరిగి బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు తెలియజేస్తాం: పొన్నం ప్రభాకర్

కాళేశ్వరం కుంగిపోవడానికి

## రాయలసీమలో రూ.3,100 కోట్ల పెట్టుబడి.. 700 మందికి ఉద్యోగాలు.. నేడే లోకేశ్ శంకుస్థాపన




- కడప జిల్లాలో దాల్మియా సిమెంట్ పరిశ్రమ విస్తరణకు రంగం సిద్ధం
- రూ.3,100 కోట్ల భారీ పెట్టుబడితో రెండో ప్లాంట్ నిర్మాణం
- కొత్తగా 700 మందికి ఉద్యోగాలు, ప్రభుత్వానికి ఏటా రూ.325 కోట్ల ఆదాయం

అమరావతి,: ప్రజా ప్రభుత్వ పాలనలో రాయలసీమ పారిశ్రామిక ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యంగా కడప జిల్లాలో పెట్టుబడుల వెల్లువ కనిపిస్తోంది. ఇప్పటికే సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ వంటి కీలక ప్రాజెక్టులు జిల్లాలో కొలువుదీరుతుండగా, తాజాగా మరో భారీ పరిశ్రమ విస్తరణకు అంకురార్పణ జరగనుంది. జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం,

## పనికిరాని నిబంధనలు రద్దు చేయండి!: ఆర్టీజీఎస్ సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం




అమరావతి,:ప్రభుత్వ పాలనలో వేగం పెంచేందుకు, అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫైళ్ల క్లియరెన్స్ పేరుతో అభివృద్ధి ఆలస్యం కాకూడదని స్పష్టం చేసిన ఆయన, అవసరం లేని, పాతబడిపోయిన ‘బిజినెస్ రూల్స్’ను సంస్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, నిబంధనలను సరళతరం చేయాలని నిర్దేశించారు.

# చంద్రబాబు సర్కార్‌కు మానవత్వం ఉందా?: వైఎస్ జగన్

- ★ బోటు ప్రమాదం జరిగిన వెంటనే చంద్రబాబు సర్కార్ ఎందుకు స్పందించలేదు
- ★ విశాఖలోని జబ్బర్‌తోటలో మత్స్యకార కుటుంబాలను ఆయన పరామర్శించారు
- ★ వైఎస్ జగన్‌కు తమ కష్టాన్ని మత్స్యకారులు చెప్పుకున్నారు..
- ★ ఫిషరీస్ అధికారులు కూడా స్పందించలేదని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు
- ★ బాధితులకు రూ.కోటి చొప్పన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- ★ మన ప్రభుత్వం వచ్చాక నెలలోపే ఆదుకుంటాం
- ★ వైఎస్సార్‌సీపీ హయాంలో మత్స్యకారుల కోసం 10 ఫిషింగ్ హార్బర్‌లకు శ్రీకారం చుట్టాం




విశాఖపట్నం: బోటు ప్రమాదం జరిగిన వెంటనే చంద్రబాబు సర్కార్ ఎందుకు స్పందించలేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీశారు. విశాఖలోని జబ్బర్‌తోటలో మత్స్యకార కుటుంబాలను ఆయన మంగళవారం పరామర్శించారు. బోటు ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ జగన్‌కు తమ కష్టాన్ని మత్స్యకారులు చెప్పుకున్నారు.. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. “ఈ నెల 1న ఏడుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. కేవలం పది మైళ్ల దూరంలోనే ఘటన జరిగింది. జులై 4న చిన్నా ఫోన్‌చేసి ఇంటికొస్తున్నామని చెప్పాడు. దురదృష్టవశాత్తు ఫోన్ చేసిన కాసేపటికే బోటు ప్రమాదం జరిగింది. ఫిషరీస్ అధికారులు కూడా స్పందించలేదని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బోటు ప్రమాదం జరిగిందని అధికారులకు మెసేజ్ చేశారు. రాత్రి 10:30కి కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టారు. వెంటనే స్పందిస్తే గంటల్లోనే మత్స్యకారులు దొరికేవారు. వెంటనే కోస్ట్‌గార్డ్ వచ్చి ఉంటే ఐదుగురైనా బతికేవారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? వైసీపీకి సోమిరెడ్డి సవాల్




అమరావతి,: రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ ఇప్పుడు కొత్త డ్రామాకు తెరలేపిందని, ఐదేళ్ల పాలనలో వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు సమీక్షల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాజెక్టులపై తాము చేసిన ఖర్చు, వైసీపీ హయాంలో జరిగిన నిర్లక్ష్యంపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే రావాలని ఆయన సవాల్ విసిరారు. ఈరోజు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంపై, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు.

రాయలసీమ లిఫ్ట్‌పై ఇప్పుడు డ్రామాలు

2020లోనే నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఆర్ఎల్ఐఎస్) పనులపై స్టే ఇచ్చిందని సోమిరెడ్డి గుర్తుచేశారు. “అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ అల్లుడు, మంత్రి హరీశ్ రావు తామే 18 లేఖలు రాసి, కేసులు వేసి ఆర్ఎల్ఐఎస్ పనులను ఆపించామని ఆనాడు ‘నమస్తే తెలంగాణ’ పత్రికలో గొప్పగా చెప్పుకున్నారు. మరి, కేసీఆర్‌తో స్నేహంగా ఉన్న జగన్.. ఆ స్టేను నాలుగేళ్ల పాటు ఎందుకు ఎత్తివేయించలేకపోయారు? ఇప్పుడు అధికారం కోల్పోయాక ‘గొడ్డలి పార్టీ’ నాయకులు సమీక్షలు, రౌండ్ టేబుల్ సమావేశాల పేరుతో కొత్త నాటకాలు ఆడుతున్నారు. ఈ సమీక్షలు మీ తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టుకుని, ఐదేళ్లలో మీరేం చేశారో ఆత్మపరిశీలన చేసుకోండి” అని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు.

ఖర్చులో పోలికే లేదు

టీడీపీ ప్రభుత్వానికి, వైసీపీ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై ఉన్న చిత్తశుద్ధికి ఖర్చు చేసిన నిధులే నిదర్శనమని సోమిరెడ్డి పేర్కొన్నారు. “మేం అధికారంలోకి వచ్చిన వెంటనే 24 నెలల్లోనే ప్రాజెక్టులపై రూ. 12,484 కోట్లు ఖర్చు చేశాం. మరో రూ. 10 వేల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ మీరు 2019 నుంచి 2024 వరకు

## ఏపీ పాలనలో వినూత్న ప్రయోగం.. నెలవారీ నివేదికలతో పర్యవేక్షణ




ఆంధ్రప్రదేశ్ పాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నామని, డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్స్) ఆధారంగా ప్రభుత్వ పాలనను ముందుకు తీసుకెళ్లనున్నట్లు ఆయన ప్రకటించారు. అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. ఈ సరికొత్త విధానం ద్వారా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ (కేపీఐ)

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com


## రాయలసీమలో రూ.3,100 కోట్ల పెట్టుబడి.. 700 మందికి ఉద్యోగాలు.. నేడే లోకేశ్ శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి



జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం మండలం చిన్నకొమెర్ల వద్ద ఉన్న దాల్మియా భారత్ సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ జులై 15 శంకుస్థాపన చేయనున్నారు. రూ.3,100 కోట్ల భారీ పెట్టుబడితో ఈ విస్తరణ పనులు చేపట్టనున్నారు. రెండు నెలల వ్యవధిలోనే మంత్రి లోకేశ్ ఇదే నియోజకవర్గంలో రెండోసారి పారిశ్రామిక కార్యక్రమానికి హాజరు కావడం గమనార్హం. ఈ ఏడాది మే 22న కొండాపురం మండలంలో 'సెయిల్' సౌర విద్యుత్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఇప్పుడు దాల్మియా సిమెంట్ విస్తరణతో ఈ ప్రాంత పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుంది.

ఉత్పత్తి సామర్థ్యం, ఉద్యోగాల్లో భారీ పెరుగుదల

దాల్మియా సిమెంట్ సంస్థ రూ.3,100 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ విస్తరణ ద్వారా ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం మైలవరం ప్లాంటులో ఏటా 2.5 మిలియన్ టన్నుల క్లింకర్, 3.6 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి అవుతోంది. కొత్త ప్లాంట్ విస్తరణ పూర్తయ్యాక క్లింకర్ ఉత్పత్తి సామర్థ్యం 6.1 మిలియన్ టన్నులకు, సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 9.6 మిలియన్ టన్నులకు చేరనుంది. ఈ విస్తరణ కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా భారీగా పెంచనుంది. ఇప్పటికే ఉన్న ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 950 మంది ఉపాధి పొందుతుండగా, ఈ విస్తరణతో కొత్తగా మరో 700 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. దీంతో మొత్తం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 1,650కి చేరుకుంటుంది. ఈ ప్రాజెక్టు వల్ల రవాణా, లాజిస్టిక్స్ వంటి అనుబంధ పరిశ్రమల్లోనూ అదనపు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

ప్రభుత్వ ఖజానాకు పెరగనున్న ఆదాయం

ఈ భారీ పరిశ్రమ విస్తరణతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం దాల్మియా సంస్థ పన్నులు, మైనింగ్ రాయల్టీల రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.102 కోట్లు చెల్లిస్తోంది. ప్రతిపాదిత విస్తరణ పూర్తయితే ఈ ఆదాయం ఏకంగా రూ.325 కోట్లకు పెరుగుతుందని అంచనా.

పర్యావరణ హితమే లక్ష్యంగా 'గ్రీన్ ఇండస్ట్రీ'

దాల్మియా సంస్థ రెండో దశ విస్తరణ పనులను కేవలం వాణిజ్యపరంగానే కాకుండా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా అత్యుత్తమ ప్రమాణాలతో 'గ్రీన్ ఇండస్ట్రీ'గా తీర్చిదిద్దనుంది. పరిశ్రమకు అవసరమైన విద్యుత్‌లో 80 శాతాన్ని సౌర, పవన విద్యుత్ వంటి పునరుత్పాదక వనరుల నుంచే సమకూర్చుకోనుంది. మొత్తం ప్రాజెక్ట్ విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండేలా గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేయనున్నారు. పరిశ్రమలో వాడిన నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు సుమారు రూ.100 కోట్ల పెట్టుబడితో 130 అధిక సామర్థ్య బ్యాగ్ ఫిల్టర్లను ఏర్పాటు చేయనుండటం విశేషం.

దేశంలో నాలుగో అతిపెద్ద సిమెంట్ సంస్థ

ఎనిమిది దశాబ్దాలకు పైగా సిమెంట్, చక్కెర, విద్యుత్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న దాల్మియా భారత్ గ్రూప్, దేశంలో నాలుగో అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థగా గుర్తింపు పొందింది. రూ.14,800 కోట్ల వార్షిక టర్నోవర్‌తో, దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 19 సిమెంట్ కర్మాగారాలు, గ్రైండింగ్ యూనిట్లను నిర్వహిస్తోంది. సుమారు 33,000 మందికి పైగా డీలర్ల నెట్‌వర్క్‌తో వినియోగదారులకు సేవలందిస్తోంది. ఈ సంస్థ భారీ విస్తరణ చేపట్టడం రాయలసీమ పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రశాంత్ కిశోర్ సంపద ఎంత తెలుసా? భార్య ఆయనకంటే ధనవంతురాలు!

మొదటి పేజీ తరువాయి

ఇందులో రూ.22.19 కోట్ల విలువైన చరాస్తులు, రూ.73.87 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయని తెలిపారు. ఆయన భార్య జాహ్నవి దాస్ పేరిట రూ.89.51 కోట్ల చరాస్తులు, రూ.12.42 కోట్ల స్థిరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో వెల్లడైంది. నామినేషన్ దాఖలు చేసే ముందు సోన్‌పూర్‌లోని బాబా హరిహర్‌నాథ్ ఆలయంలో ప్రశాంత్ కిశోర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఇది కేవలం తన నామినేషన్ మాత్రమే కాదని, నేరచరిత్ర ఉన్న నేతలు అధికారానికి దూరం కావాలనే రాజకీయ మార్పు కోసం చేస్తున్న పోరాటమని వ్యాఖ్యానించారు. అఫిడవిట్‌లో తనపై నమోదైన కేసుల వివరాలను ప్రశాంత్ కిశోర్ వెల్లడించారు. పరువునష్టం, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, మోసం వంటి ఆరోపణలతో మొత్తం ఎనిమిది కేసులు నమోదైనట్లు తెలిపారు. అయితే వీటిలో ఏ కేసులోనూ ఇప్పటివరకు అభియోగాలు నమోదు కాలేదని పేర్కొన్నారు. అలాగే తనపై రూ.5.77 కోట్ల బ్యాంకు రుణం కూడా ఉన్నట్లు వెల్లడించారు. ప్రశాంత్ కిశోర్‌కు ఘజియాబాద్‌లో రెండు ఫ్లాట్లు, మరో రెండు ఫ్లాట్లలో 50 శాతం వాటా ఉంది. పట్నాలోని పాటలీపుత్ర కాలనీ, ఢిల్లీలోని వసంత్ విహార్, బక్సర్, స్వగ్రామంలో కూడా ఆస్తులు ఉన్నాయి. ఆయన భార్యకు గువాహటిలో రెండు ఫ్లాట్లు, ఒక బంగ్లాలో మూడో వంతు వాటాతో పాటు నోయిడాలో మరో ఆస్తి ఉంది. వేద వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ప్రశాంత్ కిశోర్ యజమానిగా ఉండగా, ఆ సంస్థ 2024-25లో జన్ సురాజ్‌కు రూ.85 కోట్ల విరాళం ఇచ్చినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

## 'మోదీ జీ.. నా తనయుడి కేసును కాగితంగానే మిగిలిపోనివ్వకండి'

మొదటి పేజీ తరువాయి

తన కుమారుడి హత్యకు కారణమైన వారికి కఠిన శిక్ష పడేలా చూసి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె ప్రధానిని వేడుకున్నారు. గత జూన్ 18న కేతన్‌తో వివాహం జరగాల్సిన సియా గోయల్ తన ప్రియుడు చేతన్ చౌదరితో కలిసి కేతన్‌ను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించి, వారిని అరెస్ట్ చేశారు. కేతన్ మృతిచెందిన 20 రోజులకే, ఆ బాధను తట్టుకోలేక ఆతని తాత కన్నుమూశారు. దీనిపై లతా అగర్వాల్ ఆవేదన వ్యక్తం చేస్తూ, కొద్దిరోజుల వ్యవధిలోనే తమ కుటుంబం రెండు తరాలను కోల్పోయిందని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రతిరోజూ తమ ఇల్లు కేతన్ జ్ఞాపకాలతో ప్రతిధ్వనిస్తోందని ఆమె కన్నీరుమున్నీరయ్యారు. తాము ఎటువంటి ప్రత్యేక సదుపాయాలు ఆశించడం లేదని, కేవలం సత్వర న్యాయం మాత్రమే కావాలని ఆమె ఆ లేఖలో కోరారు. కాగా ఇప్పటికే కేతన్ తండ్రి విశాల్ అగర్వాల్ కూడా ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. దోషులకు చట్ట ప్రకారం కఠినమైన శిక్ష పడేలా ప్రధాని వ్యక్తిగతంగా చొరవ చూపాలని బాధితుని తల్లి విజ్ఞప్తి చేశారు. కేతన్ హత్య కేసును కేవలం కాగితంగానే మిగిలిపోనివ్వకండి' అని లేఖలో విన్నవించారు.

## సింగరేణికి పట్టిన శని ఆ రెండు పార్టీలే.. దోచుకుతిన్నారు

హైదరాబాద్, : తెలంగాణకు గుండెచప్పుడు లాంటి సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి నిలువునా ముంచేశాయని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కేసీఆర్ కుటుంబం, కాంగ్రెస్ పాలకులు పోటీపడి మరీ సింగరేణిని తమ సొంత ఖజానాలా వాడుకున్నారని మండిపడ్డారు. కార్మికుల చెమట వాసన వెదజల్లే ఆ సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టి, ఇప్పుడు దాని భవిష్యత్తును పూర్తిగా అంధకారంలోకి నెట్టేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సింగరేణి నుంచి బొగ్గు కొనుగోలు చేసి, విద్యుత్ వాడుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను ఉద్దేశపూర్వకంగా తొక్కిపెడుతున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 30 వేల కోట్ల బకాయిలు పెట్టిపోతే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి మరో రూ. 24 వేల కోట్లు జోడించిందని మండిపడ్డారు. ఇలా మొత్తం రూ. 54 వేల కోట్ల కార్మికుల కష్టార్జితాన్ని అప్పులపాలు చేసి, సంస్థను ఆర్థిక సంక్షోభంలోకి తోశారని ఆరోపించారు. కేసీఆర్ తన హయాంలో సింగరేణి బోర్డును ఉత్సవ విగ్రహంలా మార్చి, టెండర్ల పేరుతో భారీ దోపిడీకి పాల్పడ్డారని విమర్శించారు. రాజకీయాలు చేయడానికి తాను ఇక్కడికి రాలేదని, సింగరేణిని కాపాడుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకులు సంస్థ ఆదాయాన్ని ఫుట్‌బాల్ మ్యాచ్‌లు వంటి అనవసరమైన వాటికి మళ్లించారని దుయ్యబట్టారు. ప్రధాని మోదీ హయాంలో సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించి కార్మికులకు అసలైన భరోసా కల్పించామన్నారు. సింగరేణి మనుగడ కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా కేంద్రం అండగా నిలబడుతుందని, కార్మికుల ప్రయోజనాలను కాపాడి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు కనపడట్లేదా?: బండి సంజయ్



హైదరాబాద్, : ప్రపంచమంతా చూస్తున్నా.. ఒవైసీ కళాశాల చెరువులో లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా నమ్మించే ప్రయత్నం చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. నిరుపేదల ఇళ్లను కూల్చడానికి ఉన్న ఉత్సాహం, అందరికీ కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్న ఈ భారీ ఆక్రమణలపై ఎందుకు చూపించడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు నిజంగానే కంటిచూపు సమస్య ఉందా? లేక ఎంఐఎంతో ఉన్న బంధం వల్ల ఆ సంకల్పం లోపించిందా? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల కంటి జబ్బును నయం చేసేందుకు బీజేపీ కార్యకర్తలంతా కలిసి ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించాలని బండి సంజయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కళ్ళ పరీక్షించాక కూడా అక్కడ చెరువు ఆక్రమణ కనిపించకపోతే, అది కంటి లోపం కాదని, కచ్చితంగా రాజకీయ లోపమేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ అవసరాలకు, ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధి గీతలను ఇష్టమొచ్చినట్లు మారుస్తోందనే అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని కాగితాల మీద చెప్పే ప్రభుత్వం... ఆచరణలో మాత్రం పేదలకు ఒక న్యాయం, అధికార పక్షానికి దగ్గరగా ఉండే ఎంఐఎం లీడర్లకు మరో న్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. నచ్చిన వారిని వదిలేసి, నచ్చని వారిపై ఎంపిక చేసుకుని మరీ దాడులు చేయడం సరికాదని హితవు పలికారు. చెరువుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం ఈ ద్వంద్వ వైఖరిని పక్కనబెట్టాలని డిమాండ్ చేశారు.

## ఆ పాటతో ఒకరు సీఎం అయ్యారు.. అందుకే నాకు కోపం: కవిత ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



అదే సమయంలో ఇటీవలి ఎన్నికల్లో ఓ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసినంతగా ప్రజాదరణ పొందిన పాటకు సంగీతం సమకూర్చిన చరణ్ అర్జున్‌పై తనకు కాస్త కోపం ఉందని సరదాగా ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సినీ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించాయి. దినేశ్ కుమార్, దివిజ ప్రభాకర్ జంటగా నటించిన 'వెంకట్రామయ్య గారి తాలూకా' చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చిత్ర సంగీత దర్శకుడు చరణ్ అర్జున్‌ను కవిత ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆయన అద్భుతమైన సంగీతాన్ని అందిస్తారని కొనియాడుతూ.. "చరణ్ అర్జున్ స్వరపరిచిన 'మూడు రంగుల జెండా' పాట ఒక వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసింది. అంతటి శక్తిమంతమైన పాటను అందించినందుకు ఆయనపై నాకు కాస్త అలక, కోపం వున్నాయి" అని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ సినిమా పాటలు కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. సినిమా టైటిల్ 'వెంకట్రామయ్య గారి తాలూకా' ప్రస్తావన రాగా, 'తాలూకా' అనే పదం తెలంగాణలో అంతగా వాడుకలో లేదని కవిత అన్నారు. ఈ పేరు విన్నప్పుడు కాస్త భిన్నంగా అనిపించినా, భౌగోళికంగా రాష్ట్రాలు విడిపోయినా తెలుగు ప్రజలంతా ఒక్కటేనని, మనమంతా కలిసి ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఇరు ప్రాంతాల సంస్కృతులను పరస్పరం గౌరవించుకున్నప్పుడే భాష, సంస్కృతి నిలబడతాయని, తెలుగు చిత్రసీమ మనందరినీ కలిపే ఒక గొప్ప మాధ్యమంగా ఉండాలని పిలుపునిచ్చారు. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లపై కవిత తన ప్రసంగంలో ప్రధానంగా దృష్టి సారించారు. "తమిళ, కన్నడ పరిశ్రమల మాదిరిగా మన దగ్గర చిన్న నిర్మాతలకు, థియేటర్లకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు లేవు. ఎంతో ప్రతిభ ఉన్నా సరైన అవకాశాలు దక్కడం లేదు. ఓటీటీల రాకతో మేలు జరుగుతుందని ఆశించినా, అవి కూడా పూర్తిగా వ్యాపార ధోరణిలోనే నడుస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తులు అమ్మి, సర్వస్వం పణంగా పెట్టి సినిమాలు తీసే చిన్న నిర్మాతలు బాగుంటేనే చిత్ర పరిశ్రమ మనుగడ సాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. "చిన్న నిర్మాతలకు తెలంగాణ రక్షణ సేన అండగా ఉంటుంది. భవిష్యత్తులో మాకు అధికారం వస్తే, తప్పకుండా చిన్న చిత్రాలకు ప్రయోజనం చేకూరేలా సరికొత్త సినీ విధానాన్ని రూపొందిస్తాం" అని కవిత హామీ ఇచ్చారు. కుటుంబ బంధాల నేపథ్యంలో తెరకెక్కిన 'వెంకట్రామయ్య గారి తాలూకా' చిత్రంలో దినేశ్ కుమార్ హీరోగా, ప్రముఖ నటుడు ఈటీవీ ప్రభాకర్ కుమార్తె దివిజ ప్రభాకర్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్నారు. సతీశ్ ఆవాల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానుంది.

## అవమానించారు.. క్షమాపణ చెప్పాల్సిందే రాహుల్ గాంధీకి మెల్‌బోర్న్ నిర్వాహకుల ఘాటు లేఖ

మొదటి పేజీ తరువాయి

అయితే, ఈ కార్యక్రమానికి హాజరైన వారిని బీజేపీ లేదా భారత ప్రభుత్వం డబ్బులిచ్చి సమీకరించిందని కాంగ్రెస్ నేతలు సోషల్ మీడియాలో ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ప్రవాస భారతీయులను తీవ్రంగా అవమానించేలా ఉన్నాయని నిర్వాహకులు తమ లేఖలో పేర్కొన్నారు. "ఈ కార్యక్రమం ఆస్ట్రేలియాలోని భారత సమాజం స్వచ్ఛందంగా, ఎంతో ఉత్సాహంగా చేసుకున్న వేడుక. దీనికి ఎలాంటి రాజకీయ పార్టీ లేదా ప్రభుత్వం నిధులు సమకూర్చలేదు. సిడ్నీ వంటి ఇతర నగరాల నుంచి వచ్చిన వారి కోసం 'మోదీ ఎయిర్‌వేస్' పేరుతో ఏర్పాటు చేసిన విమాన ప్రయాణాలు కూడా వాలంటీర్ల ఆధ్వర్యంలో, ప్రయాణికులు సొంత ఖర్చులతో చేసుకున్నవే" అని వారు స్పష్టం చేశారు. వృత్తి నిపుణులు, కుటుంబాలు, విద్యార్థులు, వృద్ధులు ఎంతో ఆసక్తితో, సొంత డబ్బు, సమయాన్ని వెచ్చించి ఈ చారిత్రక కార్యక్రమంలో పాలుపంచుకున్నారని నిర్వాహకులు వివరించారు. "ప్రధాని మోదీని విమర్శించే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఉంది. కానీ, ఆ విమర్శల కోసం వేలాది మంది ప్రవాస భారతీయుల స్వాతంత్ర్యాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరచడం సరికాదు. ప్రవాస భారతీయులు రాజకీయ పార్టీల చేతిలో కీలుబొమ్మలు కాదు. వారు తమ వారసత్వాన్ని జరుపుకోవడానికి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకుడికి స్వాగతం పలకడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు" అని లేఖలో పేర్కొన్నారు. తమ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అంగీకరించి, వాటిని వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని నిర్వాహకులు డిమాండ్ చేశారు. "దేశీయ రాజకీయాల్లో ప్రవాస భారతీయులను అనవసరంగా లాగవద్దు. మీ ఆరోపణలు వేలాది మంది వాలంటీర్ల శ్రమను, సొంత ఖర్చులతో వచ్చిన ప్రతి కుటుంబాన్ని, సెలవు పెట్టి మరీ వచ్చిన ప్రతి ఉద్యోగిని అవమానించేలా ఉన్నాయి. ఈ తప్పుడు ఆరోపణలను సరిదిద్దుకుని, మా సమాజానికి క్షమాపణ చెబుతారని ఆశిస్తున్నాం" అని వారు లేఖలో రాసుకొచ్చారు.

## ఊరూరా తిరిగి బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు తెలియజేస్తాం: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, : కాళేశ్వరం ప్రాజెక్టు సంక్షోభం, రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. నిన్న బీఆర్ఎస్ శ్రేణులు రక్తం ప్యాకెట్లతో సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని, దీనికి బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. ప్రతి గ్రామానికి వెళ్లి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎన్‌డీఎస్ఏ తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజనీర్ల సలహాలను పాటిస్తామని తెలిపారు. ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఏడాది వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరపున సూచనలు చేస్తున్నామని తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గత సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని, బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సలహాలు ఇవ్వాలని కోరారు.

## అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు: రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే టెండర్లు పిలిచి, 2028 జూన్ 2 నాటికి పనులన్నీ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధీనంలోని ఎయిర్‌పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయాన్ని కూడా నిర్మించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణా సంస్థలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని కోరగా, దీనిపై తగిన ప్రతిపాదనలు అందజేయాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశంలోని ఏ రాష్ట్రం చేయనంత వేగంగా తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు.

వరంగల్ కీలకం

ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండకు వరంగల్ కేంద్ర బిందువుగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. రైలు, రోడ్డు మార్గాలతో మెరుగైన అనుసంధానం ఉండటంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి పరిశ్రమలతో ఈ నగరం మరింత కీలకంగా మారుతుందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్‌ను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలను కేవలం ఎన్నికలకే పరిమితం చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వివిధ అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తమకు సహకరిస్తోందని, ఏవైనా సమస్యలు ఉంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏదైనా సమాచార లోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని ఆయన వివరించారు.

## చంద్రబాబు సర్కార్‌కు మానవత్వం ఉందా?: వైఎస్ జగన్

మొదటి పేజీ తరువాయి

వెంటనే కోస్ట్‌గార్డ్ వచ్చి ఉంటే ఐదుగురైనా బతికేవారు. ఈనెల 5న చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడారు. తప్పుడు జరిగింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారు. త్రీమెన్ కమిటీ నివేదిక అంతా తప్పుల తడక. చంద్రబాబు ప్రభుత్వానికి మానవత్వం ఉందా?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఘటన జరిగిన వెంటనే ఒక్క అధికారి రాలేదు. ఉత్తరాంధ్ర మంత్రులు ఒక్కరు కూడా రాలేదు. బాధితులను ఫిషరీష్ మంత్రి కూడా పరామర్శించలేదు. బాధితుల వద్దకు మంత్రులను పంపాలని సీఎంకు తెలియదా?. రాత్రికి రాత్రే స్పందిస్తే మత్స్యకారులు బతికేవారు. ఎక్స్ గ్రేషియా కింద అరకొర సాయం చేశారు. బాధితులకు రూ.కోటి చొప్పన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఏడుగురు మత్స్యకారులకు కుటుంబాలకు పరిహారం అందాలి.

5 లక్షలు ముష్టి వేస్తున్నావా.. ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు, కొత్త ఇల్లు

మన ప్రభుత్వం వచ్చాక నెలలోపే ఆదుకుంటాం. గతంలో మా ప్రభుత్వంలో మత్స్యకారులకు భరోసా ఉండేది. 2018 పాదయాత్రలో మత్స్యకారులకు ఇచ్చిన మాట నెరవేర్చాం. పాక్‌లో చిక్కుకున్న మత్స్యకారులను సేఫ్‌గా తీసుకొచ్చాం" అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మత్స్యకారుల కోసం 10 ఫిషింగ్ హార్బర్‌లకు శ్రీకారం చుట్టాం. మరో 6 ఫిష్ ల్యాండ్‌పనులు కూడా చేపట్టాం. ఈ రోజు ఫిషింగ్ హార్బర్‌లను స్కామ్‌లతో అమ్మేస్తున్నారు. ఏపీలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. ప్రభుత్వ స్కూల్ పిల్లలకు బుక్స్, యూనిఫాంలు లేవు. రాష్ట్రంలో రైతు రోడ్డెక్కే పరిస్థితి ఉంది. ప్రజలతో బాబు చెలగాటమాడుతున్నారు" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? -వైసీపీకి సోమిరెడ్డి సవాల్

మొదటి పేజీ తరువాయి

కానీ మీరు 2019 నుంచి 2024 వరకు ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయగలరా? వైసీపీ నేత, ఉరవకొండ ఇన్‌ఛార్జ్ విశ్వేశ్వర్ రెడ్డే స్వయంగా తమ ప్రభుత్వ హయాంలో సీమకు ఏమీ చేయలేకపోయామని అంగీకరించారు. దీన్నిబట్టి చూస్తే రాయలసీమకు ద్రోహం చేసింది ఎవరో స్పష్టమవుతోంది" అని విమర్శించారు.

చరిత్ర టీడీపీది.. విధ్వంసం వైసీపీది

తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, వాటిని అత్యధికంగా పూర్తి చేసింది స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు అని సోమిరెడ్డి గుర్తుచేశారు. "జగన్ రెడ్డి జీఓ 365 పేరుతో రాయలసీమలోని 102 సాగునీటి ప్రాజెక్టుల పనులను రద్దు చేశారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోతే 39 మంది ప్రాణాలు కోల్పోయారు. కృష్ణా జలాల్లో మిగులు జలాలు కోరబోమని బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌కు లేఖ రాసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీమకు తీరని అన్యాయం చేశారు. జలయజ్ఞం పేరుతో మీరు చేసింది ధనయజ్ఞం మాత్రమే" అని ఆరోపించారు.

మైక్రో ఇరిగేషన్‌ను చంపేశారు

రాయలసీమ వంటి కరవు ప్రాంతానికి అత్యంత కీలకమైన మైక్రో ఇరిగేషన్ (బిందు, తుంపర సేద్యం) పథకాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సోమిరెడ్డి మండిపడ్డారు. "చంద్రబాబు హయాంలో 5 ఎకరాల సబ్సిడీని 10 ఎకరాలకు పెంచి, డ్రిప్ ఇరిగేషన్‌లో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపాం. కానీ జగన్ రాగానే ఆ పథకాన్ని రద్దు చేశారు. దీంతో రాయలసీమ రైతులు తీవ్రంగా నష్టపోయారు. పులివెందుల రెడ్లే తన వద్దకు వచ్చి ఈ విషయం అడుగుతున్నారని అప్పటి వ్యవసాయ మంత్రి కన్నబాబు జగన్‌తో చెప్పినా, 'నీ పని నువ్వు చూసుకో' అని విసుక్కున్నారంటే సీమ రైతులపై ఆయనకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోంది" అని సోమిరెడ్డి అన్నారు.

కూటమి ప్రభుత్వం కార్యాచరణ

ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టిందని సోమిరెడ్డి తెలిపారు. "నిర్వీర్యమైన పోలవరం ప్రాజెక్టును మళ్లీ గాడిలో పెట్టాం. కృష్ణా డెల్టాకు నీళ్లు లేకపోతే పట్టిసీమ ద్వారా 7 వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నాం. రూ. 35,313 కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చంద్రబాబు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిజాయతీగా, కష్టపడి పనిచేస్తున్నారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే వైసీపీ నేతలకు రాయలసీమ పేరు ఎత్తే అర్హత కూడా లేదు" అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

దీనివల్ల రాష్ట్రంలోని వివిధ రంగాల్లో నమోదయ్యే వృద్ధి రేటును, ప్రగతిని ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో గమనించేందుకు వీలుంటుందని చెప్పారు. ఈ విధానం వల్ల ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే గుర్తించి, మనల్ని మనం సరిదిద్దుకుని ముందుకు సాగేందుకు ఆస్కారం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీ పాలనలో వినూత్న ప్రయోగం.. నెలవారీ నివేదికలతో పర్యవేక్షణ

మొదటి పేజీ తరువాయి

ఈ సరికొత్త విధానం ద్వారా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ (కేపీఐ) బెస్ట్ గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తామని పయ్యావుల వివరించారు. దీనివల్ల రాష్ట్రంలోని వివిధ రంగాల్లో నమోదయ్యే వృద్ధి రేటును, ప్రగతిని ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో గమనించేందుకు వీలుంటుందని చెప్పారు. ఈ విధానం వల్ల ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే గుర్తించి, మనల్ని మనం సరిదిద్దుకుని ముందుకు సాగేందుకు ఆస్కారం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను సాకారం చేసుకునేందుకు ఈ నెలవారీ ఆర్థిక నివేదికలు ఎంతగానో ఉపకరిస్తాయని మంత్రి పయ్యావుల కేశవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఈ ప్రయత్నం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## పనికిరాని నిబంధనలు రద్దు చేయండి!: ఆర్టీజీఎస్ సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం

మొదటి పేజీ తరువాయి



ఇందుకోసం తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, నిబంధనలను సరళతరం చేయాలని నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్సు (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. ఉన్నతాధికారులు సరైన నాయకత్వంతో పనిచేస్తేనే ప్రభుత్వ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు చేరతాయని స్పష్టం చేశారు. టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలనలో పారదర్శకత తీసుకురావాలని సూచించారు. 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (+జీఎస్‌డీపీ) 20 శాతం వృద్ధి సాధించిందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు కల్పించాలన్నారు.

దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా మార్చాలి

దేవాదాయ శాఖపై సమీక్షలో భాగంగా రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ఈ ఆలయాల పరిసరాల్లో ఆర్థిక, పర్యాటక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు. అదేవిధంగా, ఆర్టీసీ బస్సులు సరైన సమయానికి నడిచేలా చూడాలని, బస్టాండ్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అగ్నిమాపక శాఖ సేవల ప్రమాణాలను పెంచాలని, రాష్ట్రంలో యూరియా కొరత రాకుండా రైతులకు భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

ఫిర్యాదుల పరిష్కారానికి క్రౌడ్ సోర్సింగ్

ప్రభుత్వానికి వచ్చే అన్ని ఫిర్యాదుల స్వీకరణకు 'క్రౌడ్ సోర్సింగ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి అర్జీని మానవీయ కోణంలో పరిశీలించి, వేగంగా పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో కొందరి భూములను 22ఏ జాబితాలో చేర్చారని, ఇలాంటి వివాదాలను పరిష్కరించడం ద్వారా ఎన్నో అవకాశాలను సృష్టించవచ్చని తెలిపారు. శెట్టిపల్లి భూ వివాదం పరిష్కారంతో ప్రభుత్వానికి రూ.900 కోట్ల విలువైన భూమి రావడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర వర్చువల్‌గా పాల్గొనగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష అనంతరం, ఆర్టీజీఎస్ రూపొందించిన 'గవర్నెన్స్ డట్ నెవర్ స్లీప్స్' మాసపత్రికను సీఎం ఆవిష్కరించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి



# కల్లూరు పోలీస్ స్టేషన్ ఖమ్మం..




లోకల్ గైడ్. కల్లూరు.ముగ్గురు అక్రమ గంజాయి రవాణా, సరఫరాదారుల అరెస్ట్నిందితుల నుండి లక్ష యాభై వేల రూపాయల విలువ చేసే గంజాయి స్వాధీనంసత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగంగంజాయి మత్తుకు అలవాటు పడి, సరఫరా చేస్తున్న కల్లూరు పట్టణానికి చెందిన షేక్ హబీబ్, బొడ్డు చందులు, మణుగూరు కు చెందిన తేజావత్ రమేష్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం  తెలిపారు. గత ఏడాది 2025లో షేక్ హబీబ్ అనే నిందితుడు స్నేహితులతో కలిసి ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి వెళ్లి సన్నీ అనే వ్యక్తి దగ్గర నుండి గంజాయి కొనుగోలు చేసి కల్లూరులో చిన్న ప్యాకెట్లుగా చేసి త్రాగే అలవాటు ఉన్నవారికి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని  కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించరాని తెలిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత హబీబ్ కొద్దికాలం బాగానే ఉంటూ కల్లూరులోని ఒక రెస్టారెంట్లో పనిచేశాడని, ఇటీవల ఎటువంటి పని లేకపోవడంతో మణుగూరు అత్తగారింటికి వెళ్ళినప్పుడు పాత స్నేహితుడైన తేజావత్ రమేష్ కలువగా కలిసి ఇరువురు గంజాయి సేవించారని, దాంతో మరల అలవాటు పడి, కల్లూరు వచ్చిన తర్వాత గంజాయి కోసం బొడ్డు చందు ని సంప్రదించగా చందు కొద్దిమొత్తంలో 500 రూపాయలకు ముద్దునూరు లో తెచ్చి ఇచ్చాడని, కానీ ధర ఎక్కువగా ఉండడం, గంజాయి తక్కువ రావడంతో హబీబ్, చందులు మరల ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి కి జులై 7 న వెళ్లినారని, అలా వెళ్ళుటకు వాహనం ఏర్పాటు చేసినందుకు తేజవత్ రమేష్ గంజాయిలో వాటా అడగటంతో 500 గ్రాములు తేజవత్ రమేష్ కి ఇచ్చారని తెలిపారు. కల్లూరు వచ్చిన తర్వాత అట్టి గంజాయిని అమ్ముటకు చందు ద్వారా పేరవంచ గ్రామానికి చెందిన ప్రవీణ్, చిన్న ప్రవీణ్, హరీష్ లను సంప్రదించగా వారు ఒప్పుకున్నారని, దాంతో తేజావత్ రమేష్ దగ్గర ఉన్న అరకేజీ కూడా తెప్పించి, ముగ్గురు కలిసి మొత్తం మూడు కేజీలు అమ్మి మల్కనగిరి వెళ్లి మరలా పెద్ద మొత్తంలో లాభాల దురుద్దేశంతో హబీబ్, చందు, రమేష్ లు జులై 13 న బండిపై పేరువంచ వెళ్లుచుండగా షుగర్ ఫ్యాక్టరీ దగ్గర వాహనాలు తనిఖీలో గంజాయితో పోలీసు పట్టుకున్నారని తెలిపారు. ఇట్టి గంజాయి విలువ ఒక కేజీ రూ 50 వేలు చొప్పున మొత్తం మూడు ఖ+ లు రూ 1,50,000 ఉంటుందని తెలిపారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని అన్నారు. ఈ కేసు దర్యాప్తులో లో ూ× హరిత, హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు, లక్ష్మీపతిలు,  కానిస్టేబుళు శ్రీనివాసరావు, సత్యనారాయణ, రఫీ, విజయ్, రంగారావు లు సహకరించినందున అబినందించారు. గంజాయి అక్రమ కొనుగోలు చేసిన, రవాణాకు పాల్పడిన, విక్రయించిన, సేవించిన నేరామని వారిపై చట్టరీత్య చర్యలు కఠిన చర్యలు చేపట్టబడతాయని అన్నారు.ఇలాంటి నేరాలకు పాల్పడే వారి సమాచారం తెలిపిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడుతుందని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు ప్రభుత్వ కుట్ర...

మహాత్మా గాంధీ యూనివర్సిటీ బంద్ విజయవంతం .

ఎబివిపి యూనివర్సిటీ కార్యదర్శి మోహన్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఏబీవీపీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యూనివర్సిటీ బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేటా 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటి విద్యార్థుల పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందని అన్నారు.ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజీలు సైతం మూతపడుతున్నాయని, పాఠ్యాంశాలు కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే భిక్ష కాదన్నారు. రీయింబర్స్మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని,లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు,విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ధీరజ్,స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్ మౌనేశ్వర్ చారి,ఫీజ్ కో కన్వీనర్ అజయ్,యూనివర్సిటీ ఉపాధ్యక్షులు విజయ్,రమావత్ సతీష్,ఆకాష్,రాజు,సిద్ధు,అజయ్,భాస్కర్,దేవదాస్,ఉదయ్,మల్లికార్జున్,ప్రదీప్,అభి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటిని వృధా చేస్తే జరిమానా విధింపు

కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 14 :  జిల్లాలో ఎక్కడ కూడా తాగునీరు వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా తాగునీటిని వృధా చేస్తే జరిమానాలు విధించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో రూ. 10 వేలు, గ్రామ పంచాయతీల పరిధిలో రూ. 5వేల జరిమానా విధించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తాగునీటి సరఫరా, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల పెంపుదల తదితర అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రధాన జలాశయాలైన నిజాంసాగర్, శ్రీరాంసాగర్ రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగు, సాగునీటి అవసరాలకు అవి ఏమేరకు సరిపోతాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి తాగునీటిని ఏమాత్రం వృధా చేయకుండా, భవన నిర్మాణాలు వంటి ఇతర అవసరాలకు మళ్లించకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడైనా తాగునీటిని వృధా చేస్తే, బాధ్యులకు జరిమానాలు విధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అన్ని నివాస ప్రాంతాలకు, ప్రజల అవసరాలకు సరిపడా రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు అన్ని నివాస ప్రాంతాలలో తాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. వర్షపు నీటిని ఒడిసిపడుతూ, భూగర్భ జలాలు వృద్ధి చెందేలా అవకాశం ఉన్న చోట ఫాంపాండ్స్, ఇతర వాటర్ షెడ్ నిర్మాణాలు జరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పడిపోయిన చోట, నీటి వనరుల లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రాధాన్యత క్రమంలో వీటి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఎక్కడ కూడా తాగునీటి విషయమై ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా ఖరీఫ్ పంటల సాగుకు ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు అవసరమైన మొదటి, రెండు తడులు నీటిని అందించేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి ప్రకాష్, ఆర్.డబ్ల్యు.ఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుట్టుకతో వచ్చే సంక్లిష్టమైన లోపాలు, గాయాలు ఉన్న పిల్లలకు అధునాతన ఫేషియల్.

మైక్రోవాస్కులర్ ప్లాస్టిక్ సర్జరీతో కొత్త ఆశలు.

సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ డాక్టర్ శశికాంత్....వెల్లడి




హనుమకొండ జిల్లా (ప్రతినిధి,జూలై 14(లోకల్ గైడ్ న్యూస్):పుట్టుకతో వచ్చే లోపాలు, తీవ్రమైన గాయాలు, కాలిన గాయాలు, సంక్లిష్టమైన క్రానియోఫేషియల్ సమస్యలతో బాధపడుతున్న పిల్లల కోసం అధునాతన ఫేషియల్, మైక్రోవాస్కులర్ ప్లాస్టిక్ సర్జరీలను అందిస్తూ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ పీడియాట్రిక్ రికన్స్ట్రక్టివ్ కేర్ (పిల్లల పునర్నిర్మాణ సంరక్షణ)లో తనదైన ముద్ర వేస్తోంది. అత్యాధునిక మైక్రోసర్జికల్ విధానాలను, సమగ్రమైన మల్టీడిసిప్లినరీ కేర్ను జోడించి, ఆసుపత్రి వ్యక్తిగతీకరించిన చికిత్సను అందిస్తుంది. దీని ద్వారా శరీర అవయవాల పనితీరు రూపాన్ని మెరుగుపరచి, పిల్లలు మరింత ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో జీవించేలా సహాయపడుతుంది.అత్యంత ప్రత్యేకమైన వైద్య విధానాలలో ముఖ లోపాలను సరిదిద్దడం, గ్రహణం మొర్రి (ఎక్లెఫ్ట్) సంబంధిత లోపాలు, పుట్టుకతో వచ్చే చేతి లోపాలు, ముఖ నరాల గాయాలు, ప్రమాదాలు లేదా క్యాన్సర్ చికిత్స తర్వాత కణజాలం దెబ్బతినడం వంటి వాటికి పునర్నిర్మాణ చికిత్సలు ఉన్నాయి. అత్యాధునిక మైక్రోసర్జికల్ టెక్నాలజీని ఉపయోగించి, సర్జన్లు ఆరోగ్యకరమైన కణజాలాన్ని కచ్చితత్వంతో మార్పిడి చేసి, దీని ద్వారా పేషెంట్లు త్వరగా కోలుకునేలా, మెరుగైన పనితీరు, సహజంగా కనిపించే ఫలితాలను అందించడంతో పాటు దీర్ఘకాలిక సమస్యలను కూడా తగ్గించవచ్చు.పిల్లల్లో రికన్స్ట్రక్టివ్ అవసరాలకు ప్రత్యేక నైపుణ్యం, ఖచ్చితమైన ప్రణాళిక మరియు కరుణతో కూడిన విధానం అవసరం. అధునాతన ఫేషియల్, మైక్రోవాస్కులర్ ప్లాస్టిక్ సర్జరీ ద్వారా తినడం, మాట్లాడటం, ముఖ కవళికలు వంటి అవసరమైన విధులను పునరుద్ధరించడంతో పాటు అద్భుతమైన సౌందర్య ఫలితాలను సాధించగలం. ఆధునిక రికన్స్ట్రక్టివ్ పద్ధతులతో ముందస్తుగా చికిత్స అవసరాన్ని గుర్తించడం ద్వారా పిల్లల శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సును గణనీయంగా మెరుగుపరచవచ్చు." అని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ - ప్లాస్టిక్, కాస్మెటిక్, రికన్స్ట్రక్టివ్ & క్రానియోఫేషియల్ సర్జన్ డాక్టర్ శశికాంత్ మద్దు తెలిపారు.అధునాతన సర్జికల్ మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన రికన్స్ట్రక్టివ్ సర్జన్లు మరియు ప్రత్యేక పీడియాట్రిక్ రిహాబిలిటేషన్ సపోర్ట్, యశోద హాస్పిటల్స్ పిల్లలకు ప్రపంచ స్థాయి రికన్స్ట్రక్టివ్ కేర్ను అందించడానికి కట్టుబడి ఉంది. ఆసుపత్రి చిన్న వయసు పేషేంట్లకు, వారి కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను, సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని అందించే వినూత్న చికిత్సా ఎంపికలను అందిస్తుంది.

## యశోద గ్రూప్ గురించి

యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా ప్రపంచస్థాయి వైద్యాన్ని అందిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది. సమర్థవంతమైన నాయకత్వం మరియు బలమైన యాజమాన్యం కింద, యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా ఎదిగింది. పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా, అరుదైన మరియు క్లిష్టమైన ప్రక్రియల కోసం సైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ, యశోద గ్రూప్ ప్రతి వైద్య విభాగంలోనూ అత్యాధునిక రోగనిర్ధారణ మరియు చికిత్సా సేవలను అందిస్తోంది.హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట్ మరియు హైటెక్ సిటీలలో 4 స్వతంత్ర ఆసుపత్రులు ఉన్నాయి. వీటిలో మొత్తం 4000 బెడ్ల సామర్థ్యం ఉంది. నాణ్యత, అద్భుతమైన సేవలు మరియు పేషెంట్ల పట్ల సానుభూతిని నిరంతరం కొనసాగిస్తూ, యశోద గ్రూప్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను తక్కువ ధరలకే అందిస్తోంది. ఇందులో భాగంగానే అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సలను సైతం సామాన్యులకు అందుబాటులోకి తీసుకువస్తోంది.

# కౌలు రైతుల గుర్తింపు కాలగర్భంలో కలిసినట్లేనా...?

పెద్దారపు రమేష్, ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి....వెల్లడి



హనుమకొండ జిల్లా (ప్రతినిధి,జూలై 14(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కౌలు రైతుల పరిస్థితి మెరుగుపడుతుందని ఎంతో మంది ఆశించారు. కానీ వారి ఆశలు నెరవేరలేదు. పైగా నుంచి పోయిందో పడినట్టుగా కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్న కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడం విచారకరం. ఇది వ్యవసాయ రంగాన్ని పరోక్షంగా కార్పొరేట్ వ్యవసాయానికి అప్పగించే విధానంగా మారుతోంది.పంటల ఉత్పత్తిలో కౌలు రైతుల పాత్ర అత్యంత కీలకమని నీతి ఆయోగ్ కూడా పేర్కొంది. భూమిపై ఎలాంటి యాజమాన్య హక్కులు లేకపోయినా, కౌలు రైతుల శ్రమతోనే పంటలు పండుతున్నాయి. అయితే కౌలు పేరుతో భూ యజమానులు, అప్పుల పేరుతో వడ్డీ వ్యాపారులు, పంటల కొనుగోలు పేరుతో మధ్యవర్తులు, సరైన మార్కెట్ సౌకర్యాలు కల్పించకపోవడం, కనీస మద్దతు ధర అందించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కౌలు రైతులు బహుముఖ దోపిడీకి గురవుతున్నారు.రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉంటే, వారిలో దాదాపు 25 లక్షల మంది కౌలు రైతులే. అంటే వ్యవసాయ ఉత్పత్తిలో అత్యంత కీలకమైన వర్గం వీరే. అయినప్పటికీ, అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తిస్తామని హామీ ఇచ్చి కూడా ఆచరణలో విఫలమైంది. తెలంగాణ ఏర్పడిన 2014లో ఒక్క కౌలు రైతుకూ గుర్తింపు కార్డు ఇవ్వలేదు. 2015లో జీవో నెం. 282 ద్వారా కౌలు రైతులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించినా, కేవలం 43,500 మందికి మాత్రమే గుర్తింపు కార్డులు జారీ చేశారు. వారిలో కూడా సుమారు 8 వేల మందికి మాత్రమే రూ.26 కోట్ల పంట రుణాలు ఇచ్చి చేతులుదులుపుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కౌలు రైతుల గుర్తింపుపై ఎలాంటి పురోగతి లేదు.'బంగారు తెలంగాణ', 'ప్రజా పాలన' అంటూ గొప్పలు చెప్పుకునే పాలకులు కౌలు రైతులను గుర్తించకుండా వ్యవసాయాభివృద్ధి ఎలా సాధ్యమో సమాధానం చెప్పాలి. సన్న, చిన్న, కౌలు రైతులను ఆదుకోకుండా రైతు ఆత్మహత్యలను ఎలా అరికడతారు?స్వాతంత్ర్యం అనంతరం కౌలుదారుల హక్కుల పరిరక్షణ కోసం 1950లో రక్షిత కౌలుదారుల చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే భూస్వాముల వ్యతిరేకత, అధికార వ్యవస్థలో వారి ప్రభావం కారణంగా ఆ చట్టం సమర్థంగా అమలు కాలేదు. దీంతో కౌలుదారుల పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంది.ఈ నేపథ్యంలో 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ల్యాండ్ లైసెన్స్ కల్టివేటర్స్ యాక్ట్--2011ను తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం కౌలు రైతులకు ఎల్ఈసీ కార్డులు (రుణ) జారీ చేసి నాలుగు ప్రధాన ప్రయోజనాలు కల్పించాల్సి ఉంది. అవి-పంట రుణాలు, పంట బీమా, పంట నష్టపరిహారం, సబ్సిడీలు, ఇతర రాయితీలు. ఇందుకోసం రెవెన్యూ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించి, ఫీల్డ్ విచారణ అనంతరం గుర్తింపు కార్డులు జారీ చేయాల్సి ఉంటుంది.2012లో ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 6.85 లక్షల మంది కౌలు రైతులు దరఖాస్తు చేయగా, ఐదు లక్షల మందికి గుర్తింపు కార్డులు ఇచ్చి రూ.390 కోట్ల పంట రుణాలు అందించారు. 2013లో 4.80 లక్షల మంది దరఖాస్తు చేయగా, 3.90 లక్షల మందికి గుర్తింపు కార్డులు జారీ చేసి, వారిలో 2.30 లక్షల మందికి పునరుద్ధరణ (రెన్యూవల్) చేశారు. మొత్తం రూ.133 కోట్ల పంట రుణాలు అందించారు.చట్టం ప్రకారం ప్రతి ఏడాది మే నెలలో, ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు గ్రామసభలు నిర్వహించి కౌలు రైతులను గుర్తించాలి. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఈ ప్రక్రియ ఎక్కడా అమలు కావడం లేదు. భూ యజమాని అనుమతి అవసరం లేదని చట్టం స్పష్టంగా చెబుతున్నప్పటికీ, రెవెన్యూ అధికారులు భూ యజమానుల అభ్యంతరాలను సాకుగా చూపుతూ దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తున్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కౌలు రైతుల విషయంలో నిరాశాజనక వైఖరినే అవలంబిస్తోంది. ఎన్నికల సమయంలో కౌలు రైతులకు ఏటా రూ.15 వేలు అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడం లేదు అన్నారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు వర్తించకపోవడం అత్యంత విచారకరం.ఒకవైపు ఉత్పత్తి ఖర్చులు పెరగడం, మరోవైపు కౌలు రేట్లు అధికమవడం, ప్రకృతి వైపరీత్యాలు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయడం వంటి కారణాలతో కౌలు రైతులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారు. పంట పండించిన వచ్చిన ఆదాయం వడ్డీలకే సరిపోని పరిస్థితి నెలకొంది. దీంతో అనేక మంది అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.సమాజ శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే కౌలు రైతులు నేడు అష్టకష్టాలు పడుతున్నారు. ప్రభుత్వ గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను అధికారికంగా గుర్తించి, వారికి పంట రుణాలు, బీమా, నష్టపరిహారం, సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు. అదే వ్యవసాయ రంగానికి, రైతు కుటుంబాలకు, రాష్ట్రాభివృద్ధికి నిజమైన న్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు.

# సింగరేణి మండలం లో నియమితులైన ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు,ఆయాలకు నియామక పత్రాలు

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 14 : వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన విద్యను చిన్న వయస్సు నుంచే అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ల నియామకం ద్వారా చిన్నారుల్లో విద్యాభ్యాసం పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు వారి మానసిక, సామాజిక, భావోద్వేగ మరియు అభ్యసన వికాసానికి బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యను మరింత నాణ్యమైనదిగా తీర్చిదిద్దుతూ తెలంగాణను విద్యా రంగంలో దేశానికి ఆదర్శంగా నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు ఎమ్మెల్యే గారు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, తమ సేవల ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర రాంబాబు, సింగరేణి మండల కేంద్ర కాంగ్రెస్ మేదర లీడర్, బీసీ సెల్ నాయకులు బొర్ర రమేష్, కిసాన్ సెల్ నాయకులు కడియాల సుధాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి గారు మరియు నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# సిద్దిపేట కమిషనరేట్లో డీఐజీ సన్ప్రీత్ సింగ్ సమీక్ష.. నేర నియంత్రణపై కీలక ఆదేశాలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 14: రాజన్న జోన్-3 డీఐజీ సన్ప్రీత్ సింగ్, ఐపీఎస్ మంగళవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ను సందర్శించి శాంతిభద్రతలు, నేరాల నియంత్రణపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కమిషనరేట్కు చేరుకున్న డీఐజీకి పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ స్వాగతం పలకగా, అనంతరం గౌరవ వందనం స్వీకరించి కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు.సమీక్షా సమావేశంలో సీపీ



రష్మి పెరుమాళ్ కమిషనరేట్ పరిధిలో అమలవుతున్న ప్రత్యేక కార్యక్రమాలు, శాంతిభద్రతల పరిరక్షణ చర్యలను పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం డీఐజీ సీసీటీఎన్ఎస్ అప్గ్రేడేషన్, పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం, ఎన్డీపీఎస్ కేసులపై ప్రత్యేక నిఘా, సైబర్ నేరాల నియంత్రణ, షీ టీమ్స్ పనితీరు బలోపేతంపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.అలాగే 'మన పోలీస్--మన ఊరు', 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమాలను అభినందించిన డీఐజీ, అన్ని గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం సిద్దిపేట త్రీటౌన్ పోలీస్ స్టేషన్, పోలీస్ కన్వెన్షన్ సెంటర్ను సందర్శించిన ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్, పెట్రోలింగ్ బలోపేతంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి



## రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో పేట జిల్లా అథ్లెట్ల అసమాన ప్రతిభ






నారాయణపేట జూలై 14లోకల్ గైడ్.:రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో నారాయణపేట జిల్లా కు చెందిన అథ్లెట్స్ అసమాన ప్రతిభ చూపించివివిధ మెడల్ లు గెలుపొందారు.అండర్ 10 లో మహిత 60 ఎం ఎల్ ఎస్ లో గోల్డ్ మెడల్ సాధించింది.అండర్ 12 లో రాహుల్ 60 ఎం ఎల్ స్ లో గోల్డ్ మెడల్,300 ఎంఎల్ ఎస్ లో బ్రౌన్ మెడల్,అండర్ 16 లో పూజ 69 ఏం ఎల్ ఎస్ లో గోల్డ్ మెడల్,అండర్ 14 లో రాజేశ్వరి సిల్వర్ మెడల్,అండర్ 8 లో నిహారిక 60 ఎం ఎల్ ఎస్ లో బ్రౌన్ మెడల్,అండర్ 10లో కావ్య లాంగ్ జంప్ లో బ్రౌన్ మెడల్ సాధించి ప్రతిభ చూపారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ తెలిపారు.వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పుల్లెల గోపి చంద్,రాష్ట్ర అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కళాశాలల బంధు విజయవంతం ఏబీవీపీ




నారాయణపేట జూలై 14లోకల్ గైడ్.:అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నారాయణపేట జిల్లా,లో ఏ బి వి పి ఆధ్వర్యంలో నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతంఅయింది.ఈ సందర్భంగా కళాశాలలో ఏబీవీపీ నాయకలు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతు న్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురిం చిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబ ర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థు లను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వం లో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్న ప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయక పోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు.ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడు తున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాద న్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నా రని, నిరసన చేస్తే లాఠీ చార్జీలు చేస్తూ అక్రమ కేసు లు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చి న హామీనినిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని హెచ్చరించారు. అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణ శాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువు లకు దూరం చేస్తూ రాక్షసా నందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారుఈ కార్య క్రమంలో నారాయణపేట జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ ఇంతియా, చరణ్ రెడ్డి, మణికంఠ, అజయ్, రోహిత్, ఉదయ్, రవి తదితర కార్యకర్తలు పాల్గొని బంద్ విజయ వంతం చేశారు.

## మాగనూరులో మరో ఆధ్యా త్మిక వైభవం సంతరించు కున్న పురాతన శ్రీ పరమే శ్వర స్వామి ఆలయం



నారాయణపేట జూలై 14లోకల్ గైడ్.:మాగనూర్ మండల కేంద్రంలో శ్రీ పరమేశ్వర స్వామి ఆలయం మరో ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది.పరమశివునిపై అపారమైన భక్తి, అచంచల విశ్వాసానికి నిదర్శనంగా మాగనూరు గ్రామానికి చెందిన ఇడ్లూరు శైలజ, జైపాల్ రెడ్డి తమ స్వంత వ్యయంతో ఆలయ గోపురంపై శ్రీ గణపతి, శ్రీ శివపార్వతి సమేత కుమారస్వామి నూతన విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు సమర్పించడం నిజంగా ప్రశంసనీయం.ఇది కేవలం విగ్రహాల ఏర్పాటు మాత్రమే కాదు.దైవభక్తికి అంకితమైన వారి హృదయానికి, సనాత న ధర్మ పరిరక్షణకు వారు సమర్పించిన ఒక చిరస్థాయి సేవ అని ఆలయ కమిటీ సభ్యులు కొనియాడారు. ఇలాంటి పుణ్యకార్యాలు వ్యక్తుల పేర్లను మాత్రమే కాదు, తరతరాల పాటు వారి సేవాభావాన్ని సైతం చిరస్మరణీయంగా నిలబెడతాయి అన్నారు.జంగమ పురోహితులు ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారు జామున 4:30 గంటలకు మహాన్యాస పూర్వక అభిషేకం, అనంతరం ఉదయం 9:30 గంటలకు వేదమంత్రోచ్చారణల మధ్య నూతన విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ పవిత్ర మహోత్సవానికి గ్రామ ప్రజలు, శివభక్తులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం తీర్థప్రసా దాలను స్వీకరించి పరమ శివుని అనుగ్రహాన్ని పొందారు.దైవసేవకు దాతృత్వం తోడైతే అది మహాపుణ్యం అవుతుంది.- ఇడ్లూరు శైలజ జైపాల్ రెడ్డి చేసిన ఈ మహోన్నత సేవకు పరమశివుడు ఆయురారో గ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించి, వారి కుటుంబా న్ని నిత్యం తన కృపాకటా క్షాలతో చల్లగా కాపాడాలని మనసారా ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, కోశాధికారి కృష్ణయ్య, కార్యదర్శి భరత్ కుమార్, మాజీ సర్పంచ్ పెద్దింటి రాజు, పంజానూర్ ఆంజనేయులు,ఉజ్జల్లి కృష్ణయ్య, వర్కూర్ ఆంజనేయులు, దండు మహేష్. విష్ణు. తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షీ పులు వెంటనే విడుదల చెయ్యాలి
### ఏబీవీపీ మండల కన్వీనర్ సాయికిషోర్ గౌడ్




నారాయణ పేట జులై 14లోకల్ గైడ్.: పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు , మెస్ బిల్లుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అఖిల భారతీయ విద్యా పరిషత్ పిలుపు మేరకు మంగళవారం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భం గా సాయి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య రంగం పై దృష్టి సారించి నిరుపేద విద్యార్థుల సమస్య లు పరిష్కరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సీనియర్ నాయకు లు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు నవీన్ గౌడ్, మధు గౌడ్, మహేష్, ఆకాష్, అక్షయ్ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి.

ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటిని వెంటనే భర్తీ చేయాలి.

చలో సచివాలయానికి వెళ్తున్న విద్యార్థి--యువజన నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న చలో సచివాలయం కార్యక్రమానికి శాంతియుతంగా బయలుదేరిన వామపక్ష విద్యార్థి--యువజన సంఘాల నాయకులను నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామునే పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గాదెపాక సాయి తేజ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజులు చెల్లించలేక ఎంతోమంది విద్యార్థులు చదువులను మధ్యలోనే నిలిపివేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్య హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం బాధాకరమన్నారు.అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తూ అన్ని ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని, రాష్ట్రంలోని అన్ని ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి--యువజన నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే నిర్బంధ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.నల్గొండలో అక్రమంగా అరెస్టు చేసిన వారిలో డివైఎఫ్ఐ నల్గొండ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్, డివైఎఫ్ఐ నల్గొండ మండల కార్యదర్శి కండె యాదగిరి, కార్తీక్, రాము తదితరులు ఉన్నారని తెలిపారు.

## విద్యుత్ ప్రవేటికరణ విధానాలు మానుకోవాలి.
## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
## పి ఆర్ సి వెంటనే వేయాలి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. సంస్కరణల పేరుతో బిజెపి ప్రభుత్వం విద్యుత్తు రంగాన్ని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విధానాన్ని మానుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు.మంగళవారం ఎలక్ట్రిసిటీ ఉద్యోగ కార్మికుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఎస్ ఈ కార్యాలయం, ఎలక్ట్రిసిటీ స్టోర్ లలో ఉద్యోగ కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ 2003లో వాజ్ పాయ్ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రవేటికరణ కోసం విద్యుత్ చట్టం తెచ్చిందని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం దాన్ని వేగవంతం చేస్తూ విద్యుత్ సవరణ బిల్లు -2022 లో ప్రారంభించి ఇప్పుడు 2025 బిల్లుగా అమల్లోకి తెస్తున్నారు ఈ స్కీంను అమలు చేయడానికి ముందుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎఫ్ ఆర్ బి ఎం పరిమితిని మూడు శాతం నుండి ఐదు శాతం వరకు అనుమతిస్తామని, 50 సంవత్సరాల కాలపరిమితిలో అప్పులు ఇప్పిస్తామని వడ్డీ భారం లేకుండా కొంత తక్కువ వడ్డీ చెల్లించేలా సహకారం అందిస్తామని నమ్మబల్కుతుందని ఆరోపించారు. అలాగే విద్యుత్ సంస్థల నెట్వర్క్ నుండి ప్రైవేటు విద్యుత్ ను సరఫరా చేసేందుకు అవకాశం కల్పిస్తుంది. పంపిణీ చేస్తున్న ప్రతి యూనిట్ కు రాష్ట్ర ప్రభుత్వాలు లేదా వినియోగదారులు డబ్బులు చెల్లించాల్సిందేనని నిబంధన తీసుకొచ్చారు. ఈ చర్యలన్నీ మొత్తం విద్యుత్తు రంగం ప్రైవేటీకరణకి దారితీస్తుందని, విద్యుత్తు రంగాన్ని బలహీనపరచడం కోసం భవిష్యత్తులో కొత్త ఉద్యోగాలు లేకుండా చేస్తున్న కుట్ర అని ఆరోపించారు . ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తామని ఏప్రిల్ 17న గౌరవ ఉపముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన చర్చల్లో ఆర్థిక భారం లేని డిమాండ్స్ సిఎండితో చర్చించి పరిష్కరించుకోవాలి చెప్పిన మేరకు కార్మికులు సమ్మె విరమించారు సమ్మె విరమించి 68 రోజులైనా ఇంతవరకు ఒక్క సమస్య ప్రభుత్వం పరిష్కరించక పోవడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతన ఒప్పంద గడువు ముగిసి రెండు నెలలు దాటిన ఎటువంటి ఆలస్యం చేయకుండా 2026 పిఆర్సి నియమించి సత్వరమే వేతన ఒప్పందం అమల్లోకి వచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షనర్స్ తో కలిపి 70 వేల కుటుంబాలకు ప్రయోజనం కలిగే ఈ అంశంపై ఇతర కార్మిక సంఘాలన్నీ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు ఇంజనీర్ల తో సహా కార్మికులంతా ఐక్య పోరాటాలకు ముందుకు రావాలని అలాగే లబ్ధిదారులకు కూడా వాస్తవాలు తెలియజేసి వారిని సమీకరించి చేసి పోరాటాల ద్వారానే సంస్థను కాపాడుకోగలమని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టోర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల యాదయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు జంజరాల శ్రీనివాస్, సలివోజు సైదాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల ,నివారణకే విద్యుత్ శాఖ ప్రజాబాట.



నారాయణపేట జూలై 14: లోకల్ గైడ్, నారాయణపేట మండ లం సింగారం గ్రామంలో బుధవారం ప్రజావాట కార్యక్రమంలో నారాయణ పేట సర్కిల్ ఎస్.ఈ. డి.నవీన్ కూమార్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్తు ప్రమాదాల నివారించేందుకు ప్రభుత్వం ఈ ప్రజా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పొలాల గట్ల దగ్గర, గ్రామీణ జనావాస పరిసరాల్లో విద్యుత్ నియంత్రికలు ప్రమాదపరితంగా ఉన్న వాటిని గుర్తించి వాటికి కంచ ఏర్పాటు చేయాలని అధికా రులకు సూచించారు. విద్యుత్తు తీగలు ఎక్కడైనా లూస్ లైన్ ఉన్నట్లయితే, డ్యామేజ్ అయిన తో పోల్స్ ను సరి చేసేందుకు కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు ఎస్.ఈ. నవీన్ కుమార్ అన్నారు. చింతల్ రాయుడు దేవాలయం దారిలో ఉన్న విద్యుత్ నియంత్రిక కు కంచె ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఎస.ఈ సూచించారు. సింగారం రైతులకు విద్యుత్ పరమైన సమస్యలు ఉన్నట్లయితే గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి కి సూచించాలని గ్రామస్తులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఐ. రవీంద్ర చారీ, దేవణ్ణ, ఏ.ఎల్.ఎమ్. రామకృష్ణ, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కాలంలో పది సంవత్సరాల్లో 10,000 మంది రైతులు చనిపోయారు.

ఏకకాలంలో రుణమాఫీ అంటూ ప్రజలను మోసం చేసింది టిఆర్ఎస్ కాదా.

డిసిసి అధ్యక్షులు పున్న కైలాస నేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత విలేకర్ల సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ టిఆర్ఎస్ కాలంలో 10 సంవత్సరాలలో 10 వేల మంది రైతులు చనిపోయారని ఏకకాలంలో రుణమాఫీ అంటూ ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు.. నిరుద్యోగులను బిఆర్ఎస్ నట్టేట ముంచిందని నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు ఎందుకు ఆ నాడు పూర్తి చేయలేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో డిండి, శ్రీశైలం సొరంగం పనులు ,చర్లగౌరారం, కిష్టారంపల్లి ,బ్రాహ్మణ వెల్లం , శాలిగౌరారం ప్రాంతంలోని అసిఫ్ నగర్ కాలవను బిఆర్ఎస్ ఎందుకు పూర్తి చేయలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అసిఫ్ నగర్ కాలువ పరిధిలోని రైతాంగానికి నష్టపరిహారాన్ని అందించి, కాల్వ పనులను చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతు బాంధవుడుగా రైతులకు రైతు భరోసా ను ఏకకాలంలో అందించాలన్నారు. సన్న వడ్లకు బోనస్, 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డులు , చేనేత బీమా,200 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ లాంటి అనేక సంక్షేమ పథకాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు.పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదేనని , రైతు ప్రభుత్వం కాంగ్రెస్ అని , 2029లో సీఎంగా రేవంత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఉమ్మడిస్ జిల్లాలోని విఆర్ఎస్ నేతలు దద్దమ్మ అసమర్ధ పాలనతో జిల్లాను అభివృద్ధి చేయలేదన్నారు.కాళేశ్వరం కూలింది నిజం కాదా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడడాన్ని చూసి సభ్య సమాజం తలదించుకుంటుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నేబోయిన సుధాకర్, పిఎసిఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత ధనంజయ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు తోటకూరి పరుశరామ్, శాలిగౌరారం సర్పంచ్ శేఖర్ బాబు, ఉపసర్పంచ్ లు పాపారావు, భాషా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేష్, జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతి అంజయ్య, తిరుపారీ మల్లయ్య ,నోముల జనార్ధన్, నోముల రవి, భూపతి వెంకన్న ,జమ్మ్మా అశోక్, మంగదుడ్ల శ్రీనివాస్, పెరుమాండ్ల నరేష్, వడ్లకొండ పరమేష్, ఆకుల శీను, ఇందనూరీ శీను, రాచకొండ యాదగిరి, వేముల లక్ష్మణ్, మాచర్ల కృష్ణ, బందెల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## నీలిచిన రైళ్ల పునరుద్ధరణకు కృషి చేస్తాం
### డీఆర్ఎం డాక్టర్. గోపాలకృష్ణ




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 14 : కరోనా సమయంలో నిలిపివేసిన పలు రైళ్లను ప్రారంభించాలని డిఆర్ఎమ్ కు స్థానికులు తెలపడతో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి రైల్వే స్టేషన్ ను దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) డాక్టర్ గోపాలకృష్ణ సందర్శించారు.గతంలో నిర్విరామంగా కొనసాగిన డోర్నకల్,కొత్తగూడెం పలు రైళ్లను కరోనా సమయంలో రద్దు చేశారని, తిరిగి వాటిని ప్రారంభించాలని స్థానికులు డిఆర్ఎం కు విన్నవించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన గోపాలకృష్ణ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.అనంతరం స్టేషన్లోని పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రయాణికుల సౌకర్యాలను,అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఉన్నంతలో సౌకర్యాలను మెరుగుపరచుకోవాలని,ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలను అందించాలని రైల్వే అధికారులకు సూచించారు.తదుపరి రెండవ రైల్వే లైన్ పనులను సైతం పరిశీలించారు.

## : ప్రతి ఒక్కరు సర్ లో పాల్గొని వేగవంతం చేయాలి
## కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట జూలై 14: ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ లో పాల్గొని ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటును సురక్షితం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో కోరారు.అలాగే బి ఎల్ ఏ 2లు సహకరించి వేగవంతంవచేయాలని సూచించారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు 50 శాతం కూడా పూర్తి కాలేదని తెలుస్తోందని అన్నారు.వంద శాతం సర్ ను పూర్తి చేసేందుకు బూత్ ల వారీగా నియమించిన బిజెపి బి ఎల్ ఓ లు ఫారాలు భర్తీ చేసి సహకరించాలని కోరారు.రాష్ట్ర పార్టీ అదేశాలమేరకు ఓటర్లు తమ వివరాలను అందజేసేందుకు ఈనెల 24 వరకు గడువు ఉందని, దీనిపై ఎలాంటి అపోహలు కలగకుండా గడువుకు ముందే సంబంధిత బిఎల్ఓలు, యువత సంబంధిత ప్రజలకు సరైన అవగాహన కల్పించి ఎస్ఐఆర్ ప్రక్రియను వందశాతం విజయవంతం చేయాలని కోరారు.

# నల్గొండ ఎస్.ఈ గా బాధ్యతలు స్వీకరించిన అమరబోయిన శ్రీనివాస్ .

విద్యుత్ బిసి నాయకుల మర్యాదపూర్వక కలయిక.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ .నల్గొండ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా అమరబోయిన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ బిసి సంఘ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యుత్ బిసి రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్.ఈ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఈ అమరబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగులు మరియు సిబ్బంది రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ అంతరాయాలను తగ్గించాలని అన్నారు. ప్రజలకు, పశువులకు విద్యుత్ శాఖ కార్మికులకు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ బిసి సంఘ అధ్యక్షుడు, గంజి వెంకన్న, కార్యదర్శి ఊటుకూరి గిరి, లైజాన్ ఆఫీసర్ మధు, ఏ.ఏ.ఓ, కె బిక్షపతి,. జే.ఏ.వో, వి రవికుమార్, ఏ.డి.ఈ శంకరయ్య,. జే.ఏ.ఓ హరి ప్రసాద్, జి శ్రీనివాస్, ఏఈ, ఎస్ హరికృష్ణ, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు లో ఏఐటియుసి నల్లగొండ జిల్లా 11 మహాసభలు జయప్రదం చేయండి.

పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటాల నిర్వహించే ఏఐటియుసి నల్లగొండ జిల్లా 11 మహాసభలు ఈనెల 19వ తేదీన గుర్రంపోడ్ లో జరుగుతున్నాయనీ ఈ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారంఏఐటీయూసీ నల్లగొండ జిల్లా మహాసభల కరపత్రాలను గుర్రంపోడు లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ 107 సంవత్సరాలుగా ఈ దేశంలో కార్మికుల పక్షాన పోరాడుతున్న అతిపెద్ద కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్టగొడుతున్నారని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులని బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు. కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని కనీస వేతనాల చట్టాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుంది.ఈనెల 19వ తేదీ ఆదివారం గుర్రంపోడ్ లో జరిగే ఏఐటీయూసీ నల్గొండ జిల్లా 11 మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ మండల గౌరవ అధ్యక్షులు రేపాక లక్ష్మీపతి మండల అధ్యక్షులు ఎస్కే అమీర్ ప్రధాన కార్యదర్శి జాల పెద్ద నరసింహ, ఉపాధ్యక్షులు జాల చిన్న నరసింహ,పోలేపల్లి లింగయ్య,పోలేపల్లి లాలయ్య పగిడిమర్రి లింగయ్య ,ఎస్.కె మమ్మద్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ ఫ్లవర్ డెకరేషన్, లైటింగ్ అండ్ డీజే సౌండ్ సిస్టమ్ అసోసియేషన్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ



మేడ్చల్ జిల్లా, లోకల్ గైడ్, జూలై 14:-మేడ్చల్, కిష్టాపూర్, పూడూర్, గుండ్లపోచంపల్లి డివిజన్‌లతో పాటు పరిసర గ్రామాల ఫ్లవర్ డెకరేషన్, లైటింగ్, డీజే సౌండ్ సిస్టమ్ రంగాలకు చెందిన 43 మంది సభ్యులతో ఏర్పాటైన మేడ్చల్ ఫ్లవర్ డెకరేషన్ లైటింగ్ అండ్ డీజే సౌండ్ సిస్టమ్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నం. 1005/2025) ఆధ్వర్యంలో సభ్యులకు గుర్తింపు (ఐడీ) కార్డులను పంపిణీ చేశారు.అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణుచారి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ముదిరాజ్ సభ్యులకు ఐడీ కార్డులు అందజేసి, అసోసియేషన్ బలోపేతం, సభ్యుల ఐక్యత, వృత్తిపరమైన గుర్తింపు, ప్రభుత్వ శాఖలు మరియు ప్రజలతో సమన్వయం మరింత మెరుగుపడేందుకు ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, కౌడే మహేష్ కురుమ, అజ్మత్ ఖాన్, లింగం ముదిరాజ్, మణికంఠ గౌడ్, వంశీ, ఫెరోజ్, అంజాద్ ఖాన్, ఎండి జలాల్, హైమద్, మల్లేష్, విక్కీ, అరుణ్, శ్రీకాంత్, అఖిల్, మేదరి నరేష్, రవి తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం తపస్ జిల్లా ధర్నాలోషేర్ కృష్ణారెడ్డి




నారాయణపేట జూలై 14:అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్య లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి షేర్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వివేకానంద పార్క్ వద్ద భారీ ఎత్తున ధర్నా నిరసించారు.ఈ ధర్నా తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహా, రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించా రు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు మేనిఫె స్టోలో పొందుపరిచిన హామీ లను ప్రభుత్వంఏమాత్రం పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. పి ఆర్ సి ప్రకటించాలని, 6డిఏ లు విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలుపర చాలని, సమగ్ర శిక్ష ఉద్యో గులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కేజీబీవీలకు ఎంటిఎస్ అమలుపలుచా లని, మిగతా రాష్ట్రాలలో మాదిరి డిఎస్సీ 2003 వారికి వెంటనే పాత పెన్షన్ ఇవ్వాలని,317 జీవో బాధి తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .డీఎస్సీ 2008 స్పెషల్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని అన్నారు.ఆకర్షణీయంగా నేను సైతం ఫోటో పాయింట్ ఉపాధ్యాయ సమస్యలతో కూడిన నేను సైతం ఫోటో పాయింట్ ధర్నా స్థలం వద్ద ఏర్పాటు చేశారు.అక్కడ ఉపాధ్యాయులు ఫోటోలు దిగడానికి ఎంతో ఆసక్తికర పరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జు న్, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, సిపిఎస్ యూనియ న్ జిల్లా అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, తపస్ జిల్లా నాయకు లు, 13 మండలాల అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, అంబరీష్,సురేష్, నర్సింలు, రమేష్, వెంకటరాములు, రవీందర్, నగేష్,సురేష్ బాబు, వసంత్ కుమార్, బాబు రెడ్డి, రాఘవేంద్ర, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు శివకుమార్, రాజశేఖర్ కేజీబీవీ ఉపాధ్యాయులతో పాటుఈ ధర్నాలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు సర్ లో దరఖాస్తు చేసుకోవాలి.

సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.ఓటు హక్కు ఉన్నవాళ్ళు అందరూ ప్రస్తుతం ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో దరఖాస్తు చేసుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ , మహాత్మా గాంధీ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా( సర్ )పై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిందనీ చెప్పారు. 2002లో చేపట్టిన తరువాత మళ్ళీ ఓటర్ జాబితా సమగ్ర సవరణ ఇప్పుడు నిర్వహిస్తున్నాద నీ తెలిపారు. ప్రజాస్వామ్యానికి మూలం ఎన్నికలు. ఎన్నికలు అంటే ఓటర్లు తప్పనిసరి. అందుకే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి.ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు బీ ఎల్ వో లు ఇచ్చిన దరఖాస్తులు పూరించి ఇవ్వాలని చెప్పారు. లేదా ఆన్లైన్లో చేయాలని సూచించారు. పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్ జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం చేపట్టిందని చెప్పారు. చనిపోయిన వారి ఓట్లు తొలగిస్తారని వివరించారు. ఎన్నికల కమిషన్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు తన ప్రయత్నం చేస్తున్నదని, ఓటర్లుగా మన బాధ్యత మనం నిర్వహించాలని చెప్పారు. చదువుకున్న వారు ఆన్లైన్ లోనూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు, బీ ఎల్ వో లను సంప్రదించి అనుమానాలు నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ సమగ్ర ఓటర్ జాబితా సవరణ గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.డా. వెంకటరమణారెడ్డి, డా.ఎల్. మధు,డా.శ్రీదేవి, డా.మ్యాచెండర్, పిట్టల శంకర్, కాసుల అజయ్ కుమార్, భోనగిరి సంతోష్ కుమార్, కరింగు వెంకన్న, డా. జీ.నరసింహ, డా. సన్వేర్, డా. అనితా కుమారి, డా.సతిరెడ్డి, డా.శ్రీనివాస్, డా.షరీఫ్, డా. రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి అధికారి,...... లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మున్సిపల్ ఏఈ సతీష్ కుమార్



పెద్దపల్లి 'జూలై : 14:(లోకల్ గైడ్ )పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ాజు సతీష్ కుమార్ మంగళవారం ఉదయం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కడం జిల్లాలో సంచలనంగా మారింది. ఏసీబీ అధికారులు నిర్వహించిన ట్రాప్‌లో రూ.2 లక్షల లంచం తీసుకుంటుండగా సతీష్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో తెలుగువాడ లో యూనిట్ శ్రీశ కింద హిందూ స్మశాన వాటిక మరియు కూనారం రోడ్డు లోని స్మశాన వాటిక అభివృద్ధి పనులకు మొత్తం 12,28748 మొత్తం చేసిన పనికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ హైదరాబాద్ కు ఫైనల్ బిల్ పంపాల్సి ఉంది దానికిగాను 200,000 రూపాయల లంచం డిమాండ్ చేసినారు సదరు కాంట్రాక్ట్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా తన నివాసంలో ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు ఏసీబీ అధికారులు తన ఇంటిని సోదా చేయగా లెక్కలు చూపని డబ్బులు 32,32,900 రూపాయలు నగదు పట్టుపడ్డాయి దొరికిన డబ్బులకు ఏఈ సతీష్ కుమార్ ను వివరణ అడగగా ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో ఆ డబ్బులు ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి అప్పచెప్పారు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించి కోర్టుకు హాజరు పరిచారు ఇట్టి విషయమై వివరణ కోరగా ఏసీబీ డిఎస్పి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు బాధ్యతలు పనిచేసే ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో ఏసీబీ అధికారులు దాడులు మరింత ముమ్మరం చేసి కఠినంగా శిక్ష పడేలా చూస్తామని విలేకరుల సమావేశంలో తెలిపారు...ఈ సంఘటన పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అవినీతిపై చర్చకు దారితీసింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నారు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక




**పెద్దపల్లి , జూలై 14: (లోకల్ గైడ్ )పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-16 బాలబాలికల విభాగంలో 1 కిలోమీటర్ పరుగుపందెంలో కె. యశ్వంత్, ఎ. వైశాలి ద్వితీయ స్థానం సాధించారు. అలాగే 2 కిలోమీటర్ల పరుగుపందెంలో టి. సాయి విష్ణు, పి. ఆరాధ్య రెండో స్థానంలో నిలిచారు. అండర్-14 విభాగంలో 600 మీటర్ల పరుగుపందెంలో కె. వినూత్న ప్రథమ స్థానం, జి. చరిత ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 18వ తేదీన మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వీరు పాల్గొంటారని పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. గట్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కేరళ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీజ్జు ఎస్ నాయర్, వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్, రాజయ్య, కిరణ్, పీటీ ఉపాధ్యాయులు అజయ్, రాజుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.**

# గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 14 : వచ్చే ఏడాది జూన్, జూలై మాసాలలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర కన్సల్టెంట్ కుహూ గుప్తాతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గోదావరి పరీవాహక ప్రాంతాలైన తుంగిని, పోచంపాడ్, తడ్ పాకల్ పుష్కర ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన పనులు, కల్పించాల్సిన వసతులపై చర్చించారు. శ్రీరాంసాగర్ రిజర్వాయర్ తో కూడిన పోచంపాడ్ పుష్కరఘాట్ వద్ద పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు వీ.ఐ.పీలు, వీ.వీ.ఐ.పీలు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున వాహనాల పార్కింగ్, సరైన రోడ్డు వసతి, అత్యవసర ఎగ్జిట్ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తడ్ పాకల్, తుంగిని పుష్కరఘాట్ల వద్ద కూడా అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తేవాలన్నారు. పుష్కర ఘాట్ల వరకు అప్రోచ్ రోడ్లు, పుష్కర ఘాట్ల మరమ్మతులు వంటి పనులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నిర్దేశిత పుష్కర ఘాట్లను క్షేత్రస్థాయిలో సందర్శించి, ఇప్పటికే ఆమోదం తెలిపిన పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని, అవసరమైన కొత్త పనులను గుర్తిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇసుకను అక్రమంగా దారి మళ్లించిన మెండోరా ఆర్.ఐను సస్పెండ్ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిదో (లోకల్ గైడ్ ), జూలై 14 : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరిట ఇసుకను అక్రమంగా దారి మళ్లించాడనే ఫిర్యాదు మేరకు, మెండోరా రెవెన్యూ ఇన్స్ పెక్టర్ (ఆర్ఐ) సదానంద్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికారులు గట్టి నిఘా కొనసాగిస్తున్న విషయం విదితమే. మన ఇసుక వాహనం బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే ఇసుక తరలింపునకు అనుమతులు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మెండోరా మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ సదానంద్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరిట ఇసుక తరలింపునకు అనుమతులు పొంది, ఇసుక నిల్వలను దారి మళ్లిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. ఈ విషయమై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను సైతం అధికారులతో వాకబు చేయించగా, తమకు ఇసుక అందలేదని వెల్లడించారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, మెండోరా రెవెన్యూ ఇన్స్ పెక్టర్ సదానంద్ ను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇసుక అక్రమ దారి మళ్లింపు విషయమై పూర్తి స్థాయిలో విచారణ జరిపి సమగ్ర నివేదిక సమర్పించాలని మైనింగ్ ఏ.డీని ఆదేశించారు. ఇసుక రవాణాలో అక్రమాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం కుటుంబ నియంత్రణపై అవగాహన

ప్రణాళికాబద్ధ గర్భధారణతో తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణ: డీఎంహెచ్‌వో డా. ధనరాజ్




లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 14: కుటుంబ నియంత్రణ సేవలను సద్వినియోగం చేసుకొని ప్రతి గర్భధారణను ప్రణాళికాబద్ధంగా చేసుకోవడం ద్వారా తల్లి--శిశు ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. సి.హెచ్. ధనరాజ్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సిద్దిపేట ఐడీఓసీలోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కుటుంబ నియంత్రణ, మహిళల సాధికారత, తల్లి--శిశు ఆరోగ్యం, లింగ సమానత్వంపై ప్రజల్లో అవగాహన పెంపే లక్ష్యంగా ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిడ్డకు--బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరాల విరామం పాటించడం వల్ల తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మాతృ, శిశు




మరణాల ప్రమాదం తగ్గుతుందని వివరించారు.ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో కుటుంబ నియంత్రణకు సంబంధించిన తాత్కాలిక, శాశ్వత సేవలు, గర్భనిరోధక సాధనాలు, వైద్య సలహాలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. మీనా కుమారి తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను స్వీకరించిన అర్హులైన దంపతులను డీఎంహెచ్‌వో డా. సి.హెచ్. ధనరాజ్ జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## యూట్యూబ్‌లో బర్రెల విక్రయం పేరుతో రూ. లక్షల మోసం

గజ్వేల్ రూరల్ పోలీసులు రూరల్ సీఐ డి.రవి రాజు ఆధ్వర్యంలో ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 14: యూట్యూబ్‌లో గేదెలు, బర్రెలు అమ్ముతున్నట్లు తప్పుడు ప్రకటనలు ఇచ్చి అమాయకుల నుంచి అడ్వాన్స్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన సైబర్ నిందితుడిని గజ్వేల్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మార్కూక్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గజ్వేల్ రూరల్ సీఐ డి. రవి రాజు ఆధ్వర్యంలో ఛేదించి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, అమీన్‌పూర్‌కు చెందిన పల్లె సాయికిరణ్ "లక్ష్మీ డెయిరీ ఫార్మ్" పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తూ గేదెలు, బర్రెలు విక్రయిస్తున్నట్లు వీడియోలు పోస్టు చేసి కొనుగోలుదారుల నుంచి ముందస్తు అడ్వాన్స్ తీసుకుని పరారవుతున్నాడు. మార్కూక్ గ్రామానికి చెందిన ఓ రైతు 10 బర్రెల కోసం రూ.2.50 లక్షలు అడ్వాన్స్ చెల్లించగా, అనంతరం నిందితుడు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి మోసానికి పాల్పడ్డాడు.దర్యాప్తులో ఇదే తరహాలో నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో కూడా పలువురిని మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను గుడ్డిగా నమ్మవద్దని, విక్రేత వివరాలు పూర్తిగా ధృవీకరించిన తర్వాతే నగదు చెల్లించాలని సీఐ డి. రవి రాజు ప్రజలకు సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి లేదా ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ కె. హైమావతి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 14: జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె వైద్య సేవలు, ఓపీ నిర్వహణ, మందుల లభ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులతో మాట్లాడిన కలెక్టర్, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన వృద్ధ రోగితో మాట్లాడి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలని, అవసరమైతే జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆశ్రయించాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అనవసరంగా డబ్బులు ఖర్చు చేయవద్దని తెలిపారు.సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, పీహెచ్‌సీ పరిసరాల్లో పిచ్చిమొక్కలు తొలగించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారిని ఫోన్ ద్వారా ఆదేశించారు.

## డబుల్ ఓట్లను తొలగించాలి కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట జూలై 14లోకల్ గైడ్ :ఒక ఓటరుకు రెండు చోట్ల ఓటు ఉంటే ఒక ఓటును తీసివేయాలని, అలాగే చని పోయిన ఓటర్లను జాబితా లో నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. మంగళవారం నారాయణపేట మండలం లోని జిలాల్ పూర్, పేరపళ్ళ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో కొనసాగు తున్న ఎన్యూమరేషన్ పత్రాలు పూరించే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఓటరు జాబితాలో డబుల్ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు ఎన్ని ఉన్నాయని బీ ఎల్ వో లను అడిగి తెలుసుకున్నారు. డబుల్ ఓట్లు, చనిపోయిన వాళ్ల ఓట్లు జాబితాలో నుంచి శాశ్వతంగా తొలగించాల న్నారు. ఓటర్లు పూరించి ఇచ్చిన ఎన్యూమరేషన్ పత్రాలను వెంటనే డిజిట లైజేషన్ చేయాలని సూచిం చారు. గ్రామాలలో ఎన్యూమ రేషన్ పత్రాలు తీసుకుని, ఇంకా పూరించి ఇవ్వని ఓట ర్ల వివరాలు సేకరించి ఫాలో అప్ చేయాలన్నారు. ఒకవేళ పత్రాలు నింపడం తెలియని ఓటర్లు ఉంటే బీ ఎల్ వో లే అన్ని వివరాలతో పత్రాలు పూరించి యాప్ లో అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించా రు.

### పేరపళ్ళ పల్లె దవాఖానా తనిఖీ

పేరపళ్ళ గ్రామంలోని పల్లె దవాఖానాను కలెక్టర్ ప్రియాంక తనిఖీ చేశారు. పల్లె దవాఖానా ద్వారా గ్రామస్తులకు అందుతున్న వైద్య సేవల పై అక్కడి వైద్య సిబ్బంది తో ఆరా తీశారు. ఇన్ సీ డీ స్క్రీనింగ్ ఎలా చేస్తున్నారని, అవసరమైన మందులు ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అయితే పల్లె దవాఖానా వెనక భాగంలో నిర్మాణం పూర్తయిన సబ్ సెంటర్ భవనం తాళం వేశారని, సబ్ సెంటర్ తాళం తెరిపించి ప్రారంభించాలని గ్రామ సర్పంచి ఆంజనేయులు జిల్లా కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కు ఫోన్ చేసి సబ్ సెంటర్ ను ఎందుకు ప్రారంభించ లేదని ప్రశ్నించగా, భవనం నిర్మాణ బిల్లు ఇంకా చెల్లించాల్సి ఉందని, అందుకే ఇంకా ప్రారంభించ లేదని జవాబిచ్చారు. వీలైనంత తొందరగా బిల్లు చెల్లించి సబ్ సెంటర్ ను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీ టీ రామ కృష్ణ, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, జీ.పీ.వో లు పాల్గొన్నారు.

## రుద్రారం, భూంపల్లిలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



లోకల్ గైడ్ అక్బర్‌పేట-భూంపల్లి, జూలై 14: దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రుద్రారం, భూంపల్లి గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్ఏలు, బీఎల్‌వోలతో సమావేశమై ఎలక్టోరల్ ఫారాల నింపడం, సమర్పణ, డిజిటలైజేషన్ ప్రక్రియను సమీక్షించారు. ప్రతి అర్హ ఓటరికి అవసరమైన సహాయం అందిస్తూ ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండా శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంయుక్త శ్రీధర్, భూంపల్లి సర్పంచ్ జనారెడ్డి, సిద్ధిపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంశీ రెడ్డి, జిల్లా కార్యదర్శి సురేందర్, మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు ప్రతీప్ రెడ్డి, మాధురి, బాలరెడ్డి, కనకయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఆర్సి ప్రకటించి డిఏలు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.

తపస్ నల్గొండ జిల్లా

ధర్నాలో డిమాండ్ చేస్తున్న

అధ్యక్ష,కార్యదర్శులు

బత్తిని భాస్కర్ గౌడ్, రేణికుంట్ల రాజశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ధర్నాలో పాల్గొని మాట్లాడారు.విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, పి ఆర్ సి, 6 ణూా లు,పెండింగ్ బిల్స్ పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు సమస్యల న్యాయ పరమైన సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఉంది. పి ఆర్ సి రిపోర్టు వెంటనే తెప్పించుకుని,51/% ఫిట్మెంట్ ప్రకటన చేయాలి.ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల కు సంబందించి ఈ కుబెర్లో పేరుకు పోయిన పెన్షనర్స్ తో సహా అందరికి పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలి. భవిష్యత్ లో ఏ బిల్లు పెండింగ్ లో లేకుండా చూడాలి.6 డిఏల ప్రకటన విషయంలో గాని కదలిక లేదు.ఒక్కొక్క ఉద్యోగి ఉపాధ్యాయులు ఆర్థికంగా విషయంలో తీవ్రంగా నష్టపోతున్నారు. డిఎలు వెంటనే ప్రకటించాలి.పెన్షనర్స్ బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నారు. జాప్యం చేయకుండా వారివి క్లియర్ చేయించాలి.కేజీబీవీ, ఎస్ ఎస్ ఏ మహిళా ఉపాధ్యాయుల, సిబ్బంది సమ్మె కాలపు జీతం చెల్లిస్తూ, ఎం టి ఎస్ ను అమలు చేయాలి.మోడల్ స్కూల్ 010 పద్దు విషయంలో సత్వరం నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం తీసుకొచ్చిన 190 జీవో అమలు మిగతా డిపార్ట్మెంట్ పూర్తి చేసిన విద్యాశాఖ ఇంకా కూడా పెండింగ్లో పెట్టింది. అప్పీల్ చేసుకున్న అందరికి ఉత్తర్వులు ఇవ్వాలి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ వారికి ఓ పి ఎస్ అమలు చేయాలి.సుప్రీంకోర్టులో ప్రభుత్వం ఎస్ ఎల్ పి వెనక్కి తీసుకోవాలి.మ్యానిఫెస్టో ఉన్నా సిపిఎస్ రద్దు అంశంను పరిష్కారం కోసం ప్రత్యేకంగా చొరవ చూపి, అందరికి పాత పెన్షన్ అమలు చేయాలి.అన్ని రకాల గురుకుల ఆశ్రమ,ఎయిడెడ్ పాఠశాలల సమస్యలతో పాటు అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కమిటీని నియమించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి.ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు 40% మార్కులు అర్హత గా నిర్ణయం చేయాలి.2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి.ఆర్థిక,ఆర్థికేతరవిషయాలపై కూడా ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్రంగా విస్మరిస్తుంది.జూన్ రెండు నుంచి హెల్త్ కార్డులు అమలు చేస్తామని చెప్పి మే నెల శాలరీ లో వాటా కోత విధించడం జరిగింది.ట్రస్ట్ ఏర్పాటు అసంబద్ధంగా ఉంది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో ఉన్న అన్ని సంఘాలు ట్రస్ట్ లో ఉండాలి మార్గదర్శకాలు పూర్తి అయిన తర్వాతే వాటా కట్ చేయాలి.ప్రభుత్వ పాఠశాలల మౌలికవసతులు కల్పన జూలై మొదటి వారంలోనే గ్రాంట్స్ రిలీజ్ చేయాలి. ఉపాధ్యాయుల వార్షిక ప్రమోషన్ ట్రాన్స్ఫర్ క్యాలెండర్ను విడుదల చేయాలి.ఈ విషయాలపై సంబంధిత అధికారులకు ఎన్ని ప్రాతినిధ్యాలు చేసిన ప్రయోజనం లేదు.తమరి ద్వారా సమస్యల పరిష్కారం కు చొరవచూపాలి.సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో ధర్నా కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం ద్వారా ఈ సమస్యలు తెలియజేస్తున్నాము. సమస్యల పరిష్కారం లో చొరవ చూపకపోతే ఆగస్టు 1 రోజు రాష్ట్ర మహా ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో టి పి యు ఎస్ రాష్ట్ర బాధ్యులు ఇరుగు శ్రీరామ్,విజయ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి,జిల్లా,వివిధ మండల బాధ్యులతో పాటుగా ధర్నా కార్యక్రమానికి మద్దతుగా పెన్షనర్ల సంఘం రాష్ట్ర,జిల్లా బాధ్యులు బిక్షపతి,గణేష్,రామకృష్ణ రెడ్డి,2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి బాధ్యులు నూనెముంతల లక్ష్మీనారాయణ,దండేపల్లి లక్ష్మినారాయణ, బి సి టి యు సంఘ బాధ్యులు కొన్నె శంకర్ గౌడ్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఆధ్వర్యంలో రూ 20 వేల విలువైన నిత్యావసర వస్తువులు అందజేత



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలం బక్కచింతలపాడు గ్రామానికి చెందిన మడకం హిడమయ్య ఉపాధి నిమిత్తం పాల్వంచలో గృహ నిర్మాణ పనులకు వెళ్లగా, దురదృష్టవశాత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన రెండు కాళ్లు తీవ్రంగా కాలిపోగా, రెండు చేతులు కూడా పనిచేయని పరిస్థితికి చేరుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సభ్యులు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. దాతల సహకారంతో సుమారు రూ.20 వేల విలువైన బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, పండ్లు, దుస్తులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సేవా కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ ప్రఖండ శివరాజు కిషోర్, ఇరసవడ్ల రాము, మీసాల శ్రీనివాస్, శ్రీవాణి విద్యానికేతన్ పద్మజా మేడం, సీసీ కెమెరా శ్రీకర్, నవీన్ ఫ్యాన్సీ, ఎలక్ట్రికల్ షాప్ వెంకటరావు, గాదంశెట్టి దీప్, తోటపల్లి వంశీ, ఆశపు సాయి, పెద్దాడ సాయి, అలవాల మురళి, చింతలపూడి అశోక్ తదితర దాతలు సహకరించారు.

## రోడ్డు ప్రమాద బాధితురాలు కమటం భాగ్యను పరామర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



లోకల్ గైడ్ సిద్దిపేట జూలై 14: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎనుగుర్తి గ్రామానికి చెందిన కమటం భాగ్యను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితురాలికి ధైర్యం చెబుతూ అధైర్యపడవద్దని సూచించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి కమటం భాగ్యకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నారెడ్డితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ లో స్వీకరించిన ఫారాలను నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్ చేయాలి



లోకల్ గైడ్. కూసుమంచిఓటర్లు ఎన్యుమరేషన్ ఫామ్ లను సకాలంలో బీఎల్ఓ లకు అందజేయాలిఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఖమ్మం, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి స్వీకరించి, నిర్ణీత గడువులోగా వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో శివాలయం వీధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ, డిజిటలైజేషన్ పనుల పురోగతిని తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుత ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా వాటిని పూర్తిగా పూరింపజేసి తిరిగి స్వీకరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న ప్రాంతాల్లో అవసరమైన అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఒక కుటుంబంలో ఒకరి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ కూడా మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి తగిన ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల ఓటర్లకు బీఎల్ఓలు అవసరమైన సహకారం అందించి ఫారాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు, వాలంటీర్ల సహకారాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్యుమరేషన్ పత్రాలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు, బీఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి వంద శాతం ఫారాల పంపిణీ, సేకరణ పూర్తి చేయాలని, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజూ బీఎల్ఓల పనితీరును సమీక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ నెల 24వ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నందున, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ కాంటాక్ట్ నంబర్: 0850-6281182




నారాయణపేట జూలై 14(లోకల్ గైడ్):ప్రజల సమస్యలను తెలుసు కొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో భాగంగా నేడు ఈ నెల 15 న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం నిర్వహించబడుతుంది.ప్రజలు తమ ఫిర్యాదులు, సమస్యలు, సూచనలు మరియు అభ్యంతరాలను ఎస్పీ కార్యాలయ ఫోన్ నంబర్ 0850-6281182కు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు కాల్ చేసి నేరుగా జిల్లా ఎస్పీ కి తెలియజేయవచ్చని ఎస్పీ తెలిపారు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్వయంగా ప్రజలతో మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణ పరిష్కారానికి అవసరమైన ఆదేశాలు జారీ చేస్తారని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

## కుమ్మరిగూడెంలో అంగన్వాడి స్కూల్ కు టేబుల్ బహూకరించిన

మాజీ వార్డ్ సభ్యుడు కుమ్మరి వెంకటేష్




కొత్తూర్ జులై 14 (లోకల్ గైడ్) కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడలో అంగన్వాడి స్కూల్ కు మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి వెంకటేష్ సొంత ఖర్చులతో టేబుల్ ను అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ జయమ్మ మాట్లాడుతూ.. అడిగిన వెంటనే కాదనకుండా ఇప్పించిన మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యుడు పీర్లగూడెం శ్రీశైలం గౌడ్, నాయకులు కే అంజనేయులు, నందు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొందుర్గ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్, హరీశ్ రావుల పై తీవ్ర అభ్యంతరకరమని ఆరోపిస్తూ నిరసిస్తూ...,




లోకల్ గైడ్ న్యూస్ 14 కొందుర్గ్.. బీఆర్ఎస్ నాయకులు కొందుర్గ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ప్రజలను రెచ్చ గొట్టేలా, రాజకీయ విద్వేషాలను పెంచేలా ఉన్న ఇటువంటి వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యాఖ్యలను ఎవరూ చేయకూడదని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.కొందుర్గ్ జడ్పీటిసీ తనయుడు రామకృష్ణ గారు ,మణయ్య మాజి ఎంపిటీసీ కొందుర్గ్ , బందులాల్ గారు మాజి సర్పంచి రేగడి చిల్కమర్రి ,గొపాల్ నాయక్ మాజి సర్పంచి అయోధ్యాపుర్ తండ ,ప్రేమ్ కుమార్ మాజి సర్పంచ్ చెరుకుపల్లి ,జనార్ధన్ గౌడ్ మాజి సర్పంచి పర్వతపుర్ దర్గా రాంచెంద్రయ్య గారు ,కోరుకొండ యాదయ్య గారు ,లింగం గౌడ్ గారు ,వార్డు మెంబర్ ప్రవీణ్ తంగెళ్లపల్లి ,పర్వత పూర్ వార్డు మెంబర్ యదయ్య గారు , బిఆర్ ఎస్ యుత్ లీడర్ శ్రీకంత్ గౌడ్ గారు ,ముత్పూర్ వార్డు మెంబర్ మల్లేశ్ గారు ,టేకుల పల్లి కృష్ణయ్య గారు మాజి వార్డు మెంబర్ ముత్పూర్ రవిందర్ గారు ,బుట్ట బలరాజ్ గారు ఉమ్మెంత్యాల్ బిఆర్ ఎస్ నాయకులు శ్రీకంత్ గారు ,కార్తిక్ రెడ్డి గారు పాల్గోన్నారు ,

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## సర్ ప్రక్రియను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

-- మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ పిలుపు



లోకల్ గైడ్:ఆమనగల్లు, జూలై 14 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి అర్హులైన ఓటరు సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ కోరారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. పేరు నమోదు కాకపోయినా, వ్యక్తిగత వివరాల్లో మార్పులు, చేర్పులు లేదా తొలగింపు లు అవసరమైనా సంబంధిత దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి బీ ఎల్ ఓ లకు అందజేయాలని తెలిపారు.ప్రజలు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తులు సమర్పించి సర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని, ప్రతి పౌరుడు తన ఓటును కాపాడుకునే బాధ్యతతో ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి మానయ్య , మండల పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, మాజీ టౌన్ అధ్యక్షుడు జగన్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం, మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, కృష్ణ నాయక్, ఎంగలి ప్రసాద్, ఫరీద్, కుమార్, ధోని, శివ, సురేష్ నాయక్, శీను నాయక్, మహేష్, నాజర్, శేఖర్, కొండల్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో సెక్రటేరియట్ ముట్టడిలో తీవ్ర ఉద్రిక్తత.

ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ అరెస్ట్

ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

సర్టిఫికెట్ల కోసం ఫీజులు వసూలు చేసే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



( లోకల్ గైడ్ షాద్నగర్ )విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన 'చలో సెక్రటేరియట్' కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సచివాలయాన్ని ముట్టడించేందుకు యత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు బలవంతంగా అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం మరియు తోపులాట జరిగింది. విద్యార్థుల పక్షాన న్యాయబద్ధంగా పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్ (రూ×రాఖీ) తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ పలువురు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న క్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య అనేది విద్యార్థుల హక్కు అని, అది వ్యాపారం కాదని వారు నినదించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు విడుదల కాలేదనే సాకు చూపిస్తూ, సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల వద్ద యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని.. అలాంటి కళాశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి లోకాన్ని ఏకం చేసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## డా. మల్లు రవి జన్మదిన వేడుకలు ఘనంగా

నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో

కేక్ కటింగ్ -- ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్




ఆమనగల్లు । లోకల్ గైడ్ । జూలై 14రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్, రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం చైర్మన్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డా. మల్లు రవి జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో నిర్వహించగా, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డా. మల్లు రవి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష సేవలు అందిస్తున్న నాయకుడని కొనియాడారు. ప్రజల గొంతుకగా పార్లమెంట్‌తో పాటు అన్ని వేదికలపై ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ ప్రజానాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవాభావంతో ముందుకు సాగే డా. మల్లు రవి ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డా. మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి మానయ్య, సీనియర్ నాయకులు ధనంజయ్, జగన్, కృష్ణ నాయక్, పర్వతాలు, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం, సేవాదళ్ దశరథ్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, ఎంగల్ ప్రసాద్, పూసల సత్యం, మైసయ్య, రామకృష్ణ, అలీం, జలాల్, ఉపసర్పంచ్ విజయ్, ఉపసర్పంచ్ సురేష్, కాల మల్లయ్య, కండె సాయి, ఫరీద్, నాజర్, కొండల్ రెడ్డి, రాఘవేందర్, కుమార్ గౌడ్, హరిలాల్, సురేష్ కుమార్, శివ, బాలు, లక్ష్మణ్, నిరంజన్, వెంకటయ్య, శేఖర్, శీను, గోపాల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో సెక్రటేరియట్ ముట్టడిలో తీవ్ర ఉద్రిక్తత.

## ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ అరెస్ట్





లోకల్ గైడ్ న్యూస్ 14 కొందుర్గ్..విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన 'చలో సెక్రటేరియట్' కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సచివాలయాన్ని ముట్టడించేందుకు యత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు బలవంతంగా అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం మరియు తోపులాట జరిగింది. విద్యార్థుల పక్షాన న్యాయబద్ధంగా పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్ (రూ×రాఖీ) తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ పలువురు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న క్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య అనేది విద్యార్థుల హక్కు అని, అది వ్యాపారం కాదని వారు నినదించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు విడుదల కాలేదనే సాకు చూపిస్తూ, సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల వద్ద యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని.. అలాంటి కళాశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి లోకాన్ని ఏకం చేసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సమస్యల వలయంలో ఖమ్మం ప్రభుత్వాస్పత్రి..



లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని 1000 పడకలు పెంచాలిఆసుపత్రినిసూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావుఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై సిపిఎం సర్వే.సమస్యల వలయంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి కొటమిట్లాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు .ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి . ఈ సర్వేలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకి ఒకే ఒక ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని ,ఈ ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్, చత్తీస్గడ్, తెలంగాణ నుండి వేల సంఖ్యలో వైద్యం చేయించుకోవడానికి రోగులు వస్తున్నారని, వైద్య సదుపాయాలు సరిగా లేవని అన్నారు. ఓపీలో నిలబడి చీటీ రాయించుకోవాలని, చీటీ రాయించుకోవడానికి లైన్లో సరిపోక జనం కిక్కిరిసిపోతున్నారని అన్నారు . వెంటనే ఓపీ సెంటర్ ని పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మందుల తీసుకునే కౌంటర్ దగ్గర కూడా జనాలు చాలామంది నిలబడి ఉంటున్నారని, మందులు కౌంటర్ ను కూడా మరొకటి పెంచాలని అన్నారు. 575 పడకల ఉన్న ఈ ఆసుపత్రిని వేయి పడకలుగా పెంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలన్నారు. అంతేకాకుండా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తగ్గట్టుగా కాంట్రాక్ట్ డాక్టర్లు కాకుండా రెగ్యులర్ డాక్టర్లను నియమించాలన్నారు. అంతేకాకుండా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గైనకాలజిస్ట కొరత తీవ్రంగా ఉందని, వెంటనే డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి భవన నిర్మాణాల కోసం 300 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇప్పటికే నిర్మించిన కొత్త భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. ఇప్పుడు ఉన్న పాత ఆస్పత్రిలోనే ఓపీలను సౌకర్యవంతమైన విధిగా మార్చడానికి ఇప్పటికే సుమారు 20 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అంతేకాకుండా పాత ఆస్పత్రిని రికన్‌స్ట్ చేసి రోగులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యవంతంగా నిర్మించాలన్నారు. ఇప్పటికే 6 కోట్లకు మంజూరైన ఎమ్మారై ని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి మూలన పడేసిన స్కానింగ్ సెంటర్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మారై, స్కానింగ్ లేకపోవడం వల్ల నిరుపేదలు పరీక్షలు చేయించుకోవాలంటే వేల రూపాయల ఖర్చు అవుతున్నాయని దీంతో పేదలు ఎవరి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వాటికి మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తేవాలని కోరారు. ఆస్పత్రిలో రెగ్యులర్ గుండె సంబంధిత వ్యాధి వైద్యులు లేరని, వెంటనే రెగ్యులర్ డాక్టర్ను నియమించాలని అన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది కూడా తగినంత మంది లేరని అన్నారు. శానిటేషన్ , పారిశుద్ధ కార్మికులు తగినంత మంది లేరని, తగినంత మందిని పెంచాలని అన్నారు. ఉన్న వారికి కూడా మూడు నెలలు ఆరు నెలలు పాటు జీతాలు సరిగా ఇవ్వకపోవడంతో వారు మధ్య మధ్యలో సమ్మెలు చేస్తుండడంతో పారిశుద్ధ సమస్య తీవ్రమవుతుందన్నారు. కార్మికులను కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా సదరన్ క్యాంపు లో కూడా సౌకర్యాలు లేకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా క్యాంపులు కూడా పెంచాలని కోరారు. అలాగే కాళ్లు విరిగిన చేతులు విరిగిన ఆర్థోపెడిక్ సంబంధించి ఎక్స్ రేలు తీసి వెంటనే ఇవ్వాలని , ఎక్స్రే దగ్గర కనీసం మూడు నాలుగు గంటలు పడుతుందని, దీనివల్ల ప్రజలకి ఇబ్బంది అవుతుందని, రోగులకు ఆలస్యం కాకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు అలాగే రక్త పరీక్షలు దగ్గర కూడా చాలా ఆలస్యం అవుతుందని ,పరీక్షలు కూడా సుమారు మూడు నాలుగు గంటలు పడుతుందని రిపోర్టు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు . ఆసుపత్రిలో రోగులందరికీ నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని, వారానికి ఒకసారి నాన్ వెజ్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు మందులన్నీ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమందికి ఈ మందులు దొరకవు బయట తెచ్చుకోండి అని చెప్పి చిట్టీలు రాస్తున్నారని ఆరోపించారు .అన్ని జబ్బులకు మందులు ఆసుపత్రిలోని ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనువాసురావు, బండారు రమేష్, ఎంఏ జాబ్బర్, ఎస్కే మీరా సాహిబ్, టి విష్ణు, పి రమ్య, మెరుగు రమణా, ప్రవీణ్, మధు, ఎస్కే నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, ఎస్కే ఇమామ్, అమరావతి, కూరపాటి శ్రీను , బాగం అజితా, రాజు, సదానందం, కుటుంబరావు, పోతురాజు వెంకట్, త్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే కరువును కాళేశ్వరంతో ముడి పెడుతున్న బీఆర్ఎస్

ఎన్డిఎస్ఏ ఆదేశాల మేరకే కన్నేపల్లి పంప్ హౌస్ వద్ద నుండి నీటిని ఎత్తిపోయడం లేదు

అడుగు బొడుగు వసూళ్ల కోసమే మరో 3 నెలలు మంత్రి పదవిని కోరుతున్న హరీష్ రావు

హరీష్ రావు మంత్రిగా ఉన్న హయాంలోనే కాళేశ్వరం నిర్మాణం కుంగిపోవడం జరిగింది

మూడు బ్యారేజీలను నిర్మించి గ్యారేజీలుగా మార్చిన చరిత్ర హరీష్ రావుది

బుర్ర లేనిది సీఎంకు కాదు కేటీఆర్ కే

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆయన వరుస వైఫల్యాలే ఇందుకు నిదర్శనం

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 14 (లోకల్ గైడ్ తెలంగాణ)కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ బీ గెస్ట్ హౌస్ లోప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు.మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూకేటీఆర్ కరీంనగర్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ బురద చల్లడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి కి బుర్రలేదని కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, అసలు బుర్ర లేనిది కేటీఆర్ కే అని అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అతని వరుస వైఫల్యాలే ఇందుకు నిదర్శనమన్నారు. నాడు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కాసుల వర్షం కురిపించుకున్న బీఆర్ఎస్. నేడు అదే ప్రాజెక్టును కరువుతో మూడు పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టును బాగు చేసేందుకు మూడు మాసాల కాలం మంత్రి పదవి కావాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అతని హయాంలోనే కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణం కట్టిన నిర్మాణం కుంగిపోవడం జరిగిందన్నారు. ఇది విస్మరించి మరో సారి మంత్రి పదవి కావాలని అడగడం అడుగు.బొడుగుగా ఉన్న పెండింగ్ వసూళ్ల కోసమే అని అర్థమవుతోందని విజయరమణ రావు ఎద్దేవా చేశారు. తుమ్మడి హెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేస్తే ఎంతో ప్రయోజనంగా ఉండేదని, పంతాలకు, పట్టుదలకు, అక్రమార్జనకు పోయి గోదావరి నది మీద ప్రాజెక్టు నిర్మించారని అన్నారు. నిర్మించిన మూడేళ్లకే మూడు బ్యారేజీలు ఎందుకు గ్యారేజీలుగా మారాయో బీఆర్ఎస్ సమాధానం చెప్పడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, ఎల్ ఎం డి ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సుమారు 6 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరు అందిస్తోందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి దూర దృష్టితో అప్పట్లో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఎప్పటికీ లైఫ్ లైన్ గా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ హయంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్మించిన మూడు బ్యారేజీలు ఎందుకు కూలిపోయాయి ఇప్పటికైనా సమాధానం చెప్పాలని విజయరమణ రావు డిమాండ్ చేశారు. కన్నెపల్లి పంపు హౌస్ నుండి మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయడం వల్ల పెను ప్రమాదం పొంచి ఉందని అధికారిక ఇంజనీరింగ్ నిపుణులు పేర్కొనడం వల్లే ప్రభుత్వం తగిన విధంగా నడుచుకుంటూ ఉందని అన్నారు. రైతు సంక్షేమాన్ని పట్టించుకోని బీఆర్ఎస్ ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని మొసలి కన్నీళ్లు కారుస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఏది ఏమైనా ఎన్ డి ఎస్ ఏ తదుపరి నివేదికల ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మార్కెట్ చైర్మన్ ఆకుల నర్సయ్య, కార్పొరేటర్లు పడాల అజయ్ గౌడ్ చెల్లోజ రాజు, అజయ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాజ్యసభ ఎంపీ అల్కా గుర్జర్ కు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం

ఎస్ఐఆర్ ప్రక్రియ పర్యవేక్షణ కోసం తెలంగాణకు విచ్చేసిన బిజెపి నాయకురాలురాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన బిజెపి నాయకుల ఆత్మీయ ఆహ్వానంస్వాగత కార్యక్రమంలో పాల్గొన్న షాద్‌నగర్ బీజేపీ ఇంచార్జ్ అందె బాబన్న



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు తెలంగాణకు విచ్చేసిన రాజ్యసభ సభ్యురాలు అల్కా గుజ్జర్ కు శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ బీజేపీ ఇంచార్జ్ అందె బాబన్న శాలులతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ స్వాగత కార్యక్రమంలో పలువురు బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెహ్నుమా సెంటర్ ఎస్ ఐ ఆర్ డిస్క్ క్యాంప్ విజయవంతం

మైనార్టీ అధ్యక్షులు జనాబ్ మొహమ్మద్ రఫీ ఉద్దీన్ సాహెబ్,అఫ్నాన్ ఖలేద్




లోకల్ గైడ్ వికారాబాద్ :రెహ్నుమా సెంటర్, వికారాబాద్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహ కల్పలో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా రాజీవ్ గృహ కల్ప మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్యాంప్ ద్వారా ప్రయోజనం పొందడంతో పాటు తమ ఎస్ ఐ ఆర్ ఫారాలను కూడా నింపారు.ఈ సందర్భంగా జనాబ్ మొహమ్మద్ రఫీఉద్దీన్ సాహెబ్, అధ్యక్షులు, జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్, మాట్లాడుతూ, ఇప్పటివరకు ఎస్ ఐ ఆర్ ఫారం నింపని వారు వీలైనంత త్వరగా తమ ఫారం నింపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే గత కొన్ని రోజులుగా వికారాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేడు మస్జిద్-ఎ-కుబా సమీపంలో, అనంతరం గంగారం ప్రాంతంలో కూడా ఈ క్యాంపులు నిర్వహించబడతాయని చెప్పారు.ఈ క్యాంపుల ముఖ్య ఉద్దేశ్యం ఎస్ ఐ ఆర్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రతి ఒక్కరికీ ఈ సేవను చేరవేయడం మరియు ఎక్కువ మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం తమ వంతు కృషి చేయాలి అన్నారు.ఓటరు జాబితా సమగ్ర సవరణ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలన్నారు

## ప్రజలను మోసం చేస్తున్న బంగారం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

- అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్



లోకల్ గైడ్ తాండూరు /వికారాబాద్ జిల్లా :వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం లోని బంగారం అమ్మకాల్లో ప్రజలను మోసం చేస్తున్న బంగారం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ప్రజా సంఘం తాండూరు డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని మురుషాద్ దర్గా ప్రాంతానికి చెందిన ఎండి. టిప్పు సుల్తాన్ అనే వ్యక్తి గత మే 26న స్థానిక సరాఫ్ బజార్‌లోని 'జీపీ జువెలర్స్ దుకాణంలో మహిళలకు సంబంధించిన 3 గ్రాముల బంగారు టాప్స్ కొనుగోలు చేశారు. షాప్ యజమాని 24 క్యారెట్ల బంగారానికి ఉన్న ధరను లెక్కగట్టి, మేకింగ్ ఛార్జీలతో కలిపి మొత్తం రూ. 46,050 వసూలు చేశారు. అయితే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీఎస్టీ బిల్లు ఇవ్వకుండా, దుకాణం పేరు ఉన్న ఒక సాదా కాగితంపై బిల్లు మాత్రం '22 క్యారెట్లు' అని రాసి బాధితుడికి అప్పగించారు.అదే విదంగా తాండూరు పట్టణంలోని మహాలక్ష్మి జువెల్లర్స్, పవన్ జువెల్లర్స్ దుకాణాల్లో బంగారు కొనుగోలు చేశారు. ఇటీవల సదరు బాధితుడికి అత్యవసరంగా డబ్బులు అవసరం పడటంతో ఆ నగలని అమ్మడానికి వేరే దుకాణానికి వెళ్ళాడు. అక్కడ అది 24 క్యారెట్ల బంగారం కాదని 18 క్యారెట్లు అని తేలింది. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు హైదరాబాద్‌లోని అధికారిక గోల్డ్ టెస్టింగ్ సెంటర్‌లో ఆ నగల నాణ్యతను పరీక్షించారు.అక్కడే బాధితుడికి షాక్ తినే నిజం బయటపడింది. ఆ నగలు కేవలం 18 క్యారెట్ల ప్యూరిటీ మాత్రమే ఉన్నట్లు ల్యాబ్ నివేదిక ఇచ్చింది. ఇలా 24 క్యారెట్ల ధర వసూలు చేసి.. 20 క్యారెట్ల బంగారం ఇచ్చి తనను దారుణంగా మోసం చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మోసంపై గతంలో తాండూరు పట్టణ పోలీసు స్టేషన్ లో మే 5న, అలాగే జూన్ 24న రెండుసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఖాతాదారులను నమ్మించి, తప్పుడు ప్యూరిటీతో బంగారు నగలు విక్రయించి మోసానికి పాల్పడుతున్న జువెలరీ షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాండూరులో ఇలాంటి నకిలీ బంగారు దందా, ప్యూరిటీ మోసాలు ఎక్కువవుతున్నాయని జిల్లా కలెక్టర్,పోలీసు అధికారులు విచారణ చేపట్టి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజర్, పార్వత్ రెడ్డి, కలిమ్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలి

సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి

హర్షం వ్యక్తం చేసిన ప్రెస్ క్లబ్ కార్యవర్గం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 14: జిల్లాలో అర్హులైన జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 100 శాతం ఉచిత విద్య అందించాలని నిజామాబాదు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పంచ రెడ్డి శ్రీకాంత్, వాగ్మారే సుభాష్ లు కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణ కు ఉచిత విద్య అందించాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం కలిసి విన్నవించారు . ఈ వినతిపై స్పందించిన ఆమె జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించడం జరిగింది. కాగా సెలవు పై ఉన్న డీఈవో విధుల్లోకి వచ్చిన సందర్భంగా మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో కలిసి ఉచిత విద్యా అందించాలని విన్నవించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ స్పందిస్తూ.. ఒకటి రెండు రోజుల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందేలా చూస్తానని, ఇతర జిల్లాలలో ఉన్న ప్రొసీడింగ్ ను పరిశీలించి నిజామాబాద్ జిల్లాలో కూడా ఉచిత విద్య అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి తో పాటు ఉపాధ్యక్షులు సతీష్, కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం..



లోకల్ గైడ్. ఖమ్మం.పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేయాలి : పోలీస్ కమిషనర్ సునీల్ దత్పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేసి అభియోగపత్రాన్ని నిర్ణీత గడువులోగా న్యాయస్థానంలో సమర్పించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీస్ అధికారుల నేరసమీక్ష సమావేశం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...నేర విచారణలో నిందితులకు శిక్షల శాతం పెరగడం అత్యంత ముఖ్యమని, దీనికోసం పకడ్బందీ దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, పోలీసు-ప్రాసిక్యూషన్ సమన్వయం అవసరమన్నారు. కొత్త చట్టాల ప్రకారం నిర్ణీత గడువులోగా ట్రయల్ పూర్తి చేయాలని, సాక్షులు భయపడకుండా భరోసా కల్పిస్తూ...న్యాయస్థానానికి హాజరయ్యేలా చూడాలన్నారు.ఎన్డీపీఎస్ కేసులో న్యాయస్థానంలో నేరాన్ని రుజువు చేయడానికి ఆయా కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి / మాదకద్రవ్యాల స్వభావం, పరిమాణాన్ని శాస్త్రీయంగా నిర్ధారించే ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ నివేదిక ప్రధాన ఆధారమని అన్నారు. అదేవిదంగా జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలను అరికట్టడానికి స్పెషల్ దృష్టి పెట్టాలని, ఈగల్ బృందాలు, టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసుల సమన్వయంతో మూలలను కనిపెట్టాలని అన్నారు.వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. చోరీల నివారణకు, దొంగిలించబడిన సొత్తును బాధితులకు తిరిగి అప్పగించడానికి పోలీసులు సాంకేతికతను ఉపయోగిస్తూ రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిందితుల గుర్తింపు, రికవరీ వేగవంతం చెయాలన్నారు.విచారణలో భాగంగా ప్రతి కేసు ను సాంకేతిక ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ సాక్ష్యాలను సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తు చేపట్టాలని సూచించారు.శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేస్తూ...నేరాలు జరిగిన తరువాత స్పందించడం కంటే..ముందస్తు నివారణ చర్యలు తీసుకోవడమే సమర్థవంతమైన పోలీసింగ్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.శాంతిభద్రతలు,నేరాల ధోరణి, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లు లేదా బ్లాక్ స్పాట్‌లలో ప్రాణనష్టాన్ని నివారించడానికి రోడ్డు భద్రతా చర్యలు, ఇంజనీరింగ్ మార్పులు, కఠినమైన ట్రాఫిక్ నియంత్రణలు చాలా ముఖ్యన్నారు. ప్రమాదకర మలుపులు, కూడళ్ల వద్ద స్పష్టమైన సైన్‌బోర్డులు, బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్లు, రంబిల్ స్ట్రిప్స్, గరిష్ఠ వేగపరిమితి సూచికలు పెట్టడం, రాత్రి సమయంలో స్పష్టత కోసం సోలార్ లైట్లు, వీధి దీపాలు మెరుగుపరచడం. గుంతలను పూడ్చుడం, జారుడు రోడ్లకు తగిన గుర్తులు వేయడం వంటి చర్యలు సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేయాలని సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు వసుందర యాదవ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, ఫణిందర్,నర్సింహారావు, సర్వర్, సత్యనారాయణ, సాంబరాజు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు చెయ్యాలి

ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పరిశీలన

బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు అంకం లక్ష్మణ్....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై14(లోకల్ గైడ్ న్యూస్):ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు అంకం లక్ష్మణ్ , బి ఎల్ ఓ మణికంఠ రెడ్డి , బి ఎల్ ఎ విన్నె కోటేశ్వర్ రావు ,బి ఎల్ ఏ బోట్ల నితిన్ కుమార్,బి ఎల్ ఏ ఇమాముద్దీన్ తో కలిసి ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించడం జరిగిందని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడానికి అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు.ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే మా లక్ష్యం అని తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక

అభినందించిన ప్రిన్సిపల్ సీజ్జు ఎస్ నాయర్




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 14 (లోకల్ గైడ్ తెలంగాణ ) సుల్తానాబాద్ లో పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ పోటీలుజరిగినాయి.అందులో అండర్ 16 బాలబాలికల విభాగంలో 1 కిలోమీటర్లపరుగుపందంలో కె యశ్వంత్,ఎ వైశాలి రెండవ స్థానం ,రెండు కిలో మీటర్ల పరుగులో టి సాయి విష్ణు,పి ఆరాధ్య,రెండవ స్థానం, అండర్ 14 విభాగంలో 600 మీటర్ల పరుగులో,మొదటి స్థానం,కె. వినూత్న,రెండవ స్థానం జి చరిత, సాధించారు.వీరు నెల 18 వ తేదీన మెదక్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. అని పెద్దపల్లి అథ్లెటిక్స్ సెక్రటరీ కె గట్టయ్య తెలిపారు. వీరిని కేరళ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీజ్జు ఎస్ నాయర్,వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్ రాజయ్య, కిరణ్ పిటీలు అజయ్ ,రాజు ఉపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా విద్యాధికారికి వినతి పత్రం




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 14: ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు పీజు లో 100% రాయితీ ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి మంగళవారం వినతి పత్రం అందచేశారు. ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారు. ఇంతటి కీలకపాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో, తమ కుటుంబాలను పోషిస్తున్నారని కావున జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులో 100% రాయితీ కల్పించాలని టిడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ కు అందజేసిన పత్రంలో విన్నవించారు. ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా విలేకరులు పనిచేస్తుంటారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరింపజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాంటి జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. కావున ప్రైవేట్ విద్యా సంస్థలలో, కార్పోరేట్ స్కూళ్ళలో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 100% రాయితీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాంచందర్, జిల్లా నాయకులు మధు, అనిత, ప్రవీణ్, అఖిల్, రాజు, కృష్ణ, రాజేందర్, శ్రీకాంత్ గౌడ్, సురేష్, లక్ష్మణ్, ఆనంద్, లక్ష్మణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

ప్రభుత్వ క్రీడా పాఠశాల, జేఎన్ఎస్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై14(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,విద్య, క్రీడలు రెండింటిలోనూ రాణించేలా విద్యార్థులు ఎదగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.మంగళవారం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో యువజన సేవలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ క్రీడా పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, క్రీడా శిక్షణ, మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నాలుగో, ఐదో తరగతి విద్యార్థులతో ఆంగ్ల, తెలుగు పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని కలెక్టర్ పరిశీలించారు. జాతీయ జెండా విశిష్టత, అశోక ధర్మచక్రం ప్రాధాన్యతపై విద్యార్థులు తెలిపిన సమాధానాలను అభినందించారు.విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు వారి సహజ ప్రతిభను గుర్తించి, ఆయా క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను, కోచ్‌లకు సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా శిక్షణ అందించడం ఎంతో అవసరమన్నారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం నాణ్యత, వసతి, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చి ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డికి ఆదేశించారు.అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, భోజనశాల, వంటశాల, వసతి గృహాలు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా నాలుగో తరగతి విద్యార్థులకు కలెక్టర్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి, బాగా చదువుకోవడంతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు.అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని జిమ్ హాల్, ఇండోర్ స్టేడియం, ఇతర క్రీడా మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఇండోర్ స్టేడియంలో సుమారు రూ.70 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై యువజన సేవలు మరియు క్రీడల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

అనంతరం జిల్లా యువజన సేవలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్ను కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును సమీక్షించారు. స్విమ్మింగ్ పూల్, వాటర్ పైప్‌లైన్ వ్యవస్థ, జిమ్ సెంటర్, ఇతర మరమ్మత్తు మరియు అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా స్విమ్మింగ్ పూల్‌లో జరుగుతున్న మరమ్మత్తు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు, క్రీడాకారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్విమ్మింగ్ పూల్ సేవలను వినియోగించుకునేలా అవసరమైన అన్ని పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.స్విమ్మింగ్ పూల్ నిర్వహణలో ఎలాంటి అంతరాయం లేకుండా నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించాలని సూచించారు. నిర్వహణలో లోపాలు తలెత్తకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని, తరచూ మరమ్మత్తులు అవసరం లేకుండా శాశ్వత పరిష్కారాలతో నిర్వహణ చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వహణ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకొని, అవసరమైతే సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ప్రశాంత్, జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాధవి, రవికుమార్, డీఈ రాజ్‌కుమార్, యువజన సేవలు మరియు క్రీడల శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో బ్యాంకు మేనేజరులు, అధికారులతో భద్రతా చర్యలపై అవగాహన సమావేశం




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 14 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రంజిత్ రావు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణ పరిధిలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో భద్రతా ఏర్పాట్లు (సేఫ్టీ ఫీచర్స్ ) బ్యాంకుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అవగాహన సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భంగా బ్యాంకుల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు, స్ట్రాంగ్ రూమ్ భద్రత, ఫైర్ సేఫ్టీ పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, నగదు రవాణా సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి అంశాలపై బ్యాంకు మేనేజర్లకు పలు సూచనలు చేశారు.అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఖాతాదారులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని, బ్యాంకు భద్రతకు సంబంధించిన అన్ని ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ రంజిత్ రావు, ఎస్ఐ చంద్రకుమార్, పోలీసు సిబ్బంది సుల్తానాబాద్ పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు , అధికారులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు:

- మా వ్యాపారాల ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు మానుకోవాలి.
- అవాస్తవ ప్రచారం కొనసాగితే దుకాణాలు మూసివేసి నిరసనకు దిగుతాం.
- విలేకరుల సమావేశంలో తాండూర్ స్వర్ణకారులు.




లోకల్ గైడ్/తాండూర్.తమపై కక్ష గట్టి కొంతమంది తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తాండూర్ స్వర్ణకారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు,పట్టణంలోని జీపీ జ్యువెలర్స్, పవన్ జ్యువెలర్స్, మహాలక్ష్మి జ్యువెలర్స్ యజమానులు మంగళవారం విలేకరుల సమావేశం సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలను వెల్లడించారు. టిప్పు అనే వ్యక్తి తమపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తాండూర్ పోలీస్ స్టేషన్‌లో తమపై ఫిర్యాదు చేస్తూ, 24 క్యారెట్ల బంగారం పేరుతో 20 క్యారెట్ల బంగారం విక్రయించారని ఆరోపించడం వాస్తవాలకు విరుద్ధమని పేర్కొన్నారు.నగల తయారీలో వినియోగించే బంగారం స్వభావం, ప్రమాణాల ప్రకారం ఆభరణాలు సాధారణంగా 18 లేదా 20 క్యారెట్లలోనే తయారవుతాయని, ఈ విషయం వ్యాపారంలో సాధారణమైనదేనని వివరించారు. అలాంటి అంశాలను తప్పుగా ప్రచారం చేసి ప్రజల్లో అపోహలు సృష్టించడం వల్ల తమ వ్యాపారాల ప్రతిష్ఠకు నష్టం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.తాము ఎన్నో సంవత్సరాలుగా విశ్వాసంతో నగల వ్యాపారం నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు ఇలాంటి ఆరోపణలు ఎదురుకాలేదని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తమ పరువు ప్రతిష్ఠలను దెబ్బతీయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.ఈ వ్యవహారంపై తాము కూడా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ)కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోపణలు, అవాస్తవ ప్రచారం కొనసాగితే దుకాణాలు మూసివేసి నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో సంబంధిత జ్యువెలరీ దుకాణాల యజమానులు, స్వర్ణకారులు పాల్గొన్నారు.

## పరిశుభ్ర జవహర్‌నగర్ దిశగా కీలక అడుగులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 14:- జవహర్‌నగర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత శాస్త్రీయంగా తీర్చిదిద్దడం, ల్యాండ్‌ఫిల్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడం, వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్ పనితీరును సమీక్షించడం, కాలుష్యం, దుర్వాసన నియంత్రణతో పాటు స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే చర్యలకు కార్యాచరణ రూపొందించేందుకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎంఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కలెక్టర్, ఐఐటీ బాంబే, జే-పాల్, రెయిన్‌బో హోమ్స్, ఏఆర్ఎల్ నిపుణుల బృందాలు పాల్గొని వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్, ల్యాండ్‌ఫిల్ ప్రాంతం, సమీప కాలనీలను పరిశీలించాయి. వ్యర్థాల మూలస్థాయి వర్గీకరణ, శాస్త్రీయ ప్రాసెసింగ్, బయోగ్యాస్ ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు, విద్య, జీవనోపాధి అవకాశాల కల్పనపై సమగ్ర కార్యాచరణకు అధికారులు దిశానిర్దేశం చేశారు.

## కేజీబీవీల్లో నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి కల్పించాలి: కలెక్టర్ హైమావతి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 14: జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పెషల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించిన ఆమె మధ్యాహ్న భోజన నాణ్యత, స్టాక్ రిజిస్టర్, వసతి సదుపాయాలను పరిశీలించారు.అన్నం, పప్పు, రసం, గుడ్డు, పెరుగును తనిఖీ చేసిన కలెక్టర్ పప్పు నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థినులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని హెచ్చరించారు. ఆహార పదార్థాల వినియోగ వివరాలను హాజరు ప్రకారం వెంటనే స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని, నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.విద్యాలయంలో బాత్రూమ్ మరమ్మతులు, గ్యాస్ కొరత, విద్యుత్ సమస్య, కోతుల బెడద వంటి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి విద్యుత్ శాఖ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడగా, చెట్ల కొమ్మలను తొలగించి కోతుల బెడద నివారించాలని సూచించారు.తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్న విద్యార్థినులకు భరోసా కల్పిస్తూ, చదువు, భోజనం, వసతి విషయంలో ఎలాంటి లోటు లేకుండా బాధ్యతగా వ్యవహరించాలని స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.

## డైట్ లో స్పాట్ అడ్మిషన్లు విద్యార్థులు వినియోగించుకోవాలి

## జిల్లా విద్య అధికారి డైట్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఘని



లోకల్ గైడ్, వికారాబాద్ :ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ డైట్ వికారాబాద్ కళాశాలలో మరియు ప్రైవేట్ డీఈడీ కళాశాలల్లో భర్తీ కాకుండా మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ ల ద్వారా ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వికారాబాద్ డైట్ ప్రిన్సిపాల్ శ్రీ.అబ్దుల్ ఘని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీసెట్-2026 లో క్వాలిఫై అయిన అభ్యర్థులు డీఎల్ఈడీ, కోర్సులలో నిబంధనల ప్రకారం అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. ఈనెల 16-07-2026 మరియు 17-07-2026 మధ్యాహ్నం సమయం 2 గంటలవరకు వికారాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాలలో నిర్వహిస్తారు. అలాగే ప్రైవేట్ డీఈడీ కళాశాలల్లో భర్తీ చేయుటకు 18-07-2026 నుండి 21-07-2026 మధ్యాహ్నం 2 గంటల వరకు సమయంవరకు ప్రైవేట్ డీఈడీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఖాళీల వివరాలు డీసెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వివరాల కొరకు7780740880 సంప్రదించాలన్నారు.

## కాగ్న వాగును దోచేస్తున్నారు.

- రోజురోజుకూ పెరుగుతున్న ఇసుక రవాణాపై స్థానికుల ఆందోళన.
- అనుమతులు లేకుండా యదేచ్ఛగా ఇసుక తరలింపు.
- ప్రశ్నించిన విలేకరులపై దురుసు ప్రవర్తన.
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజల డిమాండ్.



లోకల్ గైడ్/ తాండూర్:తాండూర్ పట్టణ పరిధిలోని కాగ్న వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది మాఫియా ఇసుక తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజురోజుకూ ఇసుక ట్రాక్టర్ల రాకపోకలు పెరుగుతున్నాయని, దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ... పగలు, రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా జరుగుతోందని, సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.ఈ వ్యవహారంపై సమాచారం సేకరించేందుకు వెళ్లిన విలేకరులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు.కాగ్న వాగులో ఇసుక తవ్వకాలు, చట్టబద్ధంగా జరుగుతున్నాయా లేదా అనే అంశంపై గనులు, రెవెన్యూ, పోలీసు శాఖలు సంయుక్తంగా విచారణ చేపట్టి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఐతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## గ్రామపంచాయతీ విద్యుత్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయడం మానుకోవాలి

సర్పంచ్ , గ్రామ కార్యదర్శులు లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి నిధులు విడుదల చేసి... గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు ప్రతి పంచాయతీకి 50 లక్షలు విడుదల చేయాలి

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ

ఖమ్మం జిల్లా నాయకులు భుక్య శివా నాయక్ డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 14 : గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి ఆరు నెలలు కావస్తున్నది . ఆ గ్రామ పంచాయతీలలో సర్పంచులుగా గెలిచిన మేము అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నెలవారీగా పంపించాల్సిన నిధులను ఒక్క రూపాయి కూడా పంపిణీ చేయలేదు. అలాగే గ్రామపంచాయతీలలో వసూలు చేసిన ఇంటి పన్నులు, నీటి పన్నుల డబ్బులు గ్రామపంచాయతీ అకౌంట్లో జమ చేయించడం జరిగినది. అట్టి డబ్బులను గ్రామపంచాయతీ అవసరాల రీత్యా విడిపించాలని అనుకుంటే ఆ ఎకౌంట్లో ను సీజింగ్ లో పెట్టి ఉన్నందున ఒక రూపాయి కూడా విడిపించుకునే పరిస్థితి లేదు. గ్రామ పంచాయతీలలో ఏ పనులు చేయాలన్నను నిధులు లేక, పనులు చేయలేని పరిస్థితి ఉండగా మరోవైపున ఎంపీ ఓలు, ఇంకా పై అధికారులు అందరూ కలిసి గ్రామ పంచాయితీల విద్యుత్ బిల్లులు చెల్లించాలని హుకుం జారీ చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులపై, సర్పంచులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఒక దిక్కు పంచాయతీలో నిధులు లేకుంటే విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేయడం విడ్డూరంగా ఉన్నది. ఇప్పటికైనను రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అప్పటివరకు విద్యుత్ బిల్లులు కట్టాలని ఎం పీ ఓల ద్వారా ఒత్తిడి చేసే విధానాన్ని మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## రామంతాపూర్ పెద్దచెరువు ఆక్రమణల తొలగింపు 2180 గజాల మేర చెరువు పరిధిలోకి తెచ్చిన హైడ్రా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 14:- ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ పెద్ద చెరువు ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. రామంతాపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ విస్తీర్ణం 30 ఎకరాలు కాగా.. 16 ఎకరాల వరకూ కబ్జాకు గురైంది. ఇందులో 12 ఎకరాల్లో శాశ్వత కట్టడాలు వచ్చాయి. వీటి జోలికి వెళ్లకుండా మరో 4 ఎకరాల మేర తాత్కాలిక షెడ్డులు, గుడిసెలుంటే వారికి డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరుకు హైడ్రా సిఫార్సు చేసింది. ఇలా మొత్తం 18 ఎకరాల మేర చెరువును అభివృద్ధి చేస్తున్న క్రమంలో 1900 గజాల మేర జీ ప్లస్ 2 నిర్మాణంలో ఉన్న వాణిజ్య భవనంతో పాటు.. 280 గజాల మేర ఉన్న ఆటో గ్యారేజీని కూడా హైడ్రా మంగళవారం తొలగించింది.వర్షాకాలం చెరువు నిండితే గుడిసెలు మునిగిపోయేవి. అక్కడ నివసిస్తున్న వారు ప్రతి ఏటా చాలా అవస్థలు పడుతుండేవారు. చెత్త సేకరణతో పాటు.. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మంజూరీకి హైడ్రా సిఫార్సు చేయగా.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన విషయం విదితమే. ప్రభుత్వం కూడా కేటాయింపులో ప్రాధాన్యం ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంది.దాదాపు రూ.19 కోట్లతో రామంతాపూర్ పెద్దచెరువును అభివృద్ధి చేస్తున్న క్రమంలో ఎఫ్‌టీఎల్ విస్తరణ పనులకు ఆటంకాలు తొలగాయి. రామంతాపూర్ చెరువు అభివృద్ధి పనుల్లో ఎలివేషన్‌కు ఈ ఆక్రమణలు తొలగింపు ఉపయోగపడనుంది.



## నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా లక్ష్యం - ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్.

శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో డ్రైనేజీ లైన్ నిర్మాణంతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కానుంది.

ాలనీలో డ్రైనేజి సమస్య కోసం స్థానికులు పలుమార్లు నా దృష్టికి తెచ్చారు.

తానే స్వయంగా ఈ సమస్యను చూసి డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాను - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. భవిష్యత్తులో ఏ సమస్య ఉన్న వాటిని పరిష్కరించేందుకు నేనెప్పుడూ సిద్ధం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ.



లోకల్ గైడ్ రాజేంద్రనగర్ : నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ తన లక్ష్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం శివరాం పల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీలో రూ. 23.5 లక్షలతో చేపట్టే డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఇక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులను చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను కూడా అర్హులైన పేదలందరికీ అందించడం జరుగుతుందన్నారు. శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు తన దృష్టికి తేవడంతో వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి ఈ డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటుకు నిధులను మంజూరు చేయించానన్నారు. అయితే ఈ డ్రైనేజీ సమస్యపై స్థానికులు ఎంతో పట్టుదలతో కృషి చేస్తూ తన దృష్టికి తెచ్చారన్నారు. వెంటనే అధికారులతో మాట్లాడి వీరైన్ని సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించడంతో అధికారులు ఎట్టకేలకు సమస్య పరిష్కారానికి ప్రణాళికను సిద్ధం చేసి తనకు తెలపడంతో అందుకు తగినన్ని నిధులు మంజూరు చేయించానని




తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కాలనీలో ఏ సమస్య ఉన్న వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులు కూడా వీకర్ సెక్షన్ కాలనీలో ఏ సమస్య ఉన్నా వాటి పరిష్కారానికి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానికులు విద్యుత్ దీపాలు, విద్యుత్ స్తంభాలు, మరో రెండు చోట్ల సీసీ రోడ్డు నిర్మించాల్సి ఉందని తెలిపారు. వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం జవహర్ అలీ, మేనేజర్ వెంకటేష్ గౌడ్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్, కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రవణ్ కుమార్, స్థానిక నాయకులు డి రమేష్, శివ కుమార్, పురుషోత్తం, హనుమంత్ రెడ్డి, స్థానికులు బాలు, తరమహారాజ్, శ్యామ్, అనీల్, ప్రసాద్, తిమ్మన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యపురిలో ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 14:-మేడ్చల్--మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సరూర్‌నగర్ సర్కిల్-12 పరిధిలోని చైతన్యపురి వార్డులో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. న్యూ మారుతీ నగర్, ఫణిగిరి కాలనీ, లక్ష్మీ నరసింహ కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణ, పౌర మౌలిక సదుపాయాలు, మున్సిపల్ నిబంధనల అమలును పరిశీలించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.రోడ్లపై, రోడ్డు మార్జిన్ల వద్ద నేలపై పరచి ఉన్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి, మార్జిన్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను (సీ అండ్ డీ వేస్ట్) తొలగించి, అధీకృత చెల్లింపు విధానం ద్వారా రామ్కీ సంస్థకు అప్పగించేలా ఆస్తి యజమానులకు సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ట్రేడ్ లైసెన్స్‌ల రెన్యువల్ ప్రక్రియను వేగవంతం చేసి నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని, ప్లాంటర్ బాక్సుల్లో ఆరోగ్యవంతమైన మొక్కలను నిర్వహించడంతో పాటు నిర్లక్ష్యానికి గురైన ప్లాంటర్ బాక్సులను తొలగించాలని సూచించారు.పరిశుభ్రమైన, సురక్షితమైన, హరిత నగర నిర్మాణమే లక్ష్యంగా ఎంఎంసీ క్షేత్రస్థాయి తనిఖీలు, తక్షణ చర్యలు నిరంతరం కొనసాగిస్తోందని కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.

## ప్రజలకు మరింత చేరువ కావడమే మన ఊరూ..మన పోలీస్ లక్ష్యం: సీఐ శివశంకర్




నారాయణపేట జూలై 14 లోకల్ గైడ్,: ప్రజలకు మరింత చేరువ కావడం కోసమే మన ఊరూ...మన పోలీస్ లక్ష్యం అని నారాయణపేట సి ఐ.శివ శంకర్ అన్నారు. మంగళవారం నారాయణపేట మండలం సింగారం గ్రామంలో త్వరలో ప్రారంభం కానున్న "మన ఊరు -- మన పోలీస్" కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పోలీస్ వాల్ ఏర్పాటు చేసి ప్రజలకు పోలీసు శాఖ అందించే సేవలు, అత్య వసర సంప్రదింపు నంబర్లు, ఫిర్యాదుల పెట్టే ద్వారా ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు సైబర్ నేరాల నుండి జాగ్రత్త మరియు ప్రజా భద్రతకు సంబంధించిన అవగాహన సమాచారాన్ని అందుబాటు లో ఉంచారు.ఈ సందర్భంగా నారాయణపేట సీఐ శివశంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు గ్రామస్థులతో సమావేశమై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, "మన ఊరు -- మన పోలీస్" కార్యక్రమం ద్వారా పోలీసు--ప్రజల మధ్య మరింత సాన్నిహిత్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.అలాగే ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తం గా ఉండాలని, గుర్తు తెలియ ని ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. గ్రామాల్లో నేరాల నియంత్రణకు ప్రతి వీధి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు.డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని, వాటి వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం ఉంటుందని తెలిపారు. సోషల్ మీడియా లో రెచ్చగొట్టే, అసత్య ప్రచా రం చేసే లేదా చట్ట విరుద్ధ మైన పోస్టులు చేయరాదని, అలాంటి చర్యలపై చట్టప రమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సోదరభావంతో జీవిస్తూ చిన్నచిన్న వివాదాలను పెద్ద సమస్యలుగా మార్చకుండా పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని, ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టగ లమని, గ్రామ భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పోలీసులకు అవసరమైన సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతిని ధులు, యువకులు, మహిళలు, గ్రామస్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొందుర్గ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్, హరీశ్ రావుల పై తీవ్ర అభ్యంతరకరమని ఆరోపిస్తూ నిరసిస్తూ...,



లోకల్ గైడ్ న్యూస్ 14 కొందుర్గ్.. బీఆర్ఎస్ నాయకులు కొందుర్గ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ప్రజలను రెచ్చగొట్టేలా, రాజకీయ విద్వేషాలను పెంచేలా ఉన్న ఇటువంటి వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యాఖ్యలను ఎవరూ చేయకూడదని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.కొందుర్గ్ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ గారు ,మణయ్య మాజి ఎంపిటీసీ కొందుర్గ్ , బందులాల్ గారు మాజి సర్పంచి రేగడి చిల్కమర్రి ,గొపాల్ నాయక్ మాజి సర్పంచి అయోధ్యాపుర్ తండ ,ప్రేమ్ కుమార్ మాజి సర్పంచ్ చెరుకుపల్లి ,జనార్ధన్ గౌడ్ మాజి సర్పంచి పర్వతపుర్ దర్గా రాంచెంద్రయ్య గారు ,కోరుకొండ యాదయ్య గారు ,లింగం గౌడ్ గారు ,వార్డు మెంబర్ ప్రవీణ్ తంగెళ్లపల్లి ,పర్వత పూర్ వార్డు మెంబర్ యదయ్య గారు , బిఆర్ ఎస్ యుత్ లీడర్ శ్రీకంత్ గౌడ్ గారు ,ముత్పూర్ వార్డు మెంబర్ మల్లేశ్ గారు ,టేకుల పల్లి కృష్ణయ్య గారు మాజి వార్డు మెంబర్ ముత్పూర్ రవిందర్ గారు ,బుట్ట బలరాజ్ గారు ఉమ్మెంత్యాల్ బిఆర్ ఎస్ నాయకులు శ్రీకంత్ గారు ,కార్తిక్ రెడ్డి గారు పాల్గోన్నారు ,

## సిద్దిపేట లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చెయ్యాలి

ఎస్ఐఆర్ ప్రక్రియను త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలి: కలెక్టర్ హైమావతి

లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 14: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే నిర్మించిన రెండు పడకగదుల ఇళ్లలో విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ ఏఈలకు ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై మండలాల వారీగా సమీక్షించిన కలెక్టర్, గ్రామాలు, మున్సిపాలిటీలలో ఇంటింటి నుంచి ఎస్ఐఆర్ ఫారాలను సేకరించి వెంటనే డిజిటలైజేషన్ పూర్తి చేయాలని సూచించారు. బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, వార్డు నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఒక్క అర్హ ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు కాకుండా అత్యంత పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.

## కుమ్మరిగూడెంలో అంగన్వాడి స్కూల్ కు టేబుల్ బహుకరించిన

మాజీ వార్డ్ సభ్యుడు కుమ్మరి వెంకటేష్



కొత్తూర్ జులై 14 (లోకల్ గైడ్) కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడలో అంగన్వాడి స్కూల్ కు మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి వెంకటేష్ సొంత ఖర్చులతో టేబుల్ ను అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ జయమ్మ మాట్లాడుతూ.. అడిగిన వెంటనే కాదనకుండా ఇప్పించిన మాజీ వార్డు సభ్యుడు కుమ్మరి వెంకటేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యుడు పీర్లగూడెం శ్రీశైలం గౌడ్, నాయకులు కే అంజనేయులు, నందు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నివాసం లేదని ఎన్యూమరేషన్ నిరాకరణ



కొత్తూర్ జులై 14 (లోకల్ గైడ్)ఇల్లు లేదనే సాకుతో ఓటర్లకు ఎనుమరేషన్ పత్రాలను పంపిణీ చేసేందుకు బిఎల్వోలు నిరాకరించిన సంఘటన కొత్తూరు పురపాలక కేంద్రంలో వెలుగు చూసింది. పదవ వార్డులోని ఓ అద్దె ఇంటిలో నివాసం ఉంటున్న అమర్నాథ్ రెడ్డి మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నాడు. పిల్లల చదువుల కోసం ఏడాది క్రితం షాద్నగర్కు మకాం మార్చాడు. కానీ, కొత్తూరులోనే తన ఓటు ఉండాలని నిర్ణయించుకున్నాడు. బిఎల్ఓను కలిసి తన పేరుతో వచ్చిన ఎన్యూమరేషన్ పత్రాన్ని ఇవ్వాలని కోరగా.. ఆమె స్థానికంగా ఇల్లు లేదని తిరస్కరించారు. విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, భారాస నేత శివ చారి అధికారులను నిలదీశారు. దీంతో కొత్తూరు ఇన్చార్జి తహసిల్దార్ సైదులతో ఫోన్లో మాట్లాడారు. మొదట బిఎల్ఓ నిర్ణయాన్ని సమర్థించిన తహసిల్దార్ అనంతరం.. ఆర్డిఓతో చర్చించి తదుపరి నిర్ణయం వెల్లడిస్తానని పేర్కొన్నారూ. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కొందరు నాయకుల కనుసన్నల్లో బిఎల్వోలు పనిచేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడైనా ఒక చోట మాత్రమే ఓటు హక్కు కలిగి ఉండే హక్కు పౌరులకు ఉందని వారు వివరించారు. పత్రాలు ఇవ్వకుండా నిరాకరించే అధికారం బిఎల్వోలకు లేదని, ఇది భారత ఎన్నికల, ప్రజా ప్రాతినిధ్య చట్టంకు విరుద్ధమని వివరించారు. ఇలా ఇల్లు లేని వారి ఓట్లను తొలగించుకుంటూ పోతే కొత్తూరులో ఒక్క వార్డుకు సరిపడా ఓటర్లు కూడా మిగలరని వారు ఎద్దేవ చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ముఖ్యమంత్రి మాటలు

బిఆర్ఎస్ నేతల ఆగ్రహం..



నందిగాం జులై 14 ( లోకల్ గ్రైడ్)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులు, రైతులను ఉద్దేశించి హింసను, ఆత్మహత్యలను ప్రేరేపించేలా మాట్లాడినందుకు గాను సీఎంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నందిగామ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈనెల 11న హైదరాబాదులోనీ మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన అధికారిక మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. సీఎం వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థులు,రైతులను ఉద్దేశించి హింసను ప్రేరేపించేలా ఉన్నాయన్నారు.ఆత్మహత్యలకు ఉసిగొల్పేలా అత్యంత వివాదాస్పద,ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గాను భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 2023 కింద సీఎంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వారు తెలిపారు.రాష్ట్రంలో రాబోయే సూపర్ ఎల్ నినో కరవు పరిస్థితులపై ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేస్తోందని ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు సీఎం బహిరంగంగా సమాధానం ఇస్తూ..ఈ కరవు సమస్య తీరాలంటే ప్రతిపక్ష నాయకులు కే చంద్రశేఖర్ రావు,తన్నీరు హరీష్ రావు, కేసీఆర్ కుటుంబ సభ్యులు, రైతుల రక్తాన్ని తెలంగాణ పొలాల్లో చిందించడానికి కూడా నేను సిద్ధమే'అని వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు.ప్రతిపక్ష నాయకులు తమ ఒంటికి బండరాయి కట్టుకుని కాళేశ్వరం ప్రాజెక్టులో దూకి చావాలి.అప్పుడే తెలంగాణకు వీరి నుండి శాశ్వతంగా విముక్తి లభిస్తుంది అని ప్రత్యక్షంగా, బహిరంగంగా మాట్లాడడం హింసను ప్రేరేపించడమే' నని వారు తెలిపారు.ఫిర్యాదు చేసిన వారిలో సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ మామిళ్ల విట్టల్,సర్పంచ్ జట్ట కుమార్,మాజీ సర్పంచులు గోవింద్ అశోక్,బండి రాజు, మాజీ ఎంపీటీసీ కట్న శ్రీశైలం, నాయకులు మాజీ కోఆప్షన్ నెంబర్ బేగ్,రంగాపూర్ ఆంజనేయులు,సాయి యాదవ్,మురళి,పరశురాం నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ మహేందర్ జీ ని కలిసిన.. చింతూరు ఆదివాసీలు...

పెసా గ్రామసభ తీర్మాణాన్ని అమలు చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం..

ఏ.ఎన్.ఎస్ మండల అధ్యక్షులు మొడెం నాగరాజు..




వాజేడు,లొకల్ గైడ్ :- రాష్ట్ర ప్రభుత్వం ఐదో షెడ్యూల్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా అంగన్వాడీ ఆయా, టీచర్ ఉద్యోగాల భర్తీ కి నోటిఫికేషన్ ఇచ్చిందని ఆదివాసీ నవనిర్మాణ సేన వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు ఆరోపించారు. ఇటీవలే ప్రభుత్వం విడుదల చేసిన అంగన్వాడీ ఆయా టీచర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వల్ల షెడ్యూల్ చట్టాల ఉల్లంఘన జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం లో నవైనా ఎస్సి లకు 15 శాతం, ఓబీసీ లకు 27 శాతం రిజర్వేషన్ ఉందన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్లిన ఎస్టీ లకు 6 శాత మే అని, ఏజెన్సీలో ఒకప్పుడు వంద శాతం ఉండేది అన్నారు.ఆదివాసీల విద్య,ఉద్యోగ రిజర్వేషన్ విధానాలను ఓర్వలేని రాజకీయాపార్టీలు వలస గిరిజనేతరులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. వాజేడు మండలం లోని చింతూరు గ్రామం లో అంగన్వాడీ ఆయా, టీచర్ ఉద్యోగాలు ఎస్సి గిరిజనేతరులకు కేటాయించడం వల్ల స్థానిక ఆదివాసీలకు అన్యాయం జరిగిందన్నారు.అందుకే పెసా చట్టం ద్వారా లభించిన స్వయం నిర్ణయాధికారం, స్వయం పాలనా అధికారాలను సద్వినియోగం చేసుకొని పెసా గ్రామసభ ద్వారా ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించి నట్టు నాగరాజు తెలిపారు. గ్రామం లో పెసా గ్రామసభ పెట్టి ఎస్టీ మహిళకు కేటాయించాలని ఆదివాసీలు ఏక గ్రీవంగా తీర్మానించి నట్టు వివరించారు. మంగళవారం ఆదివాసీలు పెసా గ్రామసభ తీర్మాణాన్ని ములుగు అదనపు జిల్లా కలెక్టర్ మహేందర్ జీ ని కలిసి తీర్మానం అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి తమ గ్రామం లో ఎస్టీ మహిళలకు మాత్రమే కేటాయించేలా సవరనలతో కూడిన నోటిఫికేషన్ ఇవ్వాలని వినతిపత్రం లో కోరినట్టు తెలిపారు.ప్రభుత్వం పట్టించుకోక పోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం లోని ఐదో షెడ్యూల్ పాలనను నిర్లక్ష్యం చేసి జర్నల్ పాలనా కొనసాగించడం వల్ల ఆదివాసీలకు అన్యాయం జరుగుతోందన్నారు.. షెడ్యూల్ ఏరియాలో జారిచేసిన ఉద్యోగ ప్రకటనను తక్షణమే ఉపసంహారించు కోకపోతే ఉద్యమిస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పి హరిణి, లక్ష్మయ్య, రాణి సమ్మక్క పూనెం భాస్కర్ తదితరులు పాల్గొన్నరు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## కన్నెపల్లి గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహణ.



కౌటాల; జూలై 14, /కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామంలో మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి, ఉప సర్పంచ్ మోర్లె సమత-రాజు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, కుండీలు, డబ్బాలు, టైర్లు, ఇతర నీటి నిల్వ పాత్రల్లో దోమల లార్వా పెరగకుండా వాటిని శుభ్రం చేయాలని సూచించారు. నిల్వ నీటిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడే పాటిస్తూ దోమల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన పరిసరాలతోనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టవచ్చని సర్పంచ్ మోర్లె పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఆశా వర్కర్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎలినో ప్రభావంతో వరి సాగు తగ్గింది - ప్రత్యామ్నాయ పంటలు వేయండి - వ్యవసాయ అధికారి



అశ్వరావుపేట ఆర్సి / ఎలినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా నమోదవడంతో ఈ ఏడాది వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిందని వ్యవసాయ అధికారి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.దమ్మపేట రైతు వేదికలో ఈరోజు రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం వర్షాకాలంలో మండలంలో సుమారు పదివేల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు వెయ్యి ఎకరాల లోపే వరి నాట్లు వేశారని వెల్లడించారు. చెరువులు, కుంటల్లో నీరు లేకపోవడం, బోర్లలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో సాగు విస్తీర్ణం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. జులై, ఆగస్టు నెలల్లోనూ ఇదే విధమైన వాతావరణ పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని చెప్పారు.ఈ నేపథ్యంలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే అపరాలు, చిరుధాన్యపు పంటలను సాగు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, వ్యవసాయ అధికారి దమ్మపేట ఏఈఓ అనుబాబు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై బాధ్యతగా పనిచేయాలి - మాజీ ఎమ్మెల్యే మెచ్చా



అశ్వరావుపేట ఆర్సి / జులై 14 ఎస్ఐఆర్ కార్యక్రమంపై బీఎల్ఏలతో పాటు బీఆర్ఎస్ నాయకులు కూడా బాధ్యతగా పనిచేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ నెల 24తో ప్రక్రియ ముగియనుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అందరికీ ఫారాలు అందాయా లేదా పరిశీలించాలని సూచించారు. అందకపోతే సంబంధిత అధికారితో మాట్లాడి ఫారాలు అందేలా చూడాలన్నారు. ఫారాలు అందిన వారు తప్పులు లేకుండా నింపారా లేదా చూడాలని, ఒకవేళ నింపకపోతే వారికి సహాయం చేయాలని కోరారు.నింపిన ఫారాలను జాగ్రత్తగా ఆన్ లైన్ చేశారా లేదా ఆరా తీయాలని, మాజీ మండల అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు వ్యక్తిగత బాధ్యతగా భావించాలని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరుకు కూడా అన్యాయం జరగకుండా చూడాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని చెప్పారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

## కుక్కకాటుకు గురైన కళాశాల ప్రిన్సిపల్ ను పరామర్శించిన మున్సిపల్ వైస్ చైర్మన్



అశ్వరావుపేట ఆర్సి / జులై 14 కుక్కకాటుకు గురైన అశ్వారావుపేట వి.కె.డి.వి.ఎస్. రాజు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు ని అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా శేషుబాబు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్, 18వ వార్డు కౌన్సిలర్ తిరుమలశెట్టి వెంకన్నబాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వంగర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం



**హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి మండలం/ప్రతినిధి బుగ్గ సుధీర్ కుమార్ జూలై 14 వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థినులకు రుతుక్రమ పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతను వివరించి, అర్హత కలిగిన బాలికలు తప్పనిసరిగా టీకా తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా, భీమదేవరపల్లి సర్పంచ్ కుమారస్వామి స్పాన్సర్ చేసిన శానిటరీ ప్యాడ్‌లను విద్యార్థినులకు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి సర్పంచ్ కుమారస్వామి గారు, డా. రుబీనా, డా. రహ్మాన్, ఏఎన్ఎం స్వరూప, జ్యోతి, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.**

## యూరియా యాప్‌ను రద్దు చేసి పాత విధానంలోనే ఎరువుల పంపిణీ చేపట్టాలి......

### జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్....



సత్తుపల్లి ఆర్సి /: యూరియా పంపిణీలో అమలు చేస్తున్న యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న పాత విధానంలోనే రైతులకు యూరియా అందించాలని తెలంగాణ రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ సీజన్‌లో రైతులకు యూరియా అత్యంత అవసరమయ్యే సమయంలో యాప్ ఆధారిత పంపిణీ విధానం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. నెట్‌వర్క్ సమస్యలు, సర్వర్ లోపాలు, సాంకేతిక అంతరాయాల కారణంగా రైతులు గంటల తరబడి ఎరువుల దుకాణాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. యాప్ పనిచేయకపోవడంతో ఎరువులు అందక రైతులు పలుమార్లు దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందకపోవడం వల్ల పంటల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోందని, వ్యవసాయ పనులుఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో అమలులో ఉన్న విధానంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు ఎరువులు అందేవని, ఇప్పుడు అనవసరంగా సాంకేతిక విధానాలను ప్రవేశపెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యాప్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, రైతులకు సకాలంలో, సులభంగా యూరియా అందేలా పాత విధానంలోనే పంపిణీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమైతే రైతుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చి తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రైతు సంఘాల నాయకులు, రైతులు, వ్యవసాయ రంగ ప్రతినిధులు పాల్గొని యూరియా కొరత, పంపిణీ సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, నాయకులు గంటా శ్రీనివాసరావు అమర్లపూడి శరత్, టిడిపి నాయకులు రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాజిరి శ్రీనివాస్, సిఐటి యు నాయకులు మో రంపూడి పాండురంగారావు సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వర రావు రైతు సంఘం బాల బుచ్చయ్య, మోరంపూడి వెంకట్రావు, కేశవరెడ్డి, రమణ,అరవపల్లి గోపాలరావు, వెంకటేశ్వరావు కొత్త సత్యనారాయణ కుమారస్వామి ,వేలాద్రి, కంచర్ల వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తడికముల దాస్, చావ రమేష్ నాయకులుమహిళా సంఘం నాయకులు జాజిరి జ్యోతి చెరుకు రత్నకుమారి పుష్పవల్లి, రజిని, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రి ప్రైమరీ చిన్నారులకు ఎలక్ట్రికల్ ఆటో అందించిన ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి ఆర్సి / జులై 14 సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామ ప్రభుత్వ ప్రి ప్రైమరీ పాఠశాల చిన్నారుల ప్రయాణ సౌకర్యం కోసం నూతన ఎలక్ట్రికల్ ఆటోను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అందించారు.బుగ్గపాడు ఫుడ్ పార్క్ నూతన ఆక్వా దీపక్



కంపెనీ సహకారంతో ఈ ఆటోను సమకూర్చారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ప్రి ప్రైమరీ స్కూల్ చిన్నారుల కోసం ఆటోను అందించినట్లు వారు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మాట్లాడి సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వర్ రావు, ఎంపీడీఓ నాగేశ్వరావు, బుగ్గపాడు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సెక్రటరీ, సీనియర్ నాయకులు గోపాల్ రావు, రవీంద్ర బాబు, కిసర రాంబాబు, బుగ్గపాడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ రావు, ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏగేది ఎట్లా ఎలినినో పట్ల



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 14 పసిఫిక్ మహాసముద్రంలో ప్రళయ తత్వం ఏర్పడుతూ ఉంటే ఉసిగొలిపిన ఉపరితల ఉష్ణోగ్రతలచే ఏర్పడునుగా ఏలినినో ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులన్నీ మార్పు చెందుతూ ఉంటే బలహీన మగునుగా ఋతుపవనాలు భారత దేశంలోనే రుధిర పురుగుల రుతుఆరుద్ర కాలం గడిసి పోతుంటే జీవ వ్యవస్థలో జిగి తగ్గిన జీవులు జీవచ్ఛేయములే.కాగడొలె ఎండలతో కాలం కదిలి పోతుంటే ఎదగలేక ఎదురు చూపులు చూస్తున్న ఎన్ని రోజులని ముస్తాబైన ముసురు కాలం మురిపిస్తూనే ముగుస్తుంటే వసంతకాలం వర్షాకాలం వైనం గానే గడిసిపాయే నీటి చుక్కలకై నీలి ఆకాశంలో పక్షులు చెలిస్తుంటే చూపర్లంత చూడలేక చులకన మాటలే సునామి మీదనే నెర్రెలు బారిన నేలను చూసిన రైతన్న గుండె బాదుకుంటే ఉండలేక ఊరోళ్లంతా కప్పతల్లికి కడుపు నింపిరే వేసిన విత్తనాలు వెంపర్లాడుతూ మొలకెత్త లేనంటుంటె మొలిసిన మొలకలన్నీ మొర్రో అంటూ మొత్తుకుంటున్నాయి కాలంలేక కార్తులన్నీ కనుచూపుల్లో కదిలి పోతుంటే ఏవుసం పని ఎక్కడ లేక ఎదురు చూపులే మిగిలిపాయే ప్రకృతిని పసిగట్టలేమని పరులంతా పలుకుతూ ఉంటే పగ పట్టిన ప్రకృతి ఏమో పరిణామమే క్రమమైపాయే ఎటు ఎక్కడ చూసినా ఎలినినో ఎగతాళి చేస్తుంటే వానదేవుడు వర్షము చూపక కరుణించే వారే కరువైపాయే ఏగేది ఎట్లా ఎలినినోపట్ల మీ నాను డా. తూము నర్సయ్య కవి రచయిత వ్యాఖ్యాత. సెల్.నెం.9849081437

## "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన

### స్వరక్షణ, ఖరీఫ్-2026 పంటల బీమాపై శాస్త్రీయ వివరణ



నార్వల,జూలై 14 ( రైతులకు వ్యవసాయ శాఖ పథకాలు,సస్యరక్షణ చర్యలు మరియు ఖరీఫ్-2026 పంటల బీమా గురించి అవగాహన కల్పించేందుకు నార్వల మండలంలోని హెచ్.శోధనపల్లి మరియు గంగనపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు.వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామాల్లో ప్రస్తుతం సాగులో ఉన్న వ్యవసాయ మరియు ఉద్యానవన పంటల్లో వచ్చే చీడపీడలు,తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఎంటమాలజీ శాస్త్రవేత్త డా. కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ..వ్యవసాయ,ఉద్యానవన పంటల్లో సమగ్ర సస్యరక్షణ విధానాలు,చీడపీడలు మరియు తెగుళ్లను ముందస్తుగా గుర్తించే విధానం,వాటి నివారణకు శాస్త్రీయ పద్ధతులు,అవసరమైనప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను సరైన మోతాదులో వినియోగించడం గురించి రైతులకు విపులంగా వివరించారు.ఖరీఫ్-2026 పంటల బీమా పథకంపై కూడా రైతులకు అవగాహన కల్పించారు.పంటల బీమాలో నమోదు చేసుకునే విధానం,అర్హత ప్రమాణాలు,నమోదు గడువులు,అవసరమైన పత్రాలు,పథకం ద్వారా కలిగే ప్రయోజనాలు మరియు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినప్పుడు లభించే రక్షణ గురించి వివరించారు.అర్హులైన రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా పథకంలో నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.రైతులు తమ పంటలను నిరంతరం పరిశీలిస్తూ,చీడపీడలు లేదా తెగుళ్ల లక్షణాలు కనిపించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు లేదా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సి.చన్న వీరస్వామి,వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రసాదు,గంగులయ్య,ఈశ్వర్ రెడ్డి,రైతు సేవా కేంద్రాల అధికారులు మాలతి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఆయా గ్రామాల రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కళ్యాణలక్ష్మి" అమల్లో కీలక మార్పులు, ఇక నుంచి - మార్గదర్శకాలు..!!



చిన్నంబావి జూలై 14) ప్రతినిధి- :తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమల్లో కీలక మార్పులకు సిద్ధమవుతోంది. ఈ మేరకు కొత్త ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఈ పథకం కింద ఇక నుంచి చెక్కులు కాకుండా నేరుగా అర్హత ఉన్న లబ్దిదారుల ఖాతాల్లో ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద నిధులు జమ చేయాలని భావిస్తున్నారు. లబ్దిదారుల ఎంపిక.. ఆమోదం కోసం కొత్త విధానం అందుబాటులోకి తీసుకురానుంది.తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమల్లో కొత్త విధానం అమలు చేసేందుకు సిద్ధం అవుతోంది. ఇప్పటి వరకు ఈ పథకాల కింద లబ్దిదారులకు చెక్కుల రూపంలో అందిస్తున్న రూ.1,00,116 ఆర్థిక సాయాన్ని ఇకపై నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే ఆలోచన చేస్తోంది. ఈ రెండు పథకాలకు డీబీటీ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. లబ్దిదారులు తమ దరఖాస్తు ఆన్ లైన్ లో చేసేందుకు వీలుగా కొత్త పోర్టల్ ను తీసుకొస్తోంది. అదే విధంగా ఆమోద ప్రక్రియను ఆన్ లైన్ విధానంలోనూ పూర్తి చేయనుంది. దీని ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు ఉన్న లబ్దిదారులకు వగంగా పథకం నిధులు జమ అయ్యే విధంగా మార్పులు తీసుకొస్తోంది. ప్రస్తుతం ఎమ్మార్వో, ఆర్డీవో స్థాయిలో వెరిఫికేషన్ ఆలస్యం కావడంతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

## పప్పర్పీరు అంబేద్కర్ గురుకులంలో ఐఐటీ/నీట్ స్పాట్ అడ్మిషన్లు

### 16న అర్హులైన విద్యార్థులకు ప్రవేశాలు

### ఖాళీ సీట్ల వివరాలు వెల్లడించిన ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ

నార్వల,జూలై 14 బి.పప్పర్పీరులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం (బాలికల) ఐఐటీ/నీట్ కోచింగ్ సెంటర్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈనెల 16వ తేదీన (గురువారం)స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు గురుకులం ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.పేద విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక రెసిడెన్షియల్ క్యాంపస్‌లో ఇంటర్‌తో పాటు ఉచితంగా ఐఐటీ,నీట్ శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.గత కొన్నేళ్లుగా ఈ కేంద్రం ఉత్తమ ఫలితాలు సాధిస్తోందని వివరించారు.జూనియర్ ఎంపీసీ (మొత్తం 05 సీట్లు): ఎస్సీ-2, ఎస్సీ-3 కేటగిరీలలో కలిపి 04 సీట్లు, ఎస్టీ కేటగిరీలో 01 సీటు ఖాళీగా ఉన్నాయి.(బీసీ, ఓసీల్లో సీట్లు లేవు).జూనియర్ బైపీసీ (మొత్తం 21 సీట్లు): ఎస్సీ-2, ఎస్సీ-3 కేటగిరీలలో కలిపి 18 సీట్లు,ఎస్టీ కేటగిరీలో 02 సీట్లు,ఓసీ కేటగిరీలో 01 సీటు ఖాళీగా ఉన్నాయి.పదవ తరగతి (మార్చి 2026) పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన వారు,జేఈఈ ఎంట్రన్స్ రాసిన అభ్యర్థులు,ఇంప్రూవ్‌మెంట్/వాయిదా పరీక్షలు రాసి అర్హత మార్కులు సాధించిన విద్యార్థులు ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులు.అర్హులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈనెల 16న ఉదయం 10 గంటలకు బి.పప్పర్పీరు గురుకులం క్యాంపస్‌కు హాజరుకావాల్సి ఉంటుంది.వచ్చిన విద్యార్థుల టెన్త్ క్లాస్ మెరిట్ (మార్కులు) ఆధారంగా మాత్రమే ఈ ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కొత్తకోటలో "నో ఫ్లయింగ్ జోన్"" అమలు

**డ్రోన్లు, బెలూన్లు, పారామోటార్లు, రిమోట్ కంట్రోల్ తో ఎగిరే పరికరాల వినియోగంపై తాత్కాలిక నిషేధంభద్రతా చర్యల్లో భాగంగా ప్రత్యేక ఆంక్షలు -- ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు**



వనపర్తి జిల్లా ప్రతినిధి14 జూలై మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా అత్యున్నత భద్రతా ఏర్పాట్లలో భాగంగా తేదీ 15-07-2026 (బుధవారం) కొత్తకోట పట్టణ పరిధిని తాత్కాలికంగా "నో ఫ్లయింగ్ జోన్" గా ప్రకటించినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డ్రోన్లు, కెమెరా డ్రోన్లు, బెలూన్లు, పారామోటార్లు, రిమోట్ కంట్రోల్‌తో ఎగిరే పరికరాలు, ఇతర మానవరహిత వైమానిక పరికరాలను సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి లేకుండా వినియోగించడం పూర్తిగా నిషేధించబడిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల భద్రత దృష్ట్యా ఈ ఆంక్షలు విధించాం. డ్రోన్‌లు లేదా ఇతర ఎగిరే పరికరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేకుండా వినియోగించరాదు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలందరూ పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## జన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు అందుకున్న 108 పైలెట్ కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



మానకొండూరు జూలై/మానకొండూరు మండలం పచ్చునూర్ గ్రామానికి చెందిన కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ 108 వాహన పైలేటుగా గత 17 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సందర్భంగా, జన సాహిత్య అకాడమీ వారు సేవలను గుర్తించి




ఈరోజు హైదరాబాదులోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా, మాజీ మంత్రివర్యులు తాటికొండ , రాజయ్య,మరియు జన సాహిత్య అకాడమీ, ఫౌండర్ ౘ చైర్మన్ డాక్టర్ పాముల రమణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు, అవార్డు గ్రహీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అవార్డు రావడం సంతోషకరమైన విషయమని, ఈ సందర్భంగా జన సాహిత్య అకాడమీ చైర్మన్, కు కృతజ్ఞతలు తెలియజేశారు, కరోనా సమయంలోను, వెను తీయకుండా, కరోనా పేషెంట్లను, 108 పైలెట్ గానే కాకుండా, గ్రామంలో, వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందించాడని, ఆ సమయంలో అది ధైర్య సాహసలతో కూడుకున్న విషయమని, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తెలియజేశారు, ఈ అవార్డు రావడం పట్ల, గ్రామ ప్రజలు మరియు, సర్పంచ్ పార్నంది కేశవ్, అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం పోడు భూముల సమస్యల పరిష్కారం.

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- జులై 14 ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ఓఎఫ్ఆర్ చట్టంకు లోబడి పోడు భూముల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.



మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం ఎడగట్ట గ్రామంలో నిబంధనలను అతిక్రమించి సాగు చేస్తున్న అటవీ భూములను జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, కోటపల్లి సిఐ కృష్ణ, అటవీ డివిజనల్ అధికారి సర్వేశ్వర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ఓఎఫ్ఆర్ చట్టానికి లోబడి పోడు భూముల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. చట్టం ప్రకారం 2005 కు ముందు సాగులో ఉండి పట్టా పొందిన అర్హులైన గిరిజన రైతులకు మాత్రమే చట్టం వర్తిస్తుందని తెలిపారు. చట్ట ప్రకారం 2005 నాటికి 75 సంవత్సరాలు కాస్తులో ఉండి పట్టా పొందిన గిరిజనేతరులకు మాత్రమే అవకాశం ఉంటుందని, 2005 తర్వాత నూతనంగా అటవీ భూములు సాగు చేస్తున్న వారు చట్ట పరిధిలోకి రారని తెలిపారు. అనర్హులు, నూతనంగా అటవీ భూములను సాగు చేయకుండా స్థానికులు అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. ఇట్టి భూములకు సంబంధించి చెన్నూర్ అటవీ రేంజ్ కార్యాలయంలో మ్యాప్ అందుబాటులో ఉందని, సందేహాలు ఉన్నవారు మ్యాప్ ను పరిశీలించుకోవచ్చని తెలిపారు.

## ఎస్ఐఆర్ విజయానికి రాజకీయ పార్టీల సహకారం అవసరం

## అర్హులందరూ గడువులోపు ఓటు నమోదు చేసుకోవాలి:తహసీల్దార్ శ్రీనివాస్



చిన్నంబావి జులై 14 ప్రతినిధి-:ఎన్నికల ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తహసీల్దార్ కె. శ్రీనివాస్ కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని 17 గ్రామపంచాయతీల పరిధిలో హైదరాబాద్‌లో నివసిస్తున్న వలస ఓటర్లు అధికంగా ఉండటంతో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి ఎన్యూమరేషన్ నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వలస ఓటర్ల వివరాలను గుర్తించి నమోదు ప్రక్రియ సజావుగా సాగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఒక వ్యక్తికి ఒకే ప్రాంతంలో మాత్రమే ఓటు ఉండాలని, రెండు ప్రాంతాల్లో ఓటు ఉంటే ఎన్నికల చట్టాల ప్రకారం చర్యలతో పాటు ఏడాది వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. మరణించిన వారు, నకిలీ ఓటర్లు, అర్హత లేని వారు, ఇతర ప్రాంతాలు లేదా విదేశాలకు శాశ్వతంగా వెళ్లిన వారి పేర్లను నిబంధనల మేరకు తొలగిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు అవసరమైన పత్రాలతో గడువులోపు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రతి వార్డు, ప్రతి పోలింగ్ బూత్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని, కార్యక్రమం విజయవంతానికి పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు చురుకుగా సహకరించాలని కోరారు.సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తగరం కాన్షిరాం, మండల అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు బొగ్గు కురుమయ్య, మాజీ సర్పంచ్‌లు చిన్నమారు, మద్దిలేటి, తిరుపతయ్య, శ్రీమంతుడు ఆంజనేయులు తదితర వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో పిచ్చికుక్క బీభత్సం.. బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



అశ్వరావుపేట ఆర్ సి / జులై 14అశ్వారావుపేట పట్టణంలో పిచ్చికుక్క బీభత్సం సృష్టించి ఎనిమిది మందిపై దాడి చేయడంతో వారు గాయపడ్డారు. గాయపడిన బాధితులను స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కాసాని పద్మ -- చంద్రమోహన్తో పాటు 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అవసరమైన చికిత్సను అందించాలని కోరారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అశ్వారావుపేట పట్టణంలో వీధి కుక్కల సమస్యను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలి - దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి

ప్రోటోకాల్ ప్రకారం ఆయా శాఖల అధికారులు తమ బాధ్యతలు నిర్వర్తించేందుకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక ప్రకారం పోలీస్ బందోబస్తు - జిల్లాఎస్పీ డి సునీత రెడ్డి







వనపర్తి జిల్లా ప్రతినిధి14 జులై మంగళవారం కొత్తకోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సమష్టిగా పని చేసి విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి సూచించారు.మంగళవారం కొత్తకోటలో సి.యం సెక్యూరిటీ ఏ.ఎస్.ఎల్ కార్యక్రమానికి సి.యం స్పెషల్ సెక్యూరిటీ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డి సునీత రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.కొత్తకోట సంత వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వరకు ఎ.ఎస్.ఎల్ కాన్వాయ్ నిర్వహించిన అనంతరం పాఠశాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ పై ఉన్న ప్రత్యేక దృష్టి కారణంగా కేవలం ఒక పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి విచ్చేస్తున్నారని, ఈ ప్రభుత్వ కార్యక్రమానికి అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ హెలిప్యాడ్ ఏర్పాటు, బారికేడింగ్ బాధ్యతలను ఆర్ అండ్ బి అధికారులకు బాధ్యతలు అప్పగించి దిశానిర్దేశం చేశారు. వేదిక, విద్యార్థులను తీసుకురావడం, పద్ధతిగా కూర్చోబెట్టడం జిల్లా విద్యా అధికారికి బాధ్యతలు అప్పగించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, లైవ్ కవరేజ్ వంటివి చూసుకోవాలని సమాచార శాఖ అధికారిని ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయంలో రాజీ లేకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ కంట్రోల్, వేదిక వద్ద ముఖా ముఖి కార్యక్రమం సజావుగా జరిగే విధంగా పోలీస్ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కార్యక్రమం ఆసాంతం ప్రశాంతంగా నిర్వహించే విధంగా చూడాలని పోలీస్ అధికారులకు, బాధ్యతలు అప్పగించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, సి.యం. సెక్యూరిటీ ఇంచార్జి శ్రీధర్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## తలసేమియా పిల్లలకు మానవత సంస్థ ద్వారా రక్తదానం





ఏలూరు జిల్లా,తడికలపూడి ,జులై 14 ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తడికలపూడి శాఖ వారి ఆధ్వర్యంలో ఏలూరు రెడ్ క్రాస్ వారి నేతృత్వంలో శ్రీ గంగేశ్వర స్వామి ఆలయం (తడికలపూడి) నందు మెగా రక్తదాన శిబిరంను మానవతా అధ్యక్షులు మిరియాల చంద్రశేఖర్ ప్రారంభించారు. తలసేమియా పిల్లల కోసం హేమగ్లోబిన్ పర్సంటేజ్ తక్కువగా ఉన్న బాధితులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పిలుపుమేరకు గ్రామంలో యువత దాదాపు 25 మంది రక్తదానం చేయటానికి ముందుకు వచ్చిన యూత్ కి మానవత సంస్థ చైర్మన్ గంగాధర్ ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో మానవత కార్యవర్గ సభ్యులు గంగాధర్ ప్రసాద్, మిరియాల చంద్రశేఖర్, వాదపల్లి శివ, ముళ్ళపూడి వెంకటేశ్వరావు , పెరవలి శ్రీనివాసరావు లతో పాటు గ్రామంలో మానవత సెక్రటరీ వాదపల్లి శివ సహాయంతో యూత్ 20 మంది మొత్తంగా 25 మంది రక్తదానం చేశారు. యొక్క రక్త దాన కార్యక్రమంలో మానవత గౌరవ డైరెక్టర్ తూత లక్ష్మణరావు , గంగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మేక వీర వసంతరావు, తడికలపూడి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు తూతా బాలాజీ కుమార్, మానవతా ఆత్మీయ కమిటీ చైర్మన్ పావులూరు గాంధీ, మన అభివృద్ధి కమిటీ చైర్మన్ నేక్కలపూడి సురేష్ బాబు, డైరెక్టర్ నల్లూరి కాంతారావు, ఉపాధ్యక్షులు దేవరపల్లి పరమేశ్వరావు, మోటేపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కమ్మ శ్రీనివాసరావు నాతోపాటు గ్రామంలో యూత్ అందరూ పాల్గొని యొక్క రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ మానవత సంస్థ నుండి ప్రత్యేకమైన శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతులు చెల్లించే పంటల బీమా ప్రీమియం ఆఖరి తేదీ గడువును జూలై 31 వరకు పెంచాలి.



కర్నూలు జిల్లా కౌతా ళం జులై 14 ప్రతి పంటకు రైతు వాటాగా ఎకరాకు 2000 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించింది. ఇది రైతులకు భారంగా ఉంది. ఎకరాకు 500 రూపాయలకు మించకుండా రైతుల బీమా ప్రీమియం వాటా నిర్ణయించాలి .

**రైతు సంఘం డిమాండ్.!!!**

పత్తి ,వేరుశనగ, టమోటా పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో రైతులు చెల్లించే పంటల బీమా ప్రీమియం ఆఖరి తేదీ గడువును 2026 జూలై 15 నుండి జూలై 31 వరకు పెంచవలసిందిగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య డిమాండ్ చేసినారు.రాష్ట్ర ప్రభుత్వం 2026, 2027 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ సీజన్లో రైతుల పండిస్తున్న పంటలకు బీమా చెల్లించేందుకు ప్రధానమంత్రి పసల బీమా ,వాతావరణ బీమా పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు ప్రకటన చేసింది .ప్రతికి ఎకరాకి రెండు వేల రూపాయలు రైతు వాటాగా పంటల బీమా ప్రీమియం నిర్ణయించారు .ఒక్కొక్క రైతు 5 ఎకరాలు నుంచి పది ఎకరాల వరకు సాగు చేస్తున్నారు .నిత్యం కరువు ప్రాంతంగా ఉండే కర్నూల్ జిల్లాలో ఇంత పెద్ద మొత్తం పంటల బీమా ప్రీమియం చెల్లించడం రైతులకు భారమవుతుందని ఆయన అన్నారు .కనుక పంటల బీమా ప్రీమియంను ప్రతికి ఎకరాకు ?500 కు మించకుండా నిర్ణయించవలసిందిగా ,భీమా ప్రీమియం చెల్లించేందుకు గడువును జూలై 31 వరకు పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గత ప్రభుత్వం రైతులకు ఆ న్ని పంటలకు ఉచిత పంటల బీమా అమలు చేసింది. రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉండేది. కనుక కూటమి ప్రభుత్వం కూడా 2026 ,27 ఖరీఫ్, రబి సీజన్లో వేసే అన్ని పంటలకు ప్రభుత్వము ఉచిత పంటల బీమా అమలు చేయవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

## ఆధునిక సాగు పద్ధతులతోనే అధిక దిగుబడులు

## అంతర్లలో ఉత్సాహంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

రైతులకు శాస్త్రవేత్తలు, అధికారుల దిశానిర్దేశం



అల్లూరి జిల్లా చింతపల్లి జూలై 14 : ఖరీఫ్-2026 సీజన్‌కు సన్నద్ధమవుతున్న రైతులకు వ్యవసాయంలో ఆధునిక మెలకువలపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం



చింతపల్లి మండలంలోని అంతర్ల గ్రామంలో ఉత్సాహంగా సాగింది. మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలిరోజు అధికారులు, శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో వ్యవసాయ భూములను సందర్శించారు. అనంతరం స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతులతో ముఖాముఖి నిర్వహించి, వరి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పి.బాలహుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ... వరి సాగులో రైతులు అనుసరించాల్సిన నూతన పద్ధతులను వివరించారు. సంప్రదాయంగా వస్తున్న చదును మడుల విధానాన్ని విడనాడి, ఎత్తైన మడుల్లో నారు పెంచడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. దీనివల్ల నారు బలంగా పెరగడంతో పాటు, పీకే సమయంలో వేరు వ్యవస్థ దెబ్బతినకుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఎత్తైన మడి చుట్టూ నీరు నిల్వ ఉండటం ద్వారా మొక్కలకు నేరుగా నీరు తగలకుండా ఉంటుందని, ఫలితంగా కలుపు, పురుగులు, తెగుళ్ల బెడద తగ్గుముఖం పడుతుందని సూచించారు. ప్రధాన పొలంలో 5 సెంటీమీటర్ల తక్కువ లోతులో, వరుస క్రమంలో నాట్లు వేయడం వల్ల మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి ఎక్కువ పిలకలు వచ్చి అధిక దిగుబడికి ఆస్కారం ఉంటుందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించి, పచ్చిరొట్ట, జీవన ఎరువుల వినియోగాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఏడాది ఎల్-నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ముందుజాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు సూచించారు. రైతులు బ్యాంకు రుణాలు పొందని రైతులందరూ తప్పనిసరిగా 'ఈ-క్రాప్' నమోదు చేసుకోవాలని, అనంతరం రైతు సేవా కేంద్రం లేదా మీ-సేవా కేంద్రాల ద్వారా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎం ఎఫ్ బి వై) కింద పంటల బీమా చేయించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, ఎరువుల అవసరమైన రైతులు 'ఏపీ ఏఐఎంఎస్' మొబైల్ యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి టీడీపీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కోరాబు గాంధీ పడాల, ఎఫ్‌బీఓ చలపతిరావు, ఏపీసీఎన్ఎఫ్ అధికారిణి కె.రాజేశ్వరి, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు నూతన రుణాలు పంపిణీ



అల్లూరి జిల్లా చింతపల్లి జులై 14:-చింతపల్లి మండల వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు పాడేరు బ్యాంకు నందు రైతులకు కొత్త రుణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ గేమ్మెలి అబ్బాయినాయుడు, బ్యాంక్ మేనేజర్ మరియు సెక్రటరీ కె. రవి హాజరై రైతులకు రుణాలను అందజేశారు.వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ఈ ప్రస్తుత సీజన్‌లో రైతులకు మొత్తం 7 లక్షల 50 వేల రూపాయల కొత్త రుణాలను మంజూరు చేశారు. ఈ తరుణంలో పెట్టుబడి సహాయం అందడంపై స్థానిక రైతులు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గేమ్మెలి అబ్బాయినాయుడు మాట్లాడుతూ... రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయానికి పెట్టుబడిగా పెట్టుకోవాలని కోరారు. అలాగే, తీసుకున్న రుణాలను సకాలంలో వడ్డీలు చెల్లించి, బ్యాంకు అభివృద్ధికి మరియు తోటి రైతులకు మేలు జరిగేలా సహకరించాలని ఆయన రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది మరియు లబ్ధిదారులైన రైతులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి సందర్భంగా అన్న సమారాధన



గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి జులై 14 హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఈరోజు ద్వారక తిరుమల గ్రామం తూర్పు వీధిలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా అన్నదానం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పశ్చిమగోదావరి తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగతడకల శ్రీనివాసరావు ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు , ద్వారకాతిరుమల మండల జనసేన నాయకులు మొయ్య శివకుమార్ తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ కార్యదర్శి రంగనాయకులు గ్రామ పార్టీ కార్యదర్శి బొందాడ బలరాం ద్వారకాతిరుమల మండల బీసీ నాయకులు బొందాడ సత్తిబాబు ద్వారకాతిరుమల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వీరరాజు మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు

# గ్లామర్ లోకంలో డాక్టర్ శ్రీలీల!



తెలుగు నటి శ్రీలీల డ్యాన్స్‌లు, నటనతోనే కాదు. చదువు పట్ల తనకున్నఅంకితభావంతోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒకవైపు స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు ఎంబీబీఎస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం హీరోయిన్లలో అరుదైన విషయం. నటిగా కొనసాగుతూ డాక్టర్ర లాంటి పెద్ద చదువును పూర్తి చేయడం అంటే ఆషామాషీ కాదు. రెండు రంగాలపై ఎంతో ఫ్యాషన్ ఉంటే తప్ప సాధ్యం కాదు. మరి వీటిని శ్రీలీల ఎలా బ్యాలెన్స్ చేస్తుంది? అంటే సినిమా షూటింగులు – మెడికల్ చదువులను మేనేజ్ చేయడం ఎలా సాధ్యమని అడిగితే ఆసక్తికర సమాధానం చెప్పింది. దీనికి అచంచలమైన సంకల్పం ఓపిక ఎంతో అవసరం. ఒక్కోసారి పరిస్థితులు క్లిష్టంగా మారతాయి. ఏమీ అర్థం కానట్టు అనిపిస్తుంది. అలాంటప్పుడు సహనంతో నిరణజ్ఞాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎంత ఇష్టమున్నా? ఒకేసారి రెండింటిలో కొనసాగి ఇబ్బంది పడటం అవసరమా? అనిపిస్తుంది. కానీ మనసు ప్రశాంతంగా ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటే ఏదైనా సాధించొచ్చు అంటుంది. వైద్య వృత్తిపై ఉన్న ఇష్టం, ఆ సబ్జెక్టుపై ఉన్న మక్కువ తనను ముందుకు నడిపించాయంది. పని ఒత్తిడిలో కూడా మనసును ఒక విషయం నుండి మరొక విషయానికి మార్చుకోగలగడం తన విజయ రహస్యంగా తెలిపింది. శ్రీలీల మామ్ కు, తాతయ్యకు ఇచ్చిన మాట కోసం ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి ఎంతో శ్రమించింది. షూటింగ్ బ్రేక్స్‌లో కారవాన్‌లో కూర్చుని చదువుకునేది. సెట్స్‌లో ఉన్నప్పుడు కూడా మెడికల్ పుస్తకాలను వెంట ఉంచుకో వడం అలవాటుగా మార్చుకుంది. ముంబైలోని డి.వై. పాటిల్ యూనివర్సిటీ నుండి ఇటీవల పట్టా పొందిన సమయంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారంటే? ఆ డిగ్రీ వెనుక ఎంతటి కష్టం ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా తన తల్లి స్పెషలైజేషన్ అయిన గైనకాలజీలో ఆమె మంచి మార్కులు సాధించడం విశేషం. శ్రీలీల తల్లి స్వర్ణలత వృత్తిరీత్యా గైనకాలజిస్ట్. తల్లిని చూస్తూ పెరగడం వల్లే తనకు కూడా వైద్య వృత్తిపై గౌరవం ఏర్పడిందని శ్రీలీల చెబుతుంది. స్టార్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా? తన ప్రాథమిక బాధ్యత చదువేనని ఆమె ఎప్పుడూ నమ్ముతుంది. సినిమా సెట్స్‌లో లైట్ల వెలుతురులో గడుపుతూనే, రాత్రిపూట దీపం వెలుగులో మెడికల్ టెక్స్ట్ బుక్స్‌తో కుస్తీ పట్టడం ఆమె దైనందిన జీవితంలో భాగమైపోయింది. ఒకే సమయంలో రెండు విభిన్నమైన కష్టతరమైన రంగాల్లో రాణించడం అనేది నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. నటనపై ఫ్యాషన్ ఉన్నా? విద్యను నిర్లక్ష్యం చేయకుండా రెండు లక్ష్యాలను చేరుకోవచ్చని శ్రీలీల నిరూపించింది. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఆమె ప్రస్థానం చూస్తే అర్థమవుతుంది. గ్లామర్ రంగంలో ఉన్నవారికి చదువు అబ్బదు అనే పాతకాలపు ఆలోచనలను శ్రీలీల పటాపంచలు చేసింది. కేవలం అందం మాత్రమే కాదు. మెదడుకు కూడా పదును పెట్టాలని నిరూపించింది. రోగులకు సేవ చేస్తూనే, మరోవైపు ప్రేక్షకులను అలరించనుంది.

# బన్నీ ఫ్యాన్స్‌కు టెస్ట్ టైమ్.. రాకా కోసం ఇంకా ఎంత వెయిట్?








ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ రాకా చుట్టూ తాజా బజ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మొదట 2027 ఏప్రిల్‌లో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా, ఇప్పుడు ఆ టైమ్‌లైన్‌ను మిస్ అయ్యే అవకాశాలున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా రిలీజ్ డిసెంబర్ 2027 లేదా సంక్రాంతి 2028కు షిఫ్ట్ అయ్యే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై రిలీజ్ వాయిదా వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తితో పాటు కొంత ఆందోళనను కూడా పెంచుతున్నాయ్

2027 ఏప్రిల్ వరకు రాకా షెడ్యూల్స్ ఈ ఊహాగానాలకు కారణంగా మారింది ముంబై షూటింగ్ నుంచి బయటకు వచ్చిన ఓ చిన్న క్లూ. చిత్ర యూనిట్ ఉపయోగిస్తున్న ఐడెంటిటీ ట్యాగ్‌పై ఉన్న వివరాల ప్రకారం, షూటింగ్ షెడ్యూల్ ఏప్రిల్ 2027 వరకూ కొనసాగవచ్చని సంకేతాలు కనిపించాయి. సాధారణంగా పెద్ద సినిమాలకు లాంగ్ షెడ్యూల్స్ ఉండటం కొత్త విషయం కాదు. కానీ రాకా విషయంలో ఈ స్థాయి లాంగ్ షూటింగ్ ఎందుకు అవసరమైంది అన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. డైరెక్టర్ అట్లీ తన స్టైల్‌కు తగ్గట్టుగా ప్రతి సీన్‌ను గ్రాండియర్‌గా ప్లాన్ చేస్తున్నారనే టాక్ ఉంది. రాకా

హాలీవుడ్ టెక్నీషియన్స్ కూడా ఇక ఈ ఆలస్యానికి మరో కీలక కారణంగా చెప్పబడుతున్నది భారీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన పలువురు టెక్నీషియన్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఈ సినిమా, పోస్ట్ ప్రొడక్షన్‌కే ఎనిమిది నెలల కంటే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉందని ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే, రాకా విజువల్ పరంగా కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫ్యాన్స్ మిక్స్డ్ రియాక్షన్స్ అయితే ఈ భారీ స్కేల్ ఒకవైపు హైప్‌ను పెంచుతుండగా, మరోవైపు వెయిటింగ్ టైమ్ కూడా పెరుగుతోంది. కాగా ఈ విషయంలో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ రియాక్షన్ మిక్సడ్‌గా ఉంది. మంచి క్వాలిటీ కోసం ఎంతైనా వెయిట్ చేస్తామని ఓ వర్గం చెబుతుండగా, ఇంకా ఎంత కాలం వెయిట్ చేయాలంటూ మరొక వర్గం ప్రశ్నిస్తోంది. అల్లు అర్జున్ ఫ్యాన్‌బేస్‌లో మాత్రం ఈ ప్రాజెక్ట్‌పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతూనే ఉంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న రాకా గ్లోబల్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తోందని స్పష్టమవుతోంది. అందుకే మేకర్స్ రిలీజ్ టైమింగ్ విషయంలో కూడా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతి 2028 సీజన్‌ను టార్గెట్ చేస్తే, భారీ బాక్సాఫీస్ రన్ సాధించే అవకాశం ఉంటుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, ఇతర స్టార్ సినిమాలతో క్లాష్ ఎలా ఉంటుందన్నది కూడా ఆసక్తికర అంశంగా మారింది. మొత్తానికి, భారీ అంచనాలు, విస్తృతమైన నిర్మాణ ప్రక్రియ, హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వర్క్ అన్నీ కలిపి రాకాను ఒక లాంగ్ గెస్టేషన్ ప్రాజెక్ట్‌గా మార్చుతున్నాయి.

# త్రిష కృష్ణన్ 100 కోట్ల సామ్రాజ్యం
# 25 ఏళ్ల సినీ ప్రస్థానంలో అరుదైన మైలురాయి!





దక్షిణాది సినీ పరిశ్రమలో -ఎవర్ గ్రీన్ క్వీన్-గా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ తన 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో కేవలం నటిగానే కాకుండా ఒక బ్రాండ్‌గా ఎదిగారు. ప్రస్తుతం త్రిష నికర ఆస్తి విలువ సుమారు 100 కోట్ల రూపాయలకు చేరుకోవడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 1999లో -జోడి- చిత్రంతో సహాయ నటిగా ప్రయాణం మొదలుపెట్టిన త్రిష.. నేటికీ అగ్ర కథానాయికగా కొనసాగుతూ తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ఒక నటిగా ఇన్ని దశాబ్దాల పాటు తన క్రేజ్‌ను కాపాడుకుంటూ ఆర్థికంగా ఇంతటి ఉన్నత స్థితికి చేరుకోవడం ఆమె పట్టుదలకు నిదర్శనం.

త్రిష ఆదాయ వనరులను పరిశీలిస్తే.. ఒక్కో సినిమాకు సుమారు 3 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. -పొన్నియిన్ సెల్వన్- వంటి భారీ విజయాల తర్వాత డిమాండ్ మరింత పెరిగింది. సినిమాలతో పాటు కార్పొరేట్ సంస్థల ప్రకటనల ద్వారా కూడా ఆమె భారీగానే ఆర్జిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలకు పైగా టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. స్థిరమైన ఆదాయాన్ని గడించారు. ఈ సంపాదనను తెలివిగా వివిధ రంగాల్లో పెట్టుబడిగా మలిచారు. త్రిష ఆస్తిపాస్తుల్లో ప్రధానమైనవి హైదరాబాద్ – చెన్నైలలోని విలాసవంతమైన నివాసాలు. ముఖ్యంగా చెన్నైలోని ఆమె సొంత ఇల్లు అత్యంత ఖరీదైన ఇంటీరియర్స్‌తో సకల సౌకర్యాలతో కూడి ఉంది. దీని విలువ దాదాపు 10 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా. ఇవే కాకుండా.. రియల్ ఎస్టేట్ రంగంలో కూడా భారీగా పెట్టుబడులు ఉన్నాయి. పలు నగరాల్లో విలువైన భూములు – వాణిజ్య సముదాయాల్లో భాగస్వామ్యం ఉండటం త్రిష ఆర్థిక భవిష్యత్తుకు మరింత భరోసాగా నిలిచాయి. విలాసవంతమైన జీవనశైలికి మారుపేరైన త్రిషకు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. గ్యారేజీలో బిఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్, రేంజ్ రోవర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. కేవలం భౌతిక సంపాదనే కాకుండా..జంతు సంరక్షణ .. పలు సేవా కార్యక్రమాల కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వెచ్చిస్తూ సమాజం విషయంలో తన బాధ్యతను చాటుకుంటున్నారు. త్రిష లైఫ్ స్టైల్ నేటి తరం యువ నటీమణులకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోంది. వృత్తిపరమైన ఒడిదుడుకులు ఎదురైనా.. వ్యక్తిగత జీవితంలో ఎన్ని విమర్శలు వచ్చినా కుంగిపోకుండా తన కెరీర్‌ను విజయవంతంగా మలుచుకున్న త్రిష ప్రయాణం స్ఫూర్తిదాయకం. 40 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లకు పోటీనిస్తూ..మరోవైపు వంద కోట్ల ఆస్తిని కూడబెట్టడం చూస్తుటే.. త్రిష వృత్తి గతంగా చూపే అంకితభావానికి ప్రతిఫలం.



# పెయింటింగ్ చీరలో కాయాదు స్టన్నింగ్ లుక్స్







అస్సాం నుంచి వచ్చి సౌత్ ఇండియాను తన నటనతో పలుకరిస్తున్న యంగ్ బ్యూటీ కాయాదు లోహర్, తాజాగా షేర్ చేసిన ఫోటోలతో నెట్టింట మంటలు పుట్టిస్తోంది. షీర్ ఆర్గాంజా చీరలో, చేతితో గీసిన బొటానికల్ ప్రింట్స్ మెరుస్తుంటే, ఒక అందమైన పెయింటింగ్ లా కనిపిస్తున్న కాయాదును చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఒకవైపు గ్లామర్ ఒలికిస్తూనే, మరోవైపు నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న కాయదు లేటెస్ట్ లుక్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం..

అస్సాం నుంచి వెండితెరకు.. కాయాదు జర్నీ:

తేజ్‌పూర్ కు చెందిన కాయాదు లోహర్, తన అందం మరియు అభినయంతో చాలా తక్కువ సమయంలోనే మల్టీ లాంగ్వేజ్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకుంది. 2021లో 'ముగిల్ పేట' అనే కన్నడ సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఈమె, ఆ తర్వాత మలయాళ, మరాఠీ చిత్రాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా 2025లో విడుదలైన 'డ్రాగన్' అనే తమిళ సినిమా ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ సినిమా తెచ్చిన గుర్తింపుతో ఇప్పుడు సౌత్ ఇండియన్ సినిమా అంతా కాయదు వైపు చూస్తోంది.

హ్యాండ్ పెయింటెడ్ చీరలో అదిరిపోయే అందం: తాజాగా సోషల్ మీడియాలో కాయాదు పోస్ట్ చేసిన ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. రంగు రంగులతో కూడిన హ్యాండ్ పెయింటెడ్ బొటానికల్ ప్రింట్స్ ఉన్న షీర్ ఆర్గాంజా చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపిస్తోంది. దీనికి కాంబినేషన్‌గా సేజ్ గ్రీన్ కలర్ బ్లౌజ్ ధరించి, మోడ్రన్ అండ్ ట్రెడిషనల్ లుక్‌ను పర్ఫెక్ట్‌గా మేనేజ్ చేసింది. మినిమల్ మేకప్ మరియు సింపుల్ హెయిర్ స్టైల్‌తో కాయాదు నిజంగా ఒక అందమైన కావ్యంలా ఉందంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. తెలుగు సినిమాల్లో బిజీ – వరుస ప్రాజెక్టులు: తెలుగు ప్రేక్షకులకు 'అల్లూరి' సినిమాతో పరిచయమైన కాయాదు, ఇప్పుడు టాలీవుడ్‌లో కూడా బిజీ అవుతోంది. ఇటీవల విశ్వక్ సేన్ సరసన 'ఫంకీ' అనే కామెడీ మూవీ తో మన ముందుకు వచ్చింది. ఇక నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది పారడైజ్' లో కూడా ఒక కీలక పాత్ర పోషిస్తోంది. అంతేకాకుండా, మలయాళంలో టొవినో థామస్ సరసన 'పల్లిచట్టంబి' వంటి క్రేజీ మూవీ లో నటిస్తుంది. నటనకు ఆస్కారమున్న వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడమే ఆమె సక్సెస్ సీక్రెట్ అనిపిస్తోంది. ఒకప్పుడు మోడలింగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్న కాయదు, ఇప్పుడు సౌత్ ఇండియాలో బిజీయెస్ట్ నటిగా మారుతోంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, ప్రతి సినిమాలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటోంది. తాజాగా విడుదలైన ఫోటోలు చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా నెక్స్ట్ లెవల్‌లో ఉందని అర్థమవుతోంది. మరిన్ని వైవిధ్యమైన సినిమాలతో కాయదు బాక్సాఫీస్ వద్ద కూడా తన సత్తా చాటాలని ఆశిద్దాం.

# వృషకర్మ రిలీజ్ డేట్.. నాగచైతన్య అప్డేట్!

అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మిస్టికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చేసింది. 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతన్య చేస్తున్న ఈ సినిమా టీజర్‌తోనే అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ఎంతవరకు వచ్చింది? ఎప్పుడు విడుదల కాబోతోంది? అనే విషయాలపై చైతన్య స్వయంగా క్లారిటీ ఇచ్చారు. సినిమా బడ్జెట్ నుంచి విలన్ వరకు అన్నీ ఆసక్తికరంగా ఉన్న ఈ ప్రాజెక్ట్ గురించిన మరిన్ని విశేషాలు చూద్దాం..

షూటింగ్ క్లైమాక్స్‌కు – చైతన్య ఖుషి: నాగచైతన్య తన కెరీర్‌లో ముందెన్నడూ చేయని ఒక విభిన్నమైన రోల్‌లో ఈ సినిమాలో కనిపించబోతున్నారు. తాజాగా మీడియా ఇంటరాక్షన్‌లో చైతూ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని వెల్లడించారు. ఇక ఇప్పటికే 85 శాతం చిత్రీకరణ పూర్తయిందని, కేవలం 15 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మిగిలిన ఆ కొద్ది భాగాన్ని కూడా చకచకా పూర్తి చేసి, ఈ ఏడాది ద్వితీయార్థంలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. అవుట్‌పుట్ చూశాక చైతన్య ఎంతో కాన్ఫిడెంట్‌గా ఉండటం విశేషం.

చైతూ కెరీర్‌లోనే భారీ బడ్జెట్: ఈ సినిమాను నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఏకంగా 120 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. నాగచైతన్య మార్కెట్ దృష్ట్యా ఇది చాలా పెద్ద రిస్క్ అయినప్పటికీ, కథ మీద ఉన్న నమ్మకంతో మేకర్స్ ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఇక ఈ ప్యాన్-ఇండియా చిత్రానికి సుకుమార్ రైటింగ్స్ కూడా సహకారం అందిస్తుండటం సినిమాపై క్రేజ్‌ను డబుల్ చేసింది. 'వృషకర్మ'లో విజువల్స్ మరియు మిస్టరీ ఎలిమెంట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి.

క్రేజీ కాస్టింగ్ – మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ: సినిమాలో నాగచైతన్యకు జోడీగా టాలెంటెడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి నటిస్తోంది. అయితే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నది ఎవరంటే లాపతా లేడీస్ చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్పర్ష్ శ్రీవాస్తవ. ఈ సినిమాలో ఆయన విలన్ ఒక పవర్‌ఫుల్ రోల్‌లో మెరవబోతున్నారు. హీరో, విలన్ మధ్య జరిగే మైండ్ గేమ్స్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లు ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తాయని తెలుస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం ఈ మిస్టికల్ అడ్వెంచర్‌కు ప్రాణం పోయనుంది.

అక్కినేని ఫ్యాన్స్‌కు పండగే.. చివరగా, 'వృషకర్మ' సినిమాతో నాగచైతన్య తన బాక్సాఫీస్ సత్తా చాటుతారని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. కార్తీక్ దండు 'విరూపాక్ష'తో ఎలాగైతే థ్రిల్ చేశారో, అంతకు మించి ఈ సినిమాలో మ్యాజిక్ ఉండబోతోందని సమాచారం. ఇక షూటింగ్ పూర్తయిన వెంటనే గ్రాండ్ లెవల్‌లో ప్రమోషన్స్ ప్రారంభించి, విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 120 కోట్ల భారీ బడ్జెట్, మిస్టికల్ కథాంశం వెరసి ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద చైతన్యకు ఒక సాలిడ్ హిట్ దక్కుతుందని ఆశిద్దాం.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\